


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 111: ఆదివారం 07 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## శాంతిభద్రతలపై రాజీపడేది లేదు

### శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు

**పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది**

**దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు**

**జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది**

**జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు**

**చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**



తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

**అమరావతి :** శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి

మిగతా 2 లో

## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

**జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల**

02

## ఆర్ఎస్ఎస్ తరహాలో టీడీపీ కేడర్ పనితీరు

**పార్టీకి నిస్వార్థంగా కృషి చేసేలా సిద్ధం కావాలి**

**పార్టీ ముఖ్యనేతలతో చంద్రబాబు సమీక్ష**



## యువతను దోచుకుంటున్నారు

### విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి

**నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం**

**ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే**

**అమరావతి :** తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్


మిగతా 2 లో

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్**



**అమరావతి :** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.



వివాహ వయస్సు రాకున్నా

## సహజీవనం చేయొచ్చు

రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

.. వివరాలు 3లో



పురుషుడిపై మహిళ

## అత్యాచారం

మహారాష్ట్రలో విచిత్ర ఘటన

.. వివరాలు 3లో

## హెరిటేజ్, భారతి సిమెంట్‌లను ఎపీకి తరలించండి

**బాబు, జగన్‌లకు ఉండవల్లి సూచన**



**రాజమహేంద్రవరం :** ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబు తన వ్యాపారాలను ఎందుకు హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురా వడం లేదని మాజీ ఎంపీ ఉండవల్లి ప్రశ్నించారు. చంద్రబాబు హెరిటేజ్ సంస్థ కార్యాలయాన్ని, జగన్ భారతి సిమెంట్స్‌ను తెలంగాణ నుంచి ఏపీకి తీసుకురావాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం

మిగతా 2 లో



03

## ముగిసిన పుతిన్ భారత పర్యటన

**కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక**




## విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

### మానవతా సంక్షోభం నెలకొందని పిల్

**తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన**

**న్యూఢిల్లీ :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో


మిగతా 2 లో

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

**ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు**

**పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు : రామ్మోహన్ నాయుడు**

03






**పరకామణి చోరీ తరవాత పాశ్చాత్తాపం చెందా**

అందుకే తన ఆస్తిని శ్రీవారికి రాసిచ్చా

02

టీటీడీ పరకామణి చోరీ కేసుపై నిందితుడు రవికుమార్



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

ఐదుగురు ఏపీ భక్తుల మృతి

**తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు.**

.. వివరాలు 3లో

## జోగి రమేష్ అండతోనే మద్యం దందా

**నకిలీ మద్యంపై సిట్ ఛార్జ్‌షీట్**



**విజయవాడ :** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నంలో అద్దేపల్లి జనార్ధన్రావు నకిలీ మద్యం దందా మొదలుపెట్టారని ప్రత్యేక


మిగతా 2 లో

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# శాంతిభద్రతలపై రాజీపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ. 72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి



వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ. 70వేల చోరీకి రూ. 14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

## జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# ఆర్‌ఎస్‌ఎస్ తరహాలో టీటీపీ కేడర్ పనితీరు

**అమరావతి :** బీజేపీకి ఆర్‌ఎస్‌ఎస్ లాగా తెలుగు దేశం పార్టీకి పార్టీ కేబర్ పనిచేయాల్సి ఉందిన టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎలాంటి పదవులు ఆలోచించ కుండా ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. పలు కీలక సమీక్షలు, వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు సీఎం చంద్రబాబు.విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పరకామణి చోరీలో రాజీ వ్యవహారం దారుణం

## 11 నుంచి 25 వరకు అటల్-మోదీ సుపరిపాలన యాత్ర

## ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**విజయవాడ :** పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రంగా తప్పు పట్టారు. దేవుడి సొత్తు విషయంలో రాజీ చేయడం సరికాదని పేర్కొన్నారు. పరకామణి చోరీ కేసు విచారణను జగన్ స్వాగతించాలని కోరారు. ఈ వ్యవహారంలో సీసీ ఫుటేజ్ ఎలా తొలగించారో బయటకు రావాలని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి, పరకామణి ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధర్మం కోసం మాత్రమే తితిదే నిధులు కేటాయించాలని కోరారు. ఇకపోతే ఈ నెల 11 నుంచి 25 వరకు భాజపా ఆధ్వర్యంలో అటల్-మోదీ సుపరిపాలన యాత్ర చేపట్టనున్నారు. యాత్రకు సంబంధించిన కరపత్రాలు, ఇతర ప్రచార సామగ్రిని రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తదితరులు ఆవిష్కరించారు. 'అటల్ ఆశయం.. మోదీతో సుసాధ్యం' పేరిట బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ శత జయంతి కార్యక్రమాలను గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 'వాజ్‌పేయీని పార్టీలకతీతంగా అందరూ గౌరవిస్తారు. మొదటి నుంచి గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు. ఎవరినీ నొప్పించకుండా అన్ని పార్టీల మన్ననలను పొందిన వ్యక్తి ఆయన. నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారు' అని కొనియాడారు. అనంతరం శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ వ్యక్తిత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పదవులను తృణప్రాయంగా త్యజించిన వ్యక్తి ఆయన. ఒక్క ఓటుతో ప్రధాని పదవి పోతుందని తెలిసీ.. విలువలు పాటించారు. అన్ని జిల్లాల్లో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాలు ఆవిష్కరిస్తాం అని తెలిపారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నితీశ్ కుమార్

**పాట్నా :** బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో, ఆయన పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి, తమ జాబితాలో చేర్చింది. ఈ మేరకు సదరు సంస్థ నితీశ్ కుమార్‌కు ప్రత్యేకంగా అభినందన లేఖను పంపింది. ఒకే వ్యక్తి ఒక రాష్ట్రాన్ని పదిసార్లు పాలించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే అరుదైన ఘనత అని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన లేఖలో పేర్కొంది. "1947 నుంచి 2025 మధ్య కాలంలో పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి వ్యక్తిగా నిలవడం భారతదేశానికి గర్వకారణం. ఇది మీ అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి నిదర్శనం. బీహార్ ప్రజలు మీపై ఉంచిన విశ్వాసానికి ఈ అసాధారణ విజయం తార్కాణం" అని ప్రశంసించింది. సుపరిపాలన, అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం నితీశ్ కుమార్ చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆ సంస్థ కొనియాడింది. ఆయన నాయకత్వ పటిమ వల్లే పదేపదే ప్రజల మన్ననలు పొందుతున్నారని వివరించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంతో నితీశ్ కుమార్‌కు పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

## నేషనల్ హెరాల్డ్ కేసులో దర్యాప్తు

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# యువతను దోచుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి



హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

# పరకామణి చోరీ తరవాత పాశ్చాత్తాపం చెందా

**తిరుమల :** పరకామణి చోరీతో తాను తీవ్ర ఆందోళన చెందానని, అందుకే తన ఆస్తిలో 90శాతం శ్రీవారికి దానం చేశారనని టీటీడీ పరకామణి చోరీ కేసుపై నిందితుడు రవికుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పెద్ద జీయ్యర్ మఠంలో గుమస్తాగా పని చేస్తూనే.. పలు వ్యాపారాలు చేశానని ప్రస్తావించారు. రెండేళ్ల క్రితం పరకామణిలో చోరికి పాల్పడ్డానని తెలిపారు. పరకామణిలో చోరీ చేయడాన్ని మహాపాపంగా భావించి.. తాను, తన కుటుంబం తమ ఆస్థిలో 90 శాతం వేంకటేశ్వరస్వామివారికి రాసి ఇచ్చామని వివరించారు. తాను ఎవరి ఒత్తిడిలకు తల్లోగలేదని చెప్పుకొచ్చారు. శనివారం తిరుమల వేదికగా రవికుమార్ మీడియాతో మాట్లాడారు . తన ఆస్థిని, డబ్బులను కానీ తాను ఎవరికీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తనను కొంతమంది బ్లాక్‌మెయిల్ చేశారని.. వారీపై కేసు కూడా పెట్టానని ప్రస్తావించారు. తాను కొన్ని శస్త్ర చికిత్సలు చేయించు కున్నానని.. కొంతమంది తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానం ఆదేశిస్తే.. ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అయిన తాను సిద్ధమని చెప్పుకొచ్చారు. తాను, తన కుటుంబం తీవ్ర క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమపై తప్పుడు ప్రచారం చేయొద్దని రవికుమార్ పేర్కొన్నారు

# హెరిటేజ్, భారతి సిమెంట్‌లను ఏపీకి తరలించండి

మొదటి పేజీ తరువాయి



చంద్రబాబులది రాజకీయ స్నేహం మాత్రమేనని.. వారి మనస్సులు ఎప్పుడూ కలవవని విమర్శించారు.కోనసీమ కొబ్బరికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల వ్యాఖ్యానించారు. అయితే, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం సరికాదని హితవు పలికారు. ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని అన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి అవుతాడని తాను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. శనివారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు ఉండవల్లి అరుణ్ కుమార్. ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి అని తెలిపారు. ప్రభుత్వానికి అపరిమిత హక్కులు కల్పించి ప్రజలు మౌనంగా ఉన్నప్పుడు దేశానికి పతనం మొదలవుతోందని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. ఏపీలో అధికార, ప్రతిపక్షాలు మోదీకి అనుకూలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పాంచజన్యం పుస్తకం చదివిన తర్వాత ఆర్ఎస్ఎస్‌లో నుంచి తాను బయటకు వచ్చానని స్పష్టం చేశారు. హిందూమతంపై 1964లో ఒక జడ్జిమెంట్ ఇచ్చారని ప్రస్తావించారు. హిందుత్వం అనేది మతం కాదని.. సనాతన ధర్మమని వివరించారు. బీజేపీ నేతలు రాజకీయం కోసం హిందూ మతాన్ని వాడుకుంటున్నారని విమర్శలు చేశారు. నార్త్ తరహాలో ఏపీలో బీజేపీ ఎప్పుడూ బలపడదని పేర్కొన్నారు. భారత్‌లో అమాయకుల జోలికి వచ్చే పాకిస్థాన్ టెర్రరిస్టులను కాల్చి పడేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ హెచ్చరించారు.

# జోగి రమేష్ అండతోనే మద్యం దందా

మొదటి పేజీ తరువాయి


దర్యాప్తు బృందం సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కూటమి ప్రభుత్వంలో ఊరూరా నకిలీ మద్యం తయారవుతోందని దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆయనతో ములకలచెరువులో జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించారని అధికారులు గుర్తించారు. విజయవాడ నకిలీ మద్యం కేసులో సిట్ ఎనిమిది మంది నిందితులపై ఎక్సైజ్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలువురు వ్యక్తుల పాత్రను అధికారులు వివరించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు (ఎ1), ఆయన సోదరుడు జగన్మోహన్‌రావు (ఎ2) కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించింది. చార్జిషీట్ ప్రకారం.. జనార్దనరావు, జగన్మోహన్‌రావులు జోగి రమేష్, జోగి రాములకు రెండు మూడు నెలలకొకసారి రూ. 3-5 లక్షలు అందించేవారని, కొన్నిసార్లు జనార్దనరావు నేరుగా నగదు అందించారని దర్యాప్తులో అధికారులు గుర్తించారు. 2006?2019 మధ్య జోగి రమేష్, జనార్దనరావులకు వ్యక్తిగత పరిచయాలు ఉండేవని ఃూఎః పేర్కొంది. రమేష్, రాము స్వర్ణ బార్‌లో భాగస్వాములుగా ఉన్నారని, 2019లో దాని పేరు చెర్రీస్ బార్‌గా మార్చారని, 2017లో ఇబ్రహీంపట్నం బార్‌ల సిండికేట్‌లో రమేష్, రాములు కీలక పాత్రలో ఉన్నారని అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.

# విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

### సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు

### ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు





**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే దిల్లీ – బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై – దిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా దిల్లీ – ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై – శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.దిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి దిల్లీ–హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన దిల్లీ–చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, దిల్లీ–హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో మెలగాలని ప్రయాణికులను కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. విమానం ఆలస్యమైతే కలిగే అసహనాన్ని తాను అర్థం చేసుకోగలనని, అయితే ఆ కోపాన్ని సిబ్బందిపై చూపించడం సరికాదని సోనూ సూద్ హితవు పలికారు. "దయచేసి ఇండిగో సిబ్బంది పట్ల దయగా, వినయంగా ఉండండి. విమానాల రద్దు భారాన్ని వారు కూడా మోస్తున్నారు. వారికి మనం మద్దతుగా నిలుద్దాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇండిగో సమస్యల వల్ల తన కుటుంబ సభ్యులు కూడా ఎయిర్‌పోర్టులో దాదాపు 8 గంటల పాటు చిక్కుకుపోయారని సోనూ సూద్ వెల్లడించారు. "అక్కడ ప్రయాణికులు సిబ్బందిపై ప్రదర్శిస్తున్న కోపం, ఆగ్రహం చూసి చాలా బాధేసింది. వారిని తిడుతున్నారు, దుర్భాషలాడుతున్నారు. ఇది చాలా తప్పు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌంటర్ వద్ద నిల్చున్న ఉద్యోగి విమానం రద్దుకు లేదా ఆలస్యానికి కారణం కాదని గుర్తుచేశారు. "ఆ సిబ్బంది కూడా మనలాంటి ఉద్యోగులే. వారు కూడా గంటల తరబడి తిండి, నీళ్లు లేకుండా అందరి కోపాన్ని భరిస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా, చిరునవ్వుతో మాట్లాడండి. సహకరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి" అని సూద్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, "ఇండిగో, దయచేసి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు" అంటూ సంస్థ యాజమాన్యాన్ని ఆయన కోరారు.

## విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

మొదటి పేజీ తరువాయి

న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.


## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి






**న్యూఢిల్లీ :** ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

## ముగిసిన పుతిన్ భారత పర్యటన



**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ – రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షిదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్–రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్–రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్–రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు





**రాజస్థాన్ :** యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని.. దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.

## పురుషుడి పై మహిళ అత్యాచారం



**పూణె :** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**అమరావతి :** తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

## మృతిచెందిన అయ్యప్ప భక్తులు విజయనరగం వాసులు

### ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రులు అనిత, మండిపల్లి

**విజయనగరం :** తమిళనాడులోని రామేశ్వరంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు విజయనగరం జిల్లా వారుగా గుర్తిచారు. ఈ ఘటనపై జిల్లాలో విషాదం అలముకుంది. రోడ్డు ప్రమాదంలో విజయనగరం వాసుల మృతి పట్ల హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను త్వరితగతిన కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్లి తిరిగివస్తుండగా ప్రమాదం జరగడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. తమిళనాడు రామేశ్వరం రోడ్డులో ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన అయ్యప్ప భక్తులు కారు ఆపి నిద్రిస్తుండగా డీఎంకే నేతకు చెందిన మరో కారు వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురు అయ్యప్ప భక్తులు, డీఎంకే కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని తీవ్రంగా గాయపడిన ఎనిమిది మందిని చికిత్స నిమిత్తం రామనాథపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరో అయ్యప్ప భక్తుడు మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. వీరంతా శబరిమలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ముగ్గురిని ఏపీలోని విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస వాసులుగా గుర్తించారు. మరొకరిని గజపతినగరం మండలం మరుపల్లివాసిగా గుర్తించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



**సంపాదకీయం**

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు!

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృధా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తించడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఎ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ధమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెల్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది.దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు

**మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు**

**వాషింగ్టన్,డిసెంబర్6 :**

వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నీరు అందిస్తాం

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్



**దేవరకొండ,డిసెంబరు6 :**

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్ల పాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి భవన్ విందు

**హాజరైన కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్**

**న్యూఢిల్లీ,డిసెంబర్6 :**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గౌరవార్థం నిన్న రాత్రి రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హాజరుకావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. ఇదే కార్యక్రమానికి లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆహ్వానం అందకపోవడం ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ పరిణామాలపై ఎన్డీటీవీతో మాట్లాడిన శశి థరూర్, తాను విందుకు ఎందుకు హాజరయ్యారో స్పష్టతనిచ్చారు. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తన విధి నిర్వహణలో భాగంగానే తాను వచ్చానని తెలిపారు. "విదేశాలతో సంబంధాలు నెరపడం మా కమిటీ పరిధిలోని అంశం. ఆయా దేశాలతో చర్చల్లో ఏం జరుగుతుందో, అక్కడి వాతావరణం ఎలా ఉంటుందో తెలుసుకోవడం చాలా ఉపయోగపడుతుంది. అందుకే ఇక్కడికి వచ్చాను. అంతకుమించి ఇందులో మరేమీ లేదు" అని ఆయన వివరించారు. విందుకు తనను ఆహ్వానించడాన్ని తాను గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వంతో కలిసి పనిచేయడంపై థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో కొన్ని విషయాల్లో విభేదించినా, మరికొన్నింటిలో ఏకీభవిస్తూ ఉమ్మడి ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలి" అని ఆయన అన్నారు. ఇటీవల ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతున్న నేపథ్యంలో పార్టీ మారే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఆయన ఆచితూచి స్పందించారు. "నేను కాంగ్రెస్ పార్టీ ఎంపీని. ఎన్నికల్లో గెలవడానికి చాలా కష్టపడ్డాను. వేరే నిర్ణయం తీసుకోవాలంటే చాలా విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయడమే తన ప్రధాన బాధ్యత అని థరూర్ స్పష్టం చేశారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

**పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్బాద్,డిసెంబర్6 :**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తి పోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

# సింహాచలంలో మంత్రి అనిత పూజలు

**సింహాచలం,డిసెంబరు6 :**

శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారిని ఏపీ హోం మంత్రి అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో హోం మంత్రికి దేవాలయ అధికారులు స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం అనంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆలయాల పరిరక్షణ, ప్రక్షాళనకు నడుంబిగించినట్లు చెప్పారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని, లక్షల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. రాబోయే ప్రధాన ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 7 డిసెంబర్ 2025


# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలి

**- ఏపియుఎఫ్ఐడిసి చైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ**



**అనకాపల్లి, డిసెంబర్ 6 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని భీమునిగుమ్మం లో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ అద్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 70వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ వల్లే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు భారతీయులందరూ కృషి చేయాలనీ కోరారు. అనంతరం భీమునిగుమ్మంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి ని వారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 82వ వార్డు ఇంచార్జీ పోలవరపు త్రినాధ్, 82 వ వార్డు టీడీపీ అధ్యక్షులు దాడి జగన్, 83వ వార్డు అధ్యక్షులు యాంద్ర రామకృష్ణ, 84వ వార్డు టీడీపీ అధ్యక్షులు తలారి లక్ష్మీ ప్రసాద్, శ్రీ జగన్నాధస్వామి దేవస్థాన చైర్మన్ దాడి బుజ్జి, కాయల ప్రసన్న, బెల్లనా శ్రీను, అయోధ్య వాసు, నాయుడు,కూటమి పార్టీల శ్రేణులు, దళిత సంఘాల నాయకులు, ఆది ఆంధ్ర సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో

# హోంగార్డ్స్ సేవలు క్రియాశీలకం

**- జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**



**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్ 6:** పోలీసు వ్యవస్థలో హెంగార్డ్సు అంతర్గతంగా ఒక భాగమై పోలీసులు నిర్వహించే అన్ని రకాలవిధులునునిర్వహిస్తూ, పోలీసుశాఖలో క్రియాశీలంగా మారారని, పోలీసుశాఖకు హెూంగార్డ్సు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. 63సం.లు క్రితం దేశ అంతర్గత భద్రతకు, పోలీసులకు సహాయపడేందుకు స్వచ్ఛంధంగా ఏర్పడిన హెూంగార్డ్సు ఎన్నో విధాలుగా అభివృద్ధి చెంది, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుశాఖకు వెన్ను, దన్నుగా నిలుస్తున్నారన్నారు. శనివారం పోలీసు పరేడ్ గ్రౌండులో 63వ హెూంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై, హెూంగార్డ్సు నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీసులు నిర్వహించే అన్ని రకాల బందోబస్తులు, ముఖ్య వ్యక్తుల భద్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ మరియు వివిధ విభాగాల్లో హెూంగార్డులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసు ఉద్యోగుల వలే హెూంగార్డ్సు కూడా సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించుకొని, కంప్యూటరు ఆపరేటర్లగా, డ్రైవర్లుగా పని చేస్తున్నారన్నారు. హెూంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో, క్రమశిక్షణతో పని చేసి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరును తీసుకొని రావాలని, తద్వారా రాష్ట్ర పోలీసుశాఖకు కూడా మంచి కీర్తిని తీసుకొని వచ్చే విధంగా పని చేయాలన్నారు. హెూంగార్డ్సు సంక్షేమానికి రాష్ట్ర పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, ఉద్యోగ విరమణ చేసినా, మరణించినా వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు ఒక్క రోజు వేతనాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. హెూంగార్డులకి ఏ సమస్య వచ్చిన వాటిని తమ ద ృష్టికి తీసుకొని వస్తే, పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. హెూంగార్డ్సు సంక్షేమంలో భాగంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసామని, సర్వీసులో ఉంటూ ప్రమాద లేదా అనారోగ్య కారణాలతో మ ృతి చెందిన హెూంగార్డు కుటుంబాలను, ఉద్యోగ విరమణ చేసిన వారిని ఆర్థికంగా ఆదుకొనేందుకు "చేయూత"ను అందిస్తున్నామన్నారు. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించి, ప్రజలకు ఉత్తమ సేవలందించాలని, వారికి సహాయకారిగా మెలగాలని హెూంగార్డులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.

అనంతరం, విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన హెూంగార్డ్సుకు, నీట్ టర్నవుట్, పరేడ్ నిర్వహణలో ప్రతిభకనబర్చిన హెూంగార్డ్సుకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ బహుమతులను ప్రధానం చేసారు. హెూంగార్డ్సు ఆవిరావే దినోత్సవం సందరరేగా హెూంగార్డ్సు కవాతు నిర్వహించగా, పరేడ్ కమాండరుగా ఎం.శివ సంతోష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వి.శ్రీనివాసరావు మాస్టారు వ్యవహరించారు. హెూంగార్డ్సు ఆవిరావే దినోత్సవంకు సూచికగా శాంతి కపోతాలను, బెలూన్సు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఎగురవేసారు.

హెూంగార్డ్సు ఆవిరావే దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని పోలీసు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పచ్చ జెండాను ఊపి, ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీని పోలీసు కార్యాలయం నుండి దిశ పోలీసు స్టేషను వరకు నిర్వహించి, మానవ హారంగా ఏర్పడి, హెూంగార్డ్సు విధులు, సేవలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటిరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐలు ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఈ.నర్సింహమూర్తి, సిహెచ్. సూరి నాయుడు, బి.లక్ష్మణరావు, టి.శ్రీనివాసరావు, ఆర్ఐలు ఆర్.రమేష్ కుమార్, ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, కార్యాలయ పర్యవేక్షకులు లలిత కుమారి, వెంకటలక్ష్మి, ఆర్ఎస్ఐలు ముబారక్ అలీ, మంగలక్ష్మి, సూర్యనారాయణ, రామక ృష?, ఇతర పోలీసు అధికారులు, హెూంగార్డ్సు ఇన్చార్జ్ హెచ్సిలు డి.ఎస్.ఎన్. రాజు, కే.శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## పారిశ్రామిక హబ్ గా

# మాకవరపాలెం

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, డిసెంబర్ 6 (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మారబోతోందని, ముఖ్యంగా మాకవరపాలెం ప్రాంతం పరిశ్రమల హబ్ రూపుదిద్దుకుంటోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నర్సీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో డోజ్కో కంపెనీ డైరెక్టర్లు ఆర్ కే.బంగూరు, ఎన్.జి. బంగూరు స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో భారీ ఎర్త్మూవింగ్ పరికరాలు, విడిభాగాల తయారీ యూనిట్ను స్థాపించేందుకు ప్రముఖ సంస్థ డోజ్కో (ఇండియా) (ప్రైవేట్ లిమిటెడ్కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కంపెనీ ప్రతినిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో సమావేశమై ప్రాజెక్టు వివరాలను చర్చించారు. మాకవరపాలెం వద్ద సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో రూ.1234 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే 100 ఎకరాలకు జీవో జారీ చేయగా, మిగిలిన 50 ఎకరాలకు త్వరలోనే అనుమతులు రానున్నాయని ఈ సందర్భంగా చర్చించారు. నర్సీపట్నం ప్రాంతంలో ఇంతటి భారీ కంపెనీ ఏర్పాటుకు సహకరించి, స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కి డోజ్కో డైరెక్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈ భారీ పరిశ్రమ రాకతో మాకవరపాలెం ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోజ్కో జనరల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్, ఆర్డీవో వివి.రమణ, తహశీల్దార్ ఎల్. రామారావు పాల్గొన్నారు.



# పెదగంట్యాడ లో అంబేద్కర్ 70వ వర్ధంతి

**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 6..** పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి విచ్చేసి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో పులి వెంకటరమణారెడ్డి,గొందేసి మహేశ్వర్ రెడ్డి, నక్క వెంకటరమణ, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజ, కొయ్య భారతి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), మంత్రి శంకర్ నారాయణ, గొందేసి వెంకటరమణారెడ్డి, గంట్యాడ పైడి రాజు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్ , డాక్టర్ రాజారావు, అంజూరి దీపక్, కాకినాడ పరదేశి, సంపంగి ఈశ్వరరావు, కనితి వెంకట్రావు, అనపర్తి వెంకటరమణ, గేదెల మధుసూదన్ రెడ్డి, వంగలపూడి శ్రీను, ధనాల ఉమా, గొరుసు రామలక్ష్మి, ఇండి బిల్లి ప్రకాష్ , బల్లంకి నాగరాజు, నేలపాటి శ్యాంబాబు, సూరిబాబు, గొందేసి సుమన్ రెడ్డి, టేకేటి రాజు, పెద్దాడ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లి ఎంజి హైస్కూల్

# పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిధిగా హజరైన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**




**అనకాపల్లి, డిసెంబర్ 6 (మనసులో మాట):** అనకాపల్లి పెద్ద హైస్కూల్ టెన్త్ క్లాస్ బ్యాచ్ (1975- 2025) స్వర్ణోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ కు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హజరయ్యారు. ముందుగా స్కూల్ ఆవరణలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని అవిష్కరించిన అనంతరం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సంధర్బంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సహచర స్నేహ బృందానికి అభినందనలు తెలిపారు. పూర్వ విద్యార్థులైన ఒకే బ్యాచ్ స్వర్ణోత్సవాలు చేసుకోవడం అంటే బంగారు అక్షరాలతో లిఖించడమే నన్నారు. అనకాపల్లికి అభివృద్ధి కి దోహదపడినవి రెండేనని అందులో మొదటిగా ఎంహెచ్ స్కూల్, అనకాపల్లి వర్తక సంఘం ఏర్పాటు చేసిన స్కూల్స్ అని అన్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకచోటే కలపడం సామాన్య విషయం కాదని కొనియాడారు. ఏభై ఏళ్ళ క్రితం ఈ హైస్కూల్ విద్యనభ్యసించిన వారందరు మనవళ్లు పెంచే వయసుకు వచ్చారు కాబట్టి మనవళ్లను సక్రమమైన మార్గంలో పెంచడమనేది ఎంతైనా అవసరమై ఉందన్నారు. అనకాపల్లి అభివృద్ధి పర్చేందుకు ఈసంస్థ సహకారం కూడా ఎంతైనా ఉందన్నారు. ఒక గవర్నమెంట్ స్కూల్ ని దత్తత తీసుకొని అక్కడ వనరులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలబడాలన్నారు. దీంతో మిగిలిన స్కూల్స్ కూడా అదేవిధంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. కాగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక తో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి నందుకు ధన్యవాదలని, తను కూడ పాలుపంచు కోవడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథులు జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, జిల్లా విద్యాశాఖాదికారి గిడ్డి అప్పారావునాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మద్దిలి వినోద్ బాబు, సంస్థ అధ్యక్షులు షేక్ఇస్మాయిల్ , గౌరవాధ్యక్షులు పిల్లా రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి మళ్ళ లోకేశ్వరరావు, కోశాధికారి రాపేటి నారాయణరావు,అధికసంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం.ఎస్.రావ్ షాపింగ్ మాల్

# వార్షికోత్సవ సంబరాలు

**- ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ఎం.వెంకటేశ్వరరావు**




**అనకాపల్లి, డిసెంబర్ 6 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లోని ఎంఎస్ రావ్ షాపింగ్ మాల్ 26 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) హజరయ్యారు. ముందుగా ముత్యాల వెంకటేశ్వరరావు కు ఎం.ఎస్.రావ్ షాపింగ్ మాల్ అధినేత చిన్ని స్వాగతం పలికి ఎంవిఆర్ దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఎంఎస్ఆర్ షాపింగ్ మాల్ అదినేత చిన్ని కు ఎంవిఆర్ అభినందనలు తెలిపారు. అనంతరం ఎం.వి.ఆర్ సోదరుడు ఎం.ఎస్.రావ్ అధినేత చిన్ని మాట్లాడుతూ 26 ఏళ్ళ క్రితం ప్రారంభించిన ఈ షాపింగ్ మాల్ ఇంతటి స్థాయికి ఎదగడానికి కారణమైన కస్టమర్లు, శ్రేయోభిలాషులకు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఈ 26 వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని కొనుగోలుదారులందరికీ ప్రత్యేకమైన ఆఫర్లు కల్పించామన్నారు. అలాగే వెన్నంటే ఉండి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న అన్నయ్య ఎం.వి.ఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాజేష్ , ముత్యాల సంజయ్ బాబు , ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించడం

# ప్రతి పౌరుడి బాధ్యత

**- అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటనారాయణ**



**అనకాపల్లి, డిసెంబర్ 6 (మనసు లో మాట):** అనకాపల్లి లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అదేశాలు మేర శనివారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటనారాయణ అధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా డిఎస్పీ ఎం. శ్రావణి జెండా ఉపి ర్యాలీ ప్రారంభించారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, హిమశేఖర్ డిగ్రీ కళాశాల, శ్రీకన్య కళాశాల, స్ఫూర్తి డిగ్రీ కళాశాల విద్యార్థులుచే పెరుగు బజారు, చిన్ననాల్గు రోడ్ల జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా నాల్గు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ మానవహారం గా ఏర్పడి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలంటూ పెద్ద ఎత్తున నినదించారు. యువత, విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటిస్తే అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

**హెల్మెట్ - సీటు బెల్ట్ తప్పనిసరి..**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారు డ్రైవర్లు సీటు బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని వివరించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ అతివేగం, ర్యాస్ డ్రైవింగ్ నియంత్రణలో ఉంచాలని, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని కఠినంగా హెచ్చరించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అవగాహన కల్పించి "రోడ్డు ప్రమాద రహిత అనకాపల్లి" లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు అమలు చేస్తున్న చర్యలకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై శేషగిరిరావు, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు మరువరానివి




**గాజువాక (మనసులోమాట )డిసెంబర్ 6..** గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా, భారతదేశ మొదటి కేంద్ర న్యాయశాఖ మాత్యులుగా, ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్తగా అంటరాని తనము, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసి నేటి నాయకులకు యువతకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో 71 వ వార్డు వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కాశి జాన్ రమేష్, గాజువాక నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, నాయకులు దొడ్డి వెంకట సత్యారావు, పోతిన వెంకటేశ్వరరావు,మహిళా ఉపాధ్యక్షురాలు కోరుకొండ పద్మ, గంతకోరు సత్యవతి, మాడిస వెంకట్రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# 66వార్డు లో అంబేద్కర్ వర్ధంతి



గాజువాక (మనసులోమాట ) డిసెంబర్ 6 కాకతీయ జంక్షన్ వద్ద 66 వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంటికిబిల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66 వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగంలోని హక్కులు పొందుపరిచి ఈ యొక్క దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిమ్మ జాతి వర్గాలకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల్ని రిజర్వేషన్ పొందుపరిచే విధంగా కృషి చేశారు. ఆ యొక్క రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఫలాల్ని ఈరోజు వరకు కూడా కొనసాగుతూ ఉన్నాయి .కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఏ ప్రభుత్వాలు అధికారంలో వచ్చిన రిజర్వేషన్ కొనసాగే విధంగా కృషి చేయాలని ఇమ్రాన్ అన్నారు. అనంతరం గంట్యాడ గురుమూర్తిమాట్లాడుతూ అంబేద్కర్ ఈ దళిత బడుగు బలహీన వర్గాలకు ఆ రోజుల్లో రాజ్యాంగాన్ని పొందుపరిచి అందరూ సమానంగా హక్కులు కాపాడుకోవాలని ఆ యొక్క రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు వ్యవధి కాలంలో ఎంతోమంది మేధావులు సూచనల మేరకు రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది. రాజ్యాంగాన్ని అమలుపరిచే విధంగా కృషి చేయాలని రాజ్యాంగ హక్కుల్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, మారిటిపూడి పరదేశి, 66వ వార్డు అధ్యక్షులు పెద్దిరెడ్డి ఈశ్వరరావు , వార్డు మహిళా అధ్యక్షురాలు ధనాల ఉమా, గున్న శ్రీనివాస్, గంట్యాడ పైడిరాజు, కాకినాడ పెంటారావు, టేకటి శ్రీను, బల్లంకి నాగరాజు, పెద్దాడ ప్రసాద్ , డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు

# రామాలయానికి లక్ష రూపాయలు ఇత్తడి తొడుగుతో అలంకరణ



**మునగపాక, డిసెంబర్ 6, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక సంతబయల రామాలయంలో ద్వారాబంధాలకు ఇత్తడి తొడుగు చేయించడం జరిగినది. దీనికి విరాళం ఇచ్చిన దాతలు శరగడం గోవింద ఉదయ్, ప్రసాద్ అప్పలనాయుడు 40 వేల రూపాయలు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మరో40 వేల రూపాయలు కమిటీ పెట్టుకోవడం జరిగినది. పదివేల రూపాయలు పెంటకోట అజయ్ ఇవ్వడం జరిగింది. పదివేల రూపాయలు సరగడం జగన్ తంపర్ మూల ప్రెసిడెంట్ ఇవ్వడం జరిగినది. ఈ వెండి తొడుగు అంచనా మొత్తం లక్ష రూపాయలు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వాళ్ళు. కర్రీ సాయి కృష్ణ, తంపరం మూల ప్రెసిడెంట్ శరకడం జగన్. టెక్కలి రమణబాబు, పొలిమేర కృష్ణ దొడ్డ గణేష్, విల్లూరి నాయుడు, పలమరశెట్టి రామరాజు, లీల క్రాంతి, కాంద్రేగులభాగ్యరాజ్, దొడ్డి రమణబాబు పాల్గొనడం జరిగినది అదేవిధంగా. ఈ కార్యన్దాలు చేసిన వారు బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట కాపురస్తులు అయినటువంటి చిలిపి. అలమండ శ్రీను బాబు పాల్గొన్నారు.

# రేవు పోలవరం విద్యార్థులును అభినందించిన డిఇఓ



**ఎస్. రాయవరం, డిశంబర్ 6 (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులును జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావు నాయుడు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి. అప్పారావు అభినందించారు. రేవు పోలవరంహైస్కూల్ విద్యార్థులు ఐశ్వర్య ,దుర్గాప్రసాద్, భారతి ఇటీవల నిర్వహించిన కౌశల్ పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గ అప్పారావు నాయుడు, ఉపవిద్యా శాఖ అధికారి అప్పారావు మొదటి బహుమతి సాధించిన ఐశ్వర్య, దుర్గాప్రసాద్ లకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు, ద్వితీయ బహుమతి సాధించిన భారతి కి రూ.1000 ఆర్థిక నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు అందచేసారు. ఉపాధ్యాయ బృందాన్ని, శిక్షణ ఇచ్చిన స్వర్ణ గౌరీ ని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల కీర్తి ప్రతిష్టలను సమాజంలో ఉన్నత స్థానంలో నిలపాలని డి ఇఓ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో డిఇఓ సి సి వై వేంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ సేవా భావనను జీవితాంతం కొనసాగించాలి




**హుకుంపేట డిసెంబర్ 06 (మనుసులో మాట)..** జ్ఞానసాగర్ వృత్తి విద్యా కళాశాల, హుకుంపేట ఆధ్వర్యంలో మఠం గ్రామంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని శనివారం గ్రామ సర్పంచ్ మఠం శాంతికుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. తదనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంకితభావం, సేవా దృక్పథం కలిగి ప్రజల మధ్య మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలి. ఎన్ఎస్ఎస్ సేవా భావనను జీవితాంతం కొనసాగించాలి అని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మాలతి పట్నాయక్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిబిరాన్ని డిసెంబర్ 6 నుండి 12 వరకు నిర్వహిస్తున్నాము. ఈ వారంలో గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, సేవలు అందించడంలో విద్యార్థుల ద్వారా కృషి చేస్తాము. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అని తెలిపారు. జాతీయ సేవా పథకం విశిష్టత, విలువలు, శిబిర కాలంలో చేయవలసిన కార్యక్రమాల గురించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవికిరణ్ పట్నాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వనవాసి మహిళా సంఘం అధ్యక్షురాలు అచ్చమ్మ,సత్యసాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, దూరువీధి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, గిరిజన మోర్చా అధ్యక్షుడు కొండబాబు, ఓంశాంతి ప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పార్క్ ప్రారంభించిన ఎంపిపి



**ఎస్. రాయవరం, డిశంబర్ 6,(మనసులో మాట):** మండల కేంద్రమైన ఎస్. రాయవరం లో సుమారు అయిదు లక్షలు రూపాయలు తో నిర్మించిన అంబేద్కర్ పార్క్ ను మండలపరిషత్ అధ్యక్షురాలు కేసుబోయిన వెంకట లక్ష్మి ప్రారంభించారు. స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలో మండలపరిషత్ నిధులుతో నిర్మించిన అంబేద్కర్ పార్క్ నుఆమె ప్రారంభించారు. అంతకు ముందు ఎస్ సి కాలనీలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పులమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో జెడ్ పిటిసి కాకర దేవి, వైస్ ఎంపిపి బోలిశెట్టి గోవిందరావు, మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, ఎంపిటిసి బైపా శ్రీనివాసరావు,టిడిపి నాయుకులు కందుల వేంకటేశ్వరావు, సోమిరెడ్డి రాజు, బత్తుల వాసు,కొణతాల శ్రీనివాసరావు, నానాజీ, కె. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నడుపూరు హై స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం

**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 6..** చైతన్య మహిళా కళాశాల , చైతన్య నగర్ ఎన్ ఎస్ సి, గ్రేడ్ -II వారి ఆధ్వర్యములో మెడికవర్ విశాఖ పట్నం సహకారముతో ఈ రోజు 75వ వార్డు పరిధిలోని నడుపూరు ఉన్నత పాఠశాల లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే వారు అభినందనీయులు అని యువతలో సేవా భావం పెంపొందించే ఉద్దేశముతో ఈ కార్యక్రమం నిర్వహించిన చైతన్య మహిళా కళాశాల




యాజమాన్యానికి,సిబ్బందికి అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా కళాశాల ,మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది, స్తానిక నాయకులు బస అప్పల రెడ్డి, గొందేసి అప్పారావు, కాకినాడ అప్పల రాజు, దుర్గారావు, దొమ్మేటి సోము నాయుడు, శ్రీమునిరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# పింఛను సొమ్ము రికవరీ

కొయ్యూరు డిసెంబర్ 6 (మనసులో మాట): మండలం లోని ఎం. మాకవరం సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కంకిపాటి చైతన్య వరప్రసాద్ పింఛన్ దారులకు ఇవ్వాల్సిన సొమ్మును దుర్వినియోగం చేసిన ఘటనలో కీలక పురోగతి నమోదైంది. చింతలపూడి పంచాయతీ పరిధిలోని లొద్దిపాకలు, లుబ్బర్తి గ్రామాల పింఛన్ దారులకు పంపిణీ చేయాల్సిన రూ.2,88,000 పింఛన్ మొత్తాన్ని వారికి ఇవ్వకుండా తీసుకొని పరారైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, వెటర్నరీ అసిస్టెంట్‌పై ఎంపీడీవో ఫిర్యాదు చేయడంతో పోలీస్ విచారణ వేగం పెరిగింది. తాజా పరిణామంగా, చైతన్య వరప్రసాద్ కుటుంబ సభ్యుల నుంచి మొత్తం రూ.2,88,000 రికవరీ చేసి, తమకు అందజేసినట్లు ఎంపీడీవో జిడివి ప్రసాద్ తెలిపారు. అనంతరం ఈ మొత్తాన్ని సెర్ప్ ఖాతాలో చలానా ద్వారా జమ చేసినట్లు కూడా ఆయన వెల్లడించారు. చైతన్య వరప్రసాద్‌పై సంబంధిత శాఖ అధికారులు అలాగే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పింఛన్ దారుల నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు ఆయన వివరించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు**



**మునగపాక , డిసెంబర్ 6, మనసులో మాట..** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మునగపాక గ్రామ సర్పంచ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పూలమాలతో నివాళు లు అర్పించడానికి బొడ్డేడ ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ మరియు అరకు నియోజకవర్గ సమన్వయకర్త అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం అంబేద్కరిజమే పునాది అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆడారి అచ్చం నాయుడు , ఆడారి కాశి బాబు, కోనపల్లి రామ్మోహన్రావు, పిల్లి అప్పారావు రాజాన బుజ్జిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దైవచింతనతోనే గ్రామీణ ప్రజలకు మానసిక ప్రశాంతత

**గౌరీ పరమేశ్వరుల ను దర్శించుకున్న కర్రి సాయికృష్ణ**



**మునగపాక, డిసెంబర్ 6, మనసులో మాట..** యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం చూచుకొండ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పాల్గొని ఆ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు అనంతరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దేవదేవులను ప్రార్థించారు. సాయికృష్ణ తో పాటు జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాంద్రేగుల శంకర్, ఐటీడీపీ మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట శ్రీరామమూర్తి, చుచుకోండ గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ మరియు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

**- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం**

**- సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున రావు**


**పాయకరావుపేట డిసెంబర్ 6 మనసులో మాట.** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా పాయకరావుపేట గవర్నమెంట్ హైస్కూల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రావు జగ్గారావు,దళిత హక్కుల పోరాట సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వడలి శివ ప్రకాష్,సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం,సమ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా నీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే దేశ భవిష్యత్తు శూన్యం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ పాయకరావుపేట కార్యదర్శి ఎ.నవీన్,వి.రాజు, వి.కిరణ్, కె.ఏసుబాబు, పి.సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**చీడికాడ, డిసెంబర్ 6, (మనసులో మాట)..** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన చీడికాడలో ఘనంగా జరిగాయి ఆటో స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి గ్రామ వైసిపి కన్వీనర్ పరరువాడ మహేష్ పూల మాల వేసి నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమం గాలి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో పాల సంఘం ప్రెసిడెంట్ పరవాడ అప్పారావు బూడి యువసేన సభ్యులు కరగానవెంకట శివకుమార్ కామిరెడ్డి గడ్డం నాయుడు నూనెల పైడితల్లి పరవాడ రామారావు బొబ్బిలి దేముడు మేడిశెట్టి దేముడు కందిపూడి మహాలక్ష్మి గాలి బుచ్చిబాబు గాలి రామారావు గాలి అనిల్ పెన్నాడ నాగేశ్వరావు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళులు



**ఎస్. రాయవరం, డిశంబర్ 6,(మనసులో మాట):** మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ బి అర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు . పెద్ద గుమ్ములూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ శాసన సభ్యుడు కంబాల జోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ న్యాయవాదిగా, రాజకీయ వేత్తగా, సంఘసంస్కర్తగా ప్రజలుకు సేవలందించారన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం పాటుపడిన మహోన్నతవ్యక్తి అని కొనయాడారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి అప్పన్న, మధు,సీతారామరాజు, మణిరాజు, సింహాచలం, కన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఎస్ రాయవరం లో మండలపరిషత్ అధ్యక్షురాలు కె. వెంకటలక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటిసి సభ్యురాలు కాకర దేవి, మండల టిడిపి అధ్యక్షుడు అబద్ధం, మండల ఉపాధ్యక్షుడు బోలిశెట్టి గోవిందరావు, ఎంపిటిసి శ్రీనివాసరావు,కందుల వేంకటేశ్వరావు,కొణతాల శ్రీనివాస్, సోమిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**పాయకరావుపేట డిసెంబర్ 6 మనసులో మాట..** పాయకరావుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు చింతలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,పెదిరెడ్డి శ్రీను,దేవవరపు ఆనంద్,ఆర్.ఐ త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.



## చూచుకొండ శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ,, బొడ్డేడ ప్రసాద్

**మునగపాక, డిసెంబర్ 6, మనసులో మాట..** మండలంలో గల చూచుకొండ శ్రీ గౌరీ పరమేశ్వరుల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్సీపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంవైఎస్ఆర్సీపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ శనివారం గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ధర్మశ్రీ, ప్రసాద్ నువ్వు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చూచుకొండ మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు పెంటకోట హారే రామ, మునగపాక పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు కోనపల్లి రామ్మోహన్రావు, చూచుకొండ మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెంటకోట అప్పలనాయుడు పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## 66 వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన



గాజువాక (మనసులోమాట ) డిసెంబర్ 6 66 వార్డులో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, ప్రజల భద్రత, విద్యార్థుల భవిష్యత్తు ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమంటూ ఎన్నో ఏళ్లగా ఎటువంటి అభివృద్ధికి నోచుకునే శిదిలామైనా రోడ్లన్నీ ఈరోజు గాజువాక శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పనులని పరిశీలిస్తున్న వార్ అధ్యక్షులు గోమాడ వాసు, మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ బాషా, ఐ టి డి పి సభ్యులు వార్డ్ బూత్ ఇన్చార్జ్ పెంటకోట పవన్ కుమార్, వార్డు సీనియర్ నాయకులు ట్రెజరర్ లక్ష్మణరావు ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు నాయుడు పాల్గొన్నారు వర్కులు నాణ్యతను పరిశీలించారు.డి ఈ వెంకట్రావు వర్క్ ఇన్స్పెక్టర్ గంగరాజు, కాంట్రాక్టర్ గణేష్ ని కలవడం జరిగింది అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.

## పెదగంట్యాడ లో అంబేద్కర్ 70వ వర్ధంతి



గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 6 పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి విచ్చేసి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పులి వెంకటరమణారెడ్డి,గొందేసి మహేశ్వర్ రెడ్డి, నక్క వెంకటరమణ, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజ, కొయ్య భారతి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), మంత్రి శంకర్ నారాయణ, గొందేసి వెంకటరమణారెడ్డి, గంట్యాడ పైడి రాజు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్ , డాక్టర్ రాజారావు, అంజూరి దీపక్, కాకినాడ పరదేశి, సంపంగి ఈశ్వరరావు, కనితి వెంకట్రావు, అనపర్తి వెంకటరమణ, గేదెల మధుసూదన్ రెడ్డి, వంగలపూడి శ్రీను, ధనాల ఉమా, గొరుసు రామలక్ష్మి, ఇండి బిల్లి ప్రకాష్ , బల్లంకి నాగరాజు, నేలపాటి శ్యాంబాబు, సూరిబాబు, గొందేసి సుమన్ రెడ్డి, టేకేటి రాజు, పెద్దాడ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# శివమణికి సత్కారం

# ఉర్రూతలూగించిన సంగీతవిభావరి






**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్ 6:** కళల ...సాంస్కృతిక రాజధానిగా పేరుపొందిన విజయనగరంలో ప్రపంచ ప్రసిద్ధి పొందిన పర్కషన్ మాస్ట్రోగా పిలవబడే శివమణి శుక్రవారం శ్రోతలను ఉర్రూతలూగించారు. గాన గాంధర్వులు ఘంటసాల వేంకటేశ్వరరావు 103వ జయంతి నగరంలో ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగింది. ఘంటసాల స్మారక పపీఠం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివమణినని ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు కంకణం తొడిగి సత్కరించారు. ఈ సందర్భంగా శివమణి మాట్లాడుతూ...ఈ గౌరవం తన తల్లికి చెందుతుందని తెలిపారు. తనకు మాత..పితా, గురువు దైవసమానులన్నారు. నేటిరోజుల్లో పిల్లలు సెల్ఫోన్లకు అలవాటుపడుతున్నారని వాటికి బదులుగా పుస్తకాలు ఇచ్చి మిగతా విషయాలు కూడా అవగాహన చేసుకునేలా చూడాలన్నారు. సభలో మరో ముఖ్యఅతిధి స్థానిక ఎమ్మెల్యే అధితి గజపతిరాజు ప్రసంగిస్తూ...కళల కాణాచి విజయనగరంలో కళలలను కాపాడుకోవలసిన ఆవశ్యత ఉఉందన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ శివమణి సంగీత వాయిద్యం నేటి యువతరానికి ఆనందాన్ని..ఆహ్లాదాన్ని ఇస్తుందని తెలిపారు. తదుపరి శివమని తన మాస్ట్రోతో తన శిష్యులు పవన్‌తో కలిసి తన వాయిద్యంతో శ్రోతలను ఆనందంలో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10 గంటనుండి నిర్విరామ సంగీత విభావరి జరిగింది. అందులో నజీరుద్దీన్, శిరీష ..అలాగే బాలబాలికలు పాడిన పాట ప్రేక్షకులను పాత జ్ఞాపకాలవైపు నడిపించింది. కార్యక్రమాన్ని ఘంటసాల పీఠం వ్యవస్థాపకులు ఎం.బీ.శ్యామ్‌రావు, ద్వారం వెంకట రాజేంద్రప్రసాద్, దవళసర్వేశ్వరరావు,జోగారావు నిర్వహించారు. ముందుగా రోషిణి భగవద్గీత శ్లోకం అందరినీ అలరించిది.

## వారపు సంతలో కుళ్లిన చేపలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ**



వారపు సంతలో తనిఖీలు చేపడుతున్న పంచాయతీ కార్యదర్శి మరియు పెసా కమిటీ సభ్యులు

**హుకుంపేట డిసెంబర్ 6 (మనసుల మాట)..** హుకుంపేట వారపు సంతలో శనివారం అధికారులు చేప దుకాణాలపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు. తినరాని, కుళ్లిన చేపలు విక్రయిస్తూ మారుమూల గిరిజన ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేయడం తీవ్రంగా ఖండనీయమని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం పెసా కమిటీ సభ్యులు మహిళా పోలీస్ జ్యోతి, సచివాలయ సిబ్బందితో కలిసి చేపల దుకాణాలను తనిఖీలు చేపట్టారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ అవగాహనలేని గిరిజనులను లక్ష్యంగా చేసుకొని తక్కువ ధరలకు చెడు చేపలు అమ్మడం చాలా ప్రమాదకరం. ఇది ప్రజల ఆరోగ్యానికి పెద్ద ముప్పు అని పేర్కొన్నారు.చేపల దుకాణాలపై ఎర్ర రంగు తార్పాలిన్ కప్పి, ఆ ప్రతిబింబంతో చేపలు తాజాగా ఉన్నట్లు చూపిస్తూ వ్యాపారులు మోసానికి పాల్పడుతున్నారని అధికారులు గుర్తించారు. టార్పాలను తొలగించి చేపలను పరిశీలించగా పలుచోట్ల నాసిరకం, కుళ్లిన చేపలు కనిపించినట్లు తెలిపారు.నిషేధిత క్యాట్‌ఫిష్‌లను విక్రయించడం కూడా కొనసాగుతుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.క్యాట్‌ఫిష్ తినడం ఆరోగ్యానికి హానికరం. కూలిపోయిన చేపలు అమ్మితే మార్కెట్‌లో వ్యాపారం చేసేందుకు అనుమతించము అని అలాగే ఇకపై నకిలీ వస్తువులు, కుళ్లిన చేపలు, నిషేధిత మాంసాహార విక్రయాలు చేస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము అని పంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు. ఈ సందర్భంగా పెసా కమిటీ మండల అధ్యక్షులు చప్పాలి శంకరరావు మాట్లాడుతూ, ఇది హుకుంపేట సంతలోనే కాదు%౯% పరిసర ప్రాంతాల సంతలన్నింటిలో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. అధికారులు తనిఖీలు పెంచి కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా వారసంతలు విచ్చలవిడిగా కూలినచేపుల అమ్మకాలు జరుపుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వారపు సంతలు కూలినచేపల్లి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పేసా ప్రధాన కార్యదర్శి జన్ని. వెంకటరమణ, జనరల్ సెక్రటరీ శెట్టి జయరాం కుమార్.సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులు జాతీయ సేవ పథకం ప్రత్యేక సేవా శిబిరం




**వి మాడుగుల డిసెంబర్ 6 (మనసులో మాట)..** మాడుగుల మండలం సాగరం గ్రామంలోస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సాగరం కాలనీలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరాన్ని ఈరోజు నుండి ఈనెల 12 వరకు నిర్వహిస్తారు.

ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభిస్తూ కళాశాల అధ్యక్షులు డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు తమ సాంప్రదాయ విద్య తో పాటు సామాజిక సేవలో కూడా పాల్గొనాలని అందుకు ఈ శిబిరం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి పైడిరాజు మాట్లాడుతూ సేవ త్యాగం ఈ రెండింటి ద్వారా మాత్రమే విద్యార్థులు ఉత్తమ స్థాయిని,ఉన్నత విలువలు పొందగలుగుతారన్నారు. సాగరం కాలనీ పెద్దలు నాయుడు గారు సామాజిక సేవ ద్వారా మాత్రమే వ్యక్తిగత గుర్తింపు రాణింపు ఉంటుందన్నారు. మాడుగుల సిడిపిఓ ఎర్రయ్యమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రామ్ కుమార్ వారం రోజులు పాటు శిబిరంలో చేయబోయే కార్యక్రమాలను వివరించారు. అనంతరం కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీను ఎంబిబిఎస్ వారిచే ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీను మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు తీవ్రంగా ఉధృతి చెందుతున్న రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వరలక్ష్మి మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు బి. నారాయణ, బి.రాజు మరియు బోధనేతర సిబ్బంది సులేమాన్ శ్రీనివాసు మరియు విద్యార్థినీవిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దిబ్బపాలెం లో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**అచ్యుతాపురం డిసెంబర్ 6 మనసుల మాట.** అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం లోని కొత్తగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు అంగన్వాడీలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించుచున్నట్లు పేర్కొన్నారు గర్భనిలు బాలింతలు పిల్లలకు సక్రమంగా సేవలు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో వివిధ రకమైన చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బయల పూడి శ్రీరామదాసు, గురజా పాలెం సర్పంచ్ వాసు, తదితర జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళర్పించిన గండి రవికుమార్



**సబ్బవరం, డిసెంబర్ 6, (మనసులో మాట):** పెందుర్తి నియోజకవర్గం మొగలిపురం గ్రామం ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ సభ్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన గురుంచి స్మరించుకుంటూ భారతదేశం డిసెంబర్ 6న డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ లేదా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ్ఞాపకార్థం మహాపరినిర్వాణ దివస్‌ను జరుపుకుంటుంది. ఏప్రిల్ 14, 1891న, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి బిఆర్ అంబేద్కర్ జన్మించారు. బాబా సాహెబ్ అని ముద్దుగా పిలువబడే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త, తరువాత అనేక సామాజిక ఉద్యమాలకు ప్రేరణనిచ్చారు. అంటరానివారి (దళితుల) పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ మంత్రి.1990లో, డాక్టర్ అంబేద్కర్‌కు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. మహాపరినిర్వాన్ దిన్, లేదా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి అని కూడా పిలుస్తారు, దీనిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న జరుపుకుంటారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని సూచిస్తుంది. "మహాపరినిర్వాన్" అనేది సంస్కృత పదం, దీని అర్థం అంతిమ మోక్షం లేదా విముక్తి.మహాపరినిర్వాణ దినం నాడు, ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పిస్తారు, ఇందులో స్మారక కార్యక్రమాలు, చర్చలు, సెమినార్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ముంబైలోని చైత్య భూమి వంటి ఆయన స్మారక స్థలాల వద్ద అంబేద్కర్ అనుచరులు మరియు అభిమానులు పుష్పగుచ్ఛాలు అర్పించి, భారతీయ సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటారు అని చెప్పారు ఆయనతో అంబేద్కర్ యూత్ సభ్యులు ఐ డి బాబు , దొమ్మిసి ఈశ్వరరావు , ఐ గోపి , గొటివాడ కృష్ణ , పుచ్చ తాతబాబు , సోంబాబు , పెద్దిబాబు , పెందుర్తి కోటీశ్వరరావు , బంకపల్లి శంకరరావు , బత్తిన వెంకటరమణ పాల్గొన్నారు




### ఫోక్సో,సైబర్ క్రైమ్ చట్టాల పై

## విద్యార్థులకు అవగాహన

**పాయకరావుపేట డిసెంబర్ 6 మనసులో మాట.** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పాయకరావుపేట సి.ఐ అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం ఆధ్వర్యంలో మంగవరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు ఫోక్సో, సైబర్ క్రైమ్ చట్టాలు,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు



**కోటవురట్ల(మనసులో మాట) డిసెంబర్ 6:** పీజీ ఆర్ఎస్ లో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లుస్పెషల్ ఆఫీసర్ శోభారాణి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసిల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ మండల స్థాయి అధికారులు, భూ సమస్యలకు సంబంధించి వివాదాలు పరిష్కారానికి ఇరు వర్గాలను రప్పించి వారితో చర్చించారు. అయితే ఒక కొలిక్కి రాకపోవడంతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు.కోటవురట్ల,కైలాస పట్నం, తంగేడు, రామన్నపాలెం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు భూవివాదాలకు సంబంధించి కలెక్టరేట్ లో అర్జీలు అందజేసినట్లు తెలిపారు. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారని పేర్కొన్నారు.

## వైద్యకళాశాలల ప్రవేటీకరణ వద్దంటూ సంతకాలు



**ఎస్. రాయవరం, డిశంబర్ 6,(మనసులో మాట):** ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రవేటీకరణ వద్దంటూ వైఎస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం మండలంలోని పెద్ద గుమ్ములూరు గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. మాజీ శాసన సభ్యుడు, పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్సార్సీపి సమన్వయ కర్త కంబాల జోగులు అధ్వర్యంలో సంతకాలు సేకరణ చేపట్టారు. సామాన్యుడుకు సైతం వైద్య విద్య అందాలంటే ప్రభుత్వ మే మెడికల్ కళాశాలలు నిర్వహించాలని కంబాల జోగులు డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం ప్రవేటువ్యక్తులుకు మెడికల్ కళాశాలలను దారాధత్తం చేయాలని నిరయించిందని, దీనిని అన్నివర్గాల ప్రజలు వ్యతిరేకిస్తూ తమపార్టీచేపట్టిన కోటి సంతకాల సేకరణలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపి నాయుకులు చోడిపల్లి అప్పన్న, మధువర్మ, శ్రీనురాజు, మణిరాజు తదితరులు పాల్గొన్నారు.

### మూలపేట పంచాయతీలో పారిశుధ్యం పై

## ప్రత్యేకమైన శ్రద్ధ

పిచ్చి మొక్కలకు గడ్డి మందు పిచికారి చేస్తున్న సిబ్బంది



**మునగపాక, డిసెంబర్ 6, మనసులో మాట..** మండలంలో గల మూలపేట పంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా శనివారం రోడ్డుకి ఇరువైపులా గల పిచ్చి మొక్కలను తుప్పలను తొలగించడానికి గడ్డి మందు స్ప్రే చేయడం జరిగిందని మూలపేట సర్పంచ్ బిశెట్టిగంగప్పల నాయుడు తెలిపారు. గ్రామంలో పారిశుధ్యంతోపాటు వీది దీపాలు త్రాగునీటి పై మా పంచాయతీ పాలకవర్గం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాండ్రేగుల నాగేశ్వరరావు, ఎల్లపు రాజేశ్వరరావు, శరగడం నాగేశ్వరరావు, కాండ్రేగుల గోవిందరావు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## పాయకరావుపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన దళిత నాయకులు

**పాయకరావుపేట డిసెంబర్ 6 మనసులో మాట..** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని దళిత నాయకులు పాయకరావుపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బోడపాటి మేఘరంజన్, ఇంజరపు సూరిబాబు,ఇంజరపు నరసింహమూర్తి,సురా సుబ్రహ్మణ్యం,తాటిపాక లోవరాజు,కువల కుమార్,గారా రమేష్,ముక్కుడుపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిజాలు బయటపడతాయని నిజనిర్ధారణ కమిటీ అరెస్ట్ - ఆదివాసీపార్టీ



**గూడెం /సీలేరు డిసెంబర్ 06:(మనసులో మాట)..** నిజాలు బయటపడతాయని నిజనిర్ధాన కమిటీని అరెస్ట్ చేసారని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దేశంలో సంచలమైన మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో సాయుదులైన మావోయిస్ట్ హిడ్మా,రాజీ దంపతులతో పాటు వారి టీం హతమైనట్లు పోలీసుల చెబుతుండగా,కాదు నిరాయుదులైనా హిడ్మా టీంని పట్టుకొని చంపినట్లు మీడియాలో ప్రచారం జరుగుతున్న సమయంలో హిడ్మా ఎన్ కౌంటర్ మీద నిజాలు నిగ్గు తేల్చాలని దేశంలో పలు యూనివర్శిటీల విద్యార్థులు హిడ్మా మరణం పై నిజనిర్ధాణ కమిటిగా మారేడుమిల్లి వస్తుడగా మార్గమధ్యలో చింతూరు పోలీసులు వారిని అరెస్ట్ చేసారు.సాధరణంగా ఎన్ కౌంటర్ జరిగినప్పుడు పోలీసులపైన కేసు నమోదు చేసి విచారణ చేస్తారు,దీన్నిబట్టి తెలుస్తుంది ఇప్పటి వరకు ఎలాంటి విచారణ జరిగిందో,యూనివర్సిటీ విద్యార్థులు నిజనిర్ధాన వస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఆంధ్రప్రదేశ్ డిజిపి కి లేఖ వ్రాసారు.ఆ లేఖ ప్రకారం స్థానిక మారేడుమిల్లి పోలీసులు ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని చూపించి ఉంటే గౌరవంగా ఉండేది,అలాకాకుండా వచ్చినవారిని మధ్యలో అరెస్ట్ చేయడంవల్ల నమ్మకం పోయిందని,గతంలో చంద్రబాబుని అరెస్ట్ చేసినప్పుడు తెదేపా నాయకులు నానా యాగి చేసారు కదా, ఎన్ కౌంటర్ లో ప్రాణాలు పోయిన సంఘటన పై నిజానిర్ధాణ ఎందుకు చేయకూడదు,అగ్రవర్ణాలు అరెస్ట్ అయితే యాగి చేయవచ్చు,ఆదివాసీలు ఎన్ కౌంటర్ అయితే విచారణ చేయడం తప్పా,ప్రభుత్వం ఎలాగో విచారణ చేయదు,యూనివర్సిటీ మేదావి వర్గం వస్తే అడ్డుకోవడాన్ని ప్రతి ఒక్కరు నిశితంగా పరిశీలించారని,చరిత్రలో ఇది ఒక భాగంగా ఉంటుందని ఆయన పునర్ఘటించారు.

## 80 కి లీల ఎండు గంజాయ లభ్యం



**జి మాడుగుల (మనసులో మాట) డిసెంబర్ 6** జిమాడుగుల మండలంలో గల ఈదుల బయలు జంక్షన్ వద్ద జిమాడుగుల ఎస్సై షణ్ముఖరావు మరియు పోలీస్ సిబ్బంది శనివారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పాడేరు వైపు వెళ్తున్న మారుతి సుజుకి ఎర్టిగా కారును ఆపి తనిఖీ చేయగా సుమారు 80 కి లీల ఎండు గంజాయ లభ్యమయింది అని స్థానిక ఎస్సై షణ్ముఖరావు తెలిపారు అంతేకాకుండా కారును అదుపులోకి తీసుకొని కారులో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లను, స్వాధీనం చేసుకున్నారు ఇద్దరు పెందుర్తి గ్రామానికి చెందిన వారిగా మరో ఇద్దరు జి మాడుగుల గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిచ్చినట్టు తెలిపారు

# గిరిజన సంప్రదయానికి ప్రతీక శ్రీ గంగమ్మ తల్లి గ్రామదేవత పండగ

## గంగమ్మ తల్లి ముగింపు ఉత్సవాలకు పి ఓ కు ఆహ్వానం - సర్పంచ్ సునీత



**డుంబ్రిగుడ, డిసెంబర్ 06, మనసులో మాట:** గిరిజన సంప్రదయానికిప్రతిక శ్రీ గంగమ్మ తల్లి గ్రామదేవత పండగ అని గసభ సర్పంచ్ సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో ఈనెల 1న ప్రారంభమైన శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలు డిసెంబర్ 9 వరకు జరగనున్నాయి. గంగమ్మ తల్లి ముగింపు ఉత్సవ సంబరాలకు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ కు గసభ సర్పంచ్ సునీత మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందించి ముగింపు వారోత్సవాలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 10న ప్రారంభం అయ్యి డిసెంబర్ 9న ముగింపు ఉన్నదని ఈ పండుగ ముగింపు సందర్భంగా అంగరంగ వైభవంగా వేడుకలు జరగనున్నాయని చెప్పారు. ప్రతి ఏట డిసెంబర్లో జరుపుకునే ఈ పండుగ ఉత్సవాలను గ్రామ పులిమేర దగ్గర ఉన్న గ్రామ దేవత గంగమ్మ తల్లి గుడి నుండి గంగమ్మ తల్లి గ్రామ దేవత జ్యోతిని గ్రామంలో కొలువు తీర్చుతారన్నారు. వారం రోజులపాటు చుట్టుపక్కల పరిధిలో గల గిరిజన భక్తులతో పాటు స్థానిక పరిసర ప్రాంతాల వారు పాల్గొని ప్రత్యేక పూజలు అందుకుంటూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత జ్యోతిని దర్శించుకుంటారన్నారు. కుటుంబ సమేతంగా పిండివంటలు, గిరిజన సంప్రదాయ ఆచార వ్యవహారాలతో ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. దింసతోపాటు గిరి యువత సంప్రదాయ నృత్యాలతో అలరిస్తారని చెప్పారు. పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పంతో వారం రోజులపాటు జ్యోతి వెలుగులో గ్రామ దేవతను కొలుస్తూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండుగను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు మెంబర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేస్తున్న టిడిపి శ్రేణులు



**హుకుంపేట డిసెంబర్ 6 (మనసులు మాట )** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల నాయకులు హుకుంపేట మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు మాట్లాడుతూ, “బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ పరిరక్షణ మన అందరి కర్తవ్యం. మహనీయుడు రూపొందించిన హక్కులు, చట్టాలను మనమంతా కాపాడుకున్నప్పుడే అది ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి” అని పేర్కొన్నారు. అంబేద్కర్ న్యాయ కోవిదుడిగా దేశంలోని ప్రజలకు, ప్రత్యేకించి గిరిజన-దళిత వర్గాలకు సమాన హక్కులు, న్యాయం అందేలా రాజ్యాంగంలో కీలకమైన చట్టాలను ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. “గిరిజన హక్కుల పరిరక్షణకు 100% రిజర్వేషన్ జి.ఓ 3, ఐదో షెడ్యూల్ భూభాగ చట్టాలు, 1/70 చట్టం, పిసా చట్టం వంటి అనేక రక్షణాత్మక నిబంధనలను అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అమలు చేస్తున్నారు” అని వివరించారు. అతను కొనసాగిస్తూ, “మహనీయుడి ఆశయ సాధన కోసం బడుగు-బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలి. యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలి” అని పిలుపునిచ్చారు. “దేశానికే కాక ప్రపంచస్థాయిలో భారత రాజ్యాంగాన్ని అభినందనీయంగా నిలబెట్టిన మహామేధావి అంబేద్కర్ దేశ ప్రజలకు శాశ్వత స్ఫూర్తి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణులు, ఎంపీటీసీ కొమ్మరమ్మ, మాజీ మండల అధ్యక్షుడు కొర్రా తులసిరావు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, ఉపాధ్యక్షులు ఎల్. నాగేశ్వరరావు, పార్టీ నాయకులు బాలన్న, శంకర్ నాయుడు, సంతోష్ కుమార్, శంకర్రావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా వైసీపీ ఎస్ సి సెల్ అధ్యక్షులు గా సురేష్ రాజ్ నియామకం



**సబ్బవరం, డిసెంబర్ 6, మనసులో మాట :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశములు మేరకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి అనకాపల్లి జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు గా పెందుర్తి నియోజకవర్గానికి చెందిన పాలిశెట్టి సురేష్ రాజ్ రోహిత్ శర్మ నియమించినట్లు పత్రికా ప్రకటన విడుదల చేసారనీ సురేష్ రాజు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ తనను గుర్తించి పదవి ఇచ్చినందుకు ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ , మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు ,మాజీ మంత్రివర్యులు మరియు అనకాపల్లి జిల్లా వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మరియు చోడవరం నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ , మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ పిఎసి మెంబెర్ బూడి ముత్యాలనాయుడు, పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త మరియు మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు అరుకు పార్లమెంట్ పరిశీలకులు, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు శోభా హైమావతి, పెందుర్తి నియోజకవర్గంలోని ముఖ్యనాయకులకు , కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ తనకు ఆ పదవిని ఇచ్చి మరింత బాధ్యత పెంచినందుకు పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా చేస్తూ పార్టీను బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని తెలియజేసారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 6..** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భోనోజి తోట వాస్తవ్యులు యోగేష్, తులసి, భాను ప్రకాష్ , దినేష్, మహాలక్ష్మి, ఈశ్వరి వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది.వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటని అన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు,పద్మ , హిమజ, కాంతమ్మ, చిన్నములు, మంగమ్మ, చిట్టమ్మ, ధనలక్ష్మి, భాగ్య, ఉషారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 6 (మనసులో మాట):** అనకాపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు గౌటివాడ సామ్రాట్ కుమార్ అధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ బారత దేశ ప్రజలందరికీ ఆర్థిక బేదం లింగ బేదం లేకుండా అందరికీ సమానత్వం కలిగేలా రాజ్యాంగంలో పొందుపరిచిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, కొండకర్ల పిఎసిఎస్ చైర్మన్ గౌంతిన భక్త సాయిరాం, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి, మండల అధ్యక్షులు వి.నర్సిగ్ యాదవ్, ఉడా రమేష్,గేదెల స్వరూప్, కె గణేష్, కనకమహాలక్ష్మి, మంగరాజు , సంతోషిమాత దేవస్థాన చైర్మెన్ మారిశెట్టి బాస్కరరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్టుపల్లిలో అంబేడ్కర్ వర్ధంతి



**నర్సీపట్నం, డిసెంబర్ 6 (మనసులో మాట)** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాలకు అన్ని సామాజిక వర్గాలకు సమాన హక్కులు కల్పించిందన్నారు. ఈరోజు పొందుతున్న రిజర్వేషన్లు సమానత్వం ఓటు హక్కు మహిళలకు సమానత్వం విద్యా ఉపాధితో పాటు చట్టాలు అమలు జరిగేలా ఉన్నాయంటే అది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఆ రాజ్యాంగాన్ని అమలుహె చేయకుండా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గజాల నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, రమణ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, ఎంపీటీసీ అమ్మాజీ సతీష్, పిఎసిఎస్ అధ్యక్షులు రాజు, రావణాపల్లి చైర్మన్ గోవింద్, మాజీ సర్పంచ్ రమణ, గ్రామ నాయకులు, పంచాయతీ కార్యదర్శి, విఆర్, ఆశ అంగన్వాడి సిబ్బంది, దళిత నాయకులు పాల్గొన్నారు.



## డైట్ లో సందడి చేసిన పైసా వాలా చిత్ర యూనిట్

**అనకాపల్లి, డిసెంబర్ 3 (మనసులో మాట):** అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) లో శనివారం”పైసా వాలా” చిత్ర యూనిట్ సందడి చేసింది.ఈ చిత్రానికి కె నవీన్ దర్శకత్వం వహించారు. తేజ, ఎన్. పైడిరాజు, నవీన్, కొర్రపాటి పి.జె దేవి చిత్ర బృందం తోపాటు కోడైరెక్టర్ రాజు, అద్విక్, శ్రీధర్, సృజనకిత అరుణ్ తదితరులు హాజరయ్యారు. ఈ చిత్ర బృందం ఆటపాటలతో విద్యార్థులతో డాన్స్ చేసి సందడి చేశారు. అనంతరం “పైసా వాలా “ చిత్ర యూనిట్, విద్యార్థులు సెల్ఫీ ఫోటోలు దిగారు.

## వాలసీ గ్రామంలో మెడికల్ క్యాంపు

### వై ఎం సీఏ విశాఖ, నిశ్చల్ కంటి మహంతి, అపోలో వైద్యులు సహకారంతో



**అనంతగిరి, : మనసులోమాట:** ప్రజలకు సేవా భావంతో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమని అనంతగిరి మండలం లొంగుపర్తి ప్రాథమిక వైద్యురాలు పూజారి మంజు భార్గవి పేర్కొన్నారు. శనివారం అనంతగిరి మండలం వాలసీ గ్రామంలో వై ఎం సి ఏ విశాఖపట్నం మరియు అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మల్టీ స్పెషాలిటీ మెడికల్ క్యాంపును ఘనంగా నిర్వహించారు. వై ఎం సి ఏ విశాఖపట్నం ప్రధాన కార్యదర్శి నిమ్మి, ఉపాధ్యక్షులు డైజి బాబు, వై యం సి ఏ అరకు చైర్మన్ నిశ్చల్ కంటి మహంతి వారి ఆధ్వర్యంలో ఎసెంట్ కళాశాల సహకారంతో అపోలో వైద్యులు ఆనంద్ కుమార్ ప్రభుత్వ కంటి వైద్యులు ప్రజ్ఞా, దంత వైద్యులు విన్ను డాక్టర్ ప్రణీత్ హాజరయ్యారు.వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజే శారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వివిధ రకాల జబ్బుల కు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించారు.అనంతరం అపోలో వైద్యులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో సేవాభావంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు.దీని ద్వారా ప్రజలకు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలుగుతుందన్నారు. పేద ప్రజలు కొన్ని రో గాలకు వైద్య సేవలు ఉన్నప్పటికీ వారికి సరైన అవగా హన లేక ఆసుపత్రిలో వైద్యం చేసుకోవడం ఆర్థిక భారం కావడంతో ఆసుపత్రికి వెళ్లలేకపోతారని, అటువంటి వారికి ఇలాంటి మెడికల్ క్యాంపులు మనోధైర్యం కల్పిస్తాయన్నారు. లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు పూజారి మంజు భార్గవి మెడికల్ క్యాంపు నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సెంబి సన్యాసిరావు మాజీ సర్పంచ్ గురుమూర్తి, ఎం ఎల్ హెచ్ పి సుధారాణి, స్టాఫ్ నర్స్ సుకన్యరాణి,వాలంటీర్లు, వయం సీఏ కార్యదర్శి సురేష్ విజయ్ కుమార్ అలాగే టిడిపి నాయకుడు సుందర్రావు రామారావు ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ ఎంపీటీసీ సిబ్బంది



**హుకుంపేట డిసెంబర్ 6 (మనసులో మాట)...** గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రూరల్ డెవలప్మెంట్ నిధుల ద్వారా తాడిపుట్టు గ్రామపంచాయతీలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సోమేలి సత్యవతి, ఎంపీటీసీ కిలగడ సింహాచలం కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ సచివాలయం పక్కన ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రూ. 3.50 లక్షల వ్యయంతో ఆధునిక పబ్లిక్ టాయిలెట్ను నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామస్తుల పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ, ముఖ్యంగా సంతకు వచ్చిన ప్రజలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు వంటి వర్గాలకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి, పంచాయతీ ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ఈ ప్రాజెక్టుకు నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయించామని సర్పంచ్, ఎంపీటీసీ వెల్లడించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా శుద్ధి నీటి సౌకర్యాలు, మురుగు నిర్వహణ, వీధి పరిశుభ్రత వంటి అంశాలపై పంచాయతీ నిరంతరం దృష్టి పెట్టడంతో ఇటువంటి సదుపాయాలు అవసరమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సోమేలి లక్ష్మయ్య, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిలగడ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**అచ్యుతాపురం డిసెంబర్ 6 మనసులో మాట..** జై భీమ్ సేన జిల్లా కోఆర్డినేటర్ తట్టరాజ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ జి సుధాకర్ డివిఎంసి మెంబర్ రేభాక మధుబాబు మరియు ఎం అప్పల రాజు , తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటియ్య నాయుడు అంబేద్కర్ మే పునాది అధ్యక్షులు రాజన్న బుజ్జిబాబు జై భీమ్ సేన ప్రధాన కార్యదర్శి బీలా శివ గణేష్ ఎక్స్ వైస్ ఎంపీపీ అల్లం అప్పారావు ఎం. రాహుల్ , ఈ.సంతోష్ మరియు మహిళ కోఆర్డినేటర్ ఎం. సుజాత, ఎరుగుల నాయుడు, ఉషా, నాగ అప్పారావ్, తదితర దళిత నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆ మూడు లక్షలు ఎవరి బొక్కసంలోకి?!




- జర్నలిస్టుల పేరుతో నయా దందా
- సంఖ్య చూపి దండుకున్నారా??
- ఏ ఇద్దరు పాత్రికేయులు మాట్లాడుకున్నా ఇదే చర్చ
- మాల్ పెద్దలు.. ఏ జర్నలిస్టు పెద్దలకు ఇచ్చారో..
- రాజమహేంద్రవరం జర్నలిస్టులను గ్రూపులుగా చీలుస్తున్నదెవరు?
- పోటాపోటీగా రహస్య సమావేశాలు..
- ఉద్యమ దిశగా అడుగులు వేయడానికి ఒక వర్గం జర్నలిస్టుల నిర్ణయం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** రాష్ట్రంలోనే రాజమహేంద్రవరం జర్నలిస్టులకు ఒకప్పుడు మంచి గౌరవం, గుర్తింపు ఉండేది. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చరిత్ర ఇక్కడ జర్నలిస్టులకు ఉంది. అటు తర్వాత కమ్యూనిస్టు భావజాలంతో తమ పదునైన కలాన్ని ఎక్కుపెట్టి పాలకులు, ప్రభుత్వాలు, అధికారుల లోటుపాట్లను దుమ్మెత్తిపోసి..సమస్యల పరిష్కార దిశగా కృషిచేసిన జర్నలిస్టులు కూడా ఎందరో ఈ రాజమండ్రి గడ్డకు వన్నె తెచ్చారు. ముఖ్యంగా జర్నలిజం రంగానికి విలువలు తీసుకొచ్చారు. ప్రజాప్రతినిధులు సైతం జర్నలిస్టుల సలహాలు, సూచనలతో ప్రజోపయోగకరమైన అనేక కార్యక్రమాలు చేసిన సంఘటనలు, సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికీ నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టులు లేకపోలేదు. వారిని పక్కనపెట్టి..కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా 'దందాలే లక్ష్యంగా' కొంతమంది బ్రోకర్లుగా తయారయ్యారని పలువురు పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం నగరంలో ఓ మాల్ ప్రారంభోత్సవాన్ని మొత్తం తమ చేతుల్లోకి తీసుకుని వ్యవహారాన్ని చక్కబెట్టేశారట. మీడియాలో ఎవరెవర్ని పిలవాలి, వారికి మర్యాదలు ఎంత వరకూ చేస్తే సరిపోతుందో కూడా నిర్వాహకులకు సూచించారట. గతంలో ఎప్పుడూ లేని విధంగా సోషల్ మీడియా ద్వారా ఆహ్వానించిన పాత్రికేయులకు ఒక ఐడీ నెంబర్ కేటాయించి..తమ గుత్తాధిపత్యాన్ని ప్రదర్శించారట. తామిచ్చిన జాబితాలోని పేర్లు తప్పించి మరెవర్నీ లోపలకు హాజరు కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నారట. అంటే తమ వెనుక ఎంతమంది ఉన్నారో చూశారా..వీరందరికీ మేమే పెద్దలం..మేమే నాయకులం..మేము ఏమి చెబితే అదే ఇక్కడ చెల్లుబాటు అనే విధంగా వ్యవహరించి..మొత్తంపై రెండో కంటికి కూడా కనిపించకుండా అడ్డంగా డబ్బులు నొక్కేశారనే ప్రచారం పెద్ద సంచలనంగా మారింది. వందో రెండు వందలో..వెయ్యో రెండు వేలో కాదు..ఏకంగా రూ.3 లక్షలని చెబుతున్నారు. వార్నీ మనకేమో పోపుల డబ్బాలు చేతిలో పెట్టి, అంత నొక్కేశారా అని పాత్రికేయ మిత్రులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఈ మాల్ ప్రారంభోత్సవానికి కొన్ని గంటల ముందు..నిర్వాహకులు మీడియాకు భారీగానే కానుకలు ఇస్తున్నారనే ప్రచారం వినవచ్చింది. ఆహ్వానించిన ప్రతీ పాత్రికేయునకు రూ.5వేలు, డ్రై ఫ్రూట్స్ ప్యాకింగ్ ఇస్తారట అని. దీంతో ఆహ్వానం అందని పాత్రికేయులు కొంతమంది మాల్ వద్దకు వెళ్ళి, లోపలకు పంపకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తిట్టని తిట్టు తిట్టకుండా పాపం నిర్వాహకులపై మండిపడ్డారు. కార్యక్రమం అయిన తరువాత ఒకరొకరూ బయటకు వచ్చి..ఛీ ఛూ..ఇంతోటి దానికి ఇంత బిల్డప్ దేనికని కారాలు మిరియాలు నూరారు. ఒకరిద్దరు విలేకరులైతే ఆవేశాన్ని ఆపుకోలేక అక్కడే ఏకిపారేశారట. ఏదో ఇస్తారని వెళ్ళలేదు. కాకపోతే.. ఇస్తారని చెప్పి కొంతమంది బ్రోకర్లు ఊరించి..జాబితాలోని నూరు శాతం హాజరయ్యేలా జాగ్రత్త వహించి..భోజనాలతో సరిపెట్టడాన్ని ఇప్పటికీ కొందరు జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారు. తీరా అదే రోజు సాయంత్రానికి తెలిసింది ఏమిటంటే..బ్రోకర్ల చేతికి రూ.3లక్షలు వెళ్ళాయని. అయితే ఎంతనేది స్పష్టత లేకున్నా ఒకరు రెండు లక్షలని, మరొకరు రెండున్నర లక్షలని, చాలామంది రూ.3లక్షలని ఇలా ఎవరికి వారు ఫోన్లు చేసి మరీ ఒకరితో ఒకరు తమ బాధను పంచుకుని..మల్లిక్ కార్టూన్ లో మాదిరిగా "వ్వా' అని తమలో తాము బాధపడ్డారు. సరే..ఎంత సొమ్ము అనేది పక్కన పెడితే.. జర్నలిస్టుల పేరుతో ఆ దందాగిరి చేసిందెవరనే పనిలో ఇప్పుడు జర్నలిస్టులు ఆరా తీసే పనిలో బిజీ అయ్యారని తెలుస్తోంది. ఆ సొమ్ము ఎవరి బొక్కసంలోకి వెళ్ళింది?..తమని చూపి అంత పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోవడం ఏమిటని కుతకుతలాడిపోతున్నారు. జర్నలిస్టుల పేరు చెప్పి చాలామంది బ్రోకర్లు ఇలానే డబ్బులు వసూలు చేస్తున్నారని అంటున్నారు. ఇంత దారుణంగా పరిస్థితి ఉన్నా..రాజమండ్రి ప్రెస్ క్లబ్ పెద్దలు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది సమాధానం లేని ప్రశ్నగానే ఉంది. సమాజంలో ఎంతో పవిత్రమైన ఫోర్త్ ఎస్టేట్ ఇలా దోపిడీకి గురవుతుంటే..ప్రశ్నించాల్సిన స్వరాలు మౌనం వహిస్తే ఇంకెన్ని దారుణాలు, అవమానాలు జర్నలిస్టులు చూడాల్సి వస్తుందోనని పలువురు పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పోరుబాటకు సిద్ధమవుతున్న జర్నలిస్టులు..**

ఇదిలా ఉండగా.. ఇటీవల జరిగిన సంఘటనల అనంతరం కొందరు జర్నలిస్టులు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళేందుకు మెమోరాండాలు సిద్ధం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఒక న్యాయవాది సమక్షంలో పలువురు జర్నలిస్టులు సమావేశమై తీవ్ర స్థాయిలోనే చర్చించారట. జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్స్ ఉన్న జర్నలిస్టులు కూడా ఈ సమావేశంలో పాల్గొని ఉద్యమానికి మేము సైతం అని ప్రకటించారట. ఇదే సమావేశంలో ఒక కార్యాచరణ రూపొందించినట్టు తెలిసింది. ఆందోళన తీవ్రతరం చేయాలని కొందరు, రిలే దీక్షలు చేయాలని మరికొందరు, అసలు ప్రెస్ క్లబ్ కు గత ఆరేడు సంవత్సరాలుగా ఎందుకు ఎన్నికలు నిర్వహించడం లేదనే విషయాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగానే చర్చలు జరిగాయని చెబుతున్నారు. సరైన రికార్డులు కాని, జమా ఖర్చులు కానీ, షాపులకు సంబంధించిన బకాయిల విషయం కానీ చెప్పకుండా దాటవేత ధోరణి, తప్పించుకోవడానికి రకరకాలుగా యత్నిస్తున్నారని ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు ప్రస్తావించారని తెలిసింది. ఇన్నాళ్ళు వేరు..ఇక పై వేరు.. మాతో వచ్చే వారెవరు, కలిసి నడిచే వారెవరు..అనే విషయంపై సమావేశంలో పెద్దలు సూటిగా ప్రశ్నించారని, అందుకు సమావేశానికి వచ్చిన వారంతా 'మేమంతా సిద్ధం.. అంతే కాదు..ఒకడుగు ముందుకు వేస్తే..మరో నలుగురు కూడా కదలి రావడానికి సిద్ధంగా ఉన్నారని' చెప్పారట. ఇదిలా ఉంటే.. మాల్ ప్రారంభోత్సవానికి రెండు మూడు రోజుల ముందు మరో వర్గం సమావేశం అయిందని తెలిసింది. ఇదిలా ఉంటే.. చిన్న పత్రికలు ఒక గ్రూప్ గా, పీడీఎఫ్ పేపర్లు ఒక గ్రూప్ గా, పెద్ద పేపర్లు ఒక వర్గం, యూ ట్యూబ్ ఛానల్స్ ఒకటి, ఎలక్ట్రానిక్ మీడియా ఒక వర్గంగా..ఇలా విడివిడిగా ఉండటాన్ని ఎవరూ హర్షించడం లేదు. ప్రజలకు, ప్రభుత్వానికీ మధ్య వారధిగా ఉండే ఏ వార్త ప్రక్రియయైనా మీడియా కిందే లెక్క. చిన్న పెద్ద అనేది..కొందరు తమ స్వలాభం కోసం చూపిస్తున్న తేడా తప్పిస్తే మరొకటి కాదంటున్నారు. రాజమండ్రి పాత్రికేయులలో విభేదాలు, వర్గాలను చూసి ప్రతీ ఒక్క జర్నలిస్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మరి ఈ సమస్యకు పరిష్కారం ఎలా ఉంటుందో, ఎవరి ద్వారా అవుతుందో వేచి చూడాలి.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికీ చేసిన సేవలు
# స్థిర స్థాయిగా నిలుస్తాయి

**- కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**

**కాకినాడ మనసులో మాట డిసెంబర్ 6..** యావత్ భారతదేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన దృఢమైన రాజ్యంగం, ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.శనివారం డా.బీఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంతి డీఎంఈ వీసీ డాక్టర్ బాబ్జి ఏర్పాటు చేసిన జై భీమ్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో కీబోర్డ్ ప్లేయర్ సుందరపల్లి ఫణి కుమార్, యడ్ల కుటుంబరావు, పి.విరబాబు, ప్రసాదరావు, బృందం అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన గీతాలాపన అలరించింది.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి ఉత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. ఆయన చదువుకోవడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితుల నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర అనంతరం దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు పాటుపడిన అంబేద్కర్ జీవిత విధానం, అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకటరావు, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే
# ఆయనకు అర్పించే నిజమైన నివాళి

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం( మనసులోమాట) డిసెంబరు 6:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన ఘననివాళి అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. అంబేద్కర్ 69 వర్ధంతి నేపథ్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఫోటో కు పూల మాలవేసి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బోధనలు భారత ప్రజాస్వామ్యపు పునాదనీ విద్యా హక్కు, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడి జీవితానికి దిశా నిర్దేశమన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవ డమే ఆయనకు అర్పించే నిజ మైన నివాళి అన్నారు. అంబేద్కర్ చేసిన మహత్తర సేవలను స్ఫూర్తిగా తీసు కుని సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, రాజ్యాంగ పరిరక్షణపై అంకితభావంతో పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ గారి బోధనలు భారత ప్రజా స్వామ్యపు పునాది. విద్యా హక్కు, మహిళా సాధికా రత, సామాజిక సమాన త్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడి జీవితానికి దిశా నిర్దేశమన్నారు. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో సమాజంలో కొలవివక్షతను తొలగించి సామాజిక ప్రజాస్వామ్యం సాధించాలని న్యాయం స్వేచ్ఛ సమానత్వం సోదర భావం ఆశయాలు కార్యాచరణలో పెట్టాలని సూచించారనీ వాటిని నేటి యువత స్ఫూర్తి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# హోంగార్డ్స్ పోలీస్ శాఖలో అంతర్భాగం

**- 63 వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ సభలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** హెూంగార్డ్స్ పోలీసు శాఖలో అంతర్భాగమని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ స్పష్టం చేశారు. శనివారం హెూంగార్డ్స్ ఆవిర్భావ 63వ దినోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో హెూమ్ గార్డ్స్ "రైజింగ్ డే" పరేడ్ నకు ఎస్పీ డీ నరసింహ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరేడ్ గ్రౌండ్ కి విచ్చేసిన జిల్లా ఎస్పీకి మహిళా హెూంగార్డ్స్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పరేడ్ కమాండర్ గా ఆర్ఐ (హెూం గార్డ్స్) పీవీ అప్పారావు పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ హెూంగార్డులు నిస్వార్థ సేవలు అందిస్తున్నారని, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు సేవా దృక్పథంతో విధులు నిర్వహిస్తున్నారన్నారని అభినందించారు. పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని, పోలీసు శాఖకు వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తేవాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ విధులలో ఉత్తమ పనితీరు కనబరిచిన బీఎస్ఎస్ ఉపేంద్ర పవన్ (హెచ్జీ-434), పీ వెంకటరమణ (హెచ్జీ-810), వీజీ చౌదరి (హెచ్జీ-353), జీఎస్ఎస్ ప్రకాష్ (హెచ్జీ-932), జీ ప్రవీణ్ కుమార్ (హెచ్జీ-1250), సీహెచ్వీ సుబ్రహ్మణ్యం (హెచ్జీ-357) హెూంగార్డ్స్ కు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఇద్దరు హెూంగార్డులకు, జిల్లా యూనిట్ హెూంగార్డ్స్ ఒక రోజు వేతనాన్ని చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బీఎం మురళి కృష్ణ, అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏవీ సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) చెంచి రెడ్డి, జోనల్ డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా జీవించాలి

**- వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** ప్రపంచంలోని అన్ని దేశాలలో కొనియాడబడుతున్న మహెూన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జీవించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ అంబేద్కర్ అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, ఆయన పోరాట ఫలితంగా నేడు అంటరానితనం సమాజం నుండి క్రమంగా దూరమవుతూ వచ్చిందన్నారు. తన విద్యాభ్యాస సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, నేటి తరం యువతకు అటువంటి ఇబ్బందులు లేకుండా చక్కని వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ వంటి మహనీయుల కృషికి ఫలితాలను నేటి సమాజం అందుకుంటుందన్నారు. స్వేచ్ఛతో ఫలితాలను అందుకుంటున్న వారు బాధ్యతతో అంబేద్కర్ ఆశయా సాధనకు కృషి చేయాలని సూచించారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా భారతదేశానికి ఎనలేని కృషి చేస్తారని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ నినాదంలోని అర్థాలను తెలియజేశారు. విద్య, విజ్ఞానానికి సంబంధించి అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలని చెప్పారు. వివాదాలు, విభేదాల వైపు కాకుండా మంచిని స్వీకరించి, దానిని అనుసరించి జీవించాలన్నారు. వివిధ జాతులు, మతాలు ఉన్న భారత దేశానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిక్సూచిగా నిలిచిందన్నారు. అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవకారుణ్య సంఘం ఆస్తులు
# పరిరక్షించాలి

- దాత ఆశయాలు నెరవేర్చాలి
- శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- రూ.2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేస్తుంది
- వైసీపీ చేసిన తప్పులు సరిచేయాలి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** ప్రతిష్ఠాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతోపాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాథ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్‌గా నియమించిన గౌతమీ జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువులోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీకి సమ న్యాయం పాటిస్తూ పాలక మండలి నియమించినట్లు తెలిపారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం తర్వాత రాజమండ్రి సిటీకే ఎక్కువ కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు సాధించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. జీవకారుణ్య సంఘంలో ఉన్నవారికి ఏమి అవసరమో వాటినే దాతలు అందజేసేలా చూడాలన్నారు. వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఉనికి కోల్పోతున్న వైసీపీ కోటి సంతకాల సేకరణకు కిరాయి మనుషులను తెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతి పక్షంలో ఉన్న సమయంలో తాము చేసే పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తు చేశారు. చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్, వై శ్రీను, క్రీడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరెక్టర్లు జోగి నాయుడు, కందికొండ అనంత్, కే అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, పీ సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు పాల్గొన్నారు.



# 8న యథాతథంగా పీజీఆర్ఎస్

## -జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఈ నెల 8 వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్, డివిజన్, మున్సిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయ స్థాయిల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) -మీ కోసం కార్యక్రమం" యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వేదిక ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతి పత్రాలను ముందుగానే ఆన్ లైన్‌లో %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే అర్జీల స్థితి తెలుసుకోవడానికి పౌరులు 1100 నెంబర్‌కు కాల్ చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి వచ్చే బదులు డివిజన్, మండల స్థాయి అధికారులకు మీ అర్జీలు అందజేయాలని, వాటిపై జిల్లా కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు పరిష్కార నేపథ్యంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పీజీఆర్ఎస్ అర్జీలు స్వీకరణ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సహకారం అందించేందుకు రాత సహాయకుల ఏర్పాటు, రిసెప్షన్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వికలాంగులకు అనుకూల సౌకర్యాలు, తాగునీరు వంటి వసతులు సిద్ధం చేయాలని, సీఎంఓ కార్యాలయానికి నివేదికలు సమయానికి పంపాలని జిల్లా మీ కోసం నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. జిల్లా - మున్సిపల్ - మండల స్థాయి అధికారులు కలెక్టరేట్ నుంచి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ లో తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. అలాగే పౌర సేవలు మరింత మెరుగుపడేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.

# కాకినాడ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా తులసి సాయి అపర్ణ



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6.** భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఈరోజు బీజేపీ మహిళా విభాగం అధ్యక్షురాలు గా తులసి సాయి అపర్ణ నియమించడం హర్షభరితంగా స్వాగతిస్తున్నామని తెలియజేయడం జరిగింది. నారీసశక్తికరణ, సామాజిక న్యాయం, అభివృద్ధిఈ మూడు రంగాల్లో పార్టీ సిద్ధాంతాలను బలంగా ముందుకు తీసుకెళ్లగల సమర్థ నాయకత్వం తులసి సాయి అపర్ణ లో ఉన్నదని మా పూర్తి నమ్మకం. మహిళల హక్కులు, భద్రత, విద్య, ఉపాధి అవకాశాల పెంపు వంటి కీలక అంశాలపై పార్టీ కార్యకలాపాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని భావిస్తున్నాము. మహిళా మోర్చాను మరింత బలోపేతం చేసి, గ్రామీణస్థాయిలోనుండి జాతీయస్థాయికి మహిళల పాల్గొనివలనాన్ని పెంచే దిశగా ఆమె తీసుకునే చర్యలకు మా సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నాము. తులసి అపర్ణ నాయకత్వంలో మహిళా మోర్చా కాకినాడ జిల్లా లొ మరింత శక్తివంతమైన ఉద్యమంగా అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ లక్ష్యాలను సఫలీకృతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని మా విశ్వాసంతో వారిని మహిళా మోర్చా అధ్యక్షురాలు గా నియమించడం జరిగింది సాయి అపర్ణ మాట్లాడుతు నాకు పార్టీ ఇచ్చిన బాధ్యత పై నేను కృతజ్ఞతలు తెలియచేస్తూ పార్టీ బలోపేతానికి మరియు మహిళా విభాగం బలోపేతానికి కృషి చేస్తాను అని అదేవిదంగా నాపై నమ్మకం తో నాకు ఈ బాధ్యతను ఇచ్చినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు కి మరియు రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు నిషిధా రాజ్ ధన్యవాదములు తెలియచేస్తున్నాను

# అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

## విద్యా, ఉద్యోగం కోసం పోరాడుదాం...



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేడ్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ బాయ్స్ హాస్టల్ లో హాస్టల్ వార్డెన్ ప్రసాద్ బాబు ,ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మూర్తి ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు సి.హెచ్ లోవరాజు, ఎమ్.గంగా సూరిబాబు లు అంబేద్కర్ చిత్రం పటానికి శనివారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు ,మూర్తి మాట్లాడుతూ నేటి విద్యార్థులు అంబెడ్కర్ స్ఫూర్తిగా తీసుకుని బాగా చదవాలి అని, చదువు ద్వారా మాత్రమే మన దేశం మనం అభివృద్ధి చెందుతాము అని అన్నారు. అంబెద్కర్ నిరంతరం ఏదో పుస్తకం చదువుతూ సమాజంలో జరిగే దోపిడీ,వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడి, అనేక హక్కులు భారత ప్రజలకు కల్పించారు అన్నారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.గంగా సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు అంబేద్కర్ వలే బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలన్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యని కాషాయకారణ చేయడం కోసం విద్యారంగంలో అసమానతలు తీసుకురావడం కోసం చూస్తున్నాయని. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా తీసేయడం కోసం పాలకవర్గాలు చూస్తున్నాయని విమర్శించారు. అంబేద్కర్ అందరికీ ఉచితంగా చదువు చెప్పాలని, చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని అన్నారు. కానీ నేటి పాలకులు, ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇవ్వడం లేదని. ఎంత చదువుకున్నా ఎంతవరకు చదువిన ఉద్యోగాలు లేకపోవడంతో మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు, పట్టణాల్లో కూలీలుగా నేటి యువకులు తయారవుతున్నారని అన్నారు. కావున అంబేద్కర్ స్ఫూర్తితో అందరికీ విద్య ఉపాధి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. హాస్టల్లో విద్యార్థులకు కనీస మెస్ ఛార్జీలను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని, విద్యార్థులకు కనీసం 3 వేల రూపాయలు మెస్ కాస్మొటిక్ చార్జీలను ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఐ.టి.ఐ లో చదువుతున్న విద్యార్థులకు వారు నేర్చుకున్న విద్యకు సంబంధం లేకుండా ఇంటర్ షిప్ ఇస్తున్నారని, విద్యార్థులకు వాళ్ళకు సంబంధించిన పరిశ్రమలలో మాత్రమే ఇంటర్ షిప్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లోవరాజు,జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, కాకినాడ నగర అధ్యక్షులు వాసు దేవ్, నగర కార్యదర్శి సత్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులను రోడ్లపైకి వదిలితే కఠిన చర్యలు తప్పవు

## రోడ్లపై పశువులుంటే వాహన చోదకులు ప్రమాదానికి గురి అవుతున్నారు - ఇంచార్జ్ కమిషనర్ ఎన్. వి.వి సత్యనారాయణ







**కాకినాడ( మనసులో మాట) డిసెంబర్ 6..** కాకినాడ నగరం వీధుల్లో ఇష్టం సారంగా పశువులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలి వేయడంతో పారిశుధ్య నిర్వహణకు ప్రజలకు వాహనముల చోదకులకు రాకపోకలకు తీవ్ర అవరోధంతో పాటు ప్రమాదాలు జరుగున్నా దృష్ట్యా, పశువుల యాజమానులు తమకు సంబందించిన పశువులను రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకువాలని వివరించిన పట్టించుకోని వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఇన్చార్జ్ కమిషనర్ సత్యనారాయణ శనివారం వెల్లడించారు. దీనివలన వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్లపైకి విచ్చలవిడిగా పశువులను వదులుతున్న యజమానులు పట్టించుకోవడంపై ఈ నిర్ణయం తీసుకున్నామని ఇంచార్జ్.కమీషనర్ ఎన్. వి.వి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ షణ్ముఖ్ సాగిలి ఆదేశాల ప్రకారం కాకినాడ నగర పరిధిలోని పలు వీధులలో రోడ్ల పై పశువులు సంచరించడం వలన ప్రజలకు వాహనదారులకు రాకపోకలకు అంతరాయం కలిగించుచున్నందున మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమము చేపట్టి పలు వీధులలో రోడ్ల పై సంచరిస్తున్న 15 ఆవులను, పశువులను సిబ్బంది ద్వారా గోసాలకు(బందుల దొడ్డి) నకు తరలించుట జరిగిందని చెప్పారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆవులు వలన ఒక వాహనదారుడు ఆసుపత్రి పాలై కాలు విరిగిపోయిందని హాస్పిటల్ తీసుకువెళ్లగా సుమారు రెండు లక్షల రూపాయలు ఆపరేషన్ కి ఖర్చయిందని అన్నారు. ఇప్పటికైనా పశువుల యజమానులు నగరపాలక సంస్థ వారికీ తగిన ఆధారాలను చూపి, అపరాధ రుసుము చెల్లించి, అఫిడవిట్ సమర్పించి పశువులను తీసుకోని మీ స్వంత స్థలములో ఉంచుకోవాలని ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనదన్నారు. నిర్ధేశించిన గడువు లోపల పశువులను తీసుకోని వెళ్ళనిచో నగరపాలక సంస్థ వారు తగు చట్ట పరమైన చర్యలు తీసుకోనబడునని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వి చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎస్ ఎస్ రాంబాబు, ధర్మరాజు, అడపా సత్యనారాయణ, వై దుర్గారావు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని పొడిగించి పోస్టులు పెంచాలి

- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- మెగా గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్స్ లో ఉపాధ్యాయుల అవసరతను గుర్తించండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్



**కాకినాడ మనసులో మాట డిసెంబర్ 6..** రాష్ట్ర ప్రభుత్వం అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని గడువు పెంచి పోస్టులు పెంచాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శనివారం ఉదయం పత్రిక ప్రకటన చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచిన కాలంలో గుర్తించి పోస్టులో నియమించడం మంచి పరిణామం అని, ఒక్కొక్క మండలానికి ఒక్క పోస్టు సరిపోదని, పోస్టులు పెంచాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరాశ మిగలచ్చుకండి అని అంటూ మెగా గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్స్ లో ఉపాధ్యాయుల అవసరతను గుర్తించి పోస్టులు పెంచాలని ఆయన డిమాండ్ చేసారు. డిసెంబర్ 5 తారీకు తో ముగిసిందని గడువు పొడిగించాలని ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. మున్సిపాలిటీలో ప్రభుత్వ, జడ్పీ పి ,ఎంపీపీ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో ఐదు నెలల కాలానికి రాష్ట్ర వ్యాప్తంగా 1146 అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియమకాన్ని ప్రభుత్వం అనుమతిస్తుందని, అందులో స్కూల్ అసిస్టెంట్లుగా 892 పోస్టులు, ఎస్జీటీలు 254 నవంబర్ 2025 నుండి 2026 వరకు ఐదు నెలల కాలంలో తాత్కాలికంగా నియమకాలు చేపట్టిందని, వారికి నెలకి స్కూల్ అసిస్టెంట్లకు 12,500, ఎస్ జి టి లకు 10 వేల రూపాయలు సమగ్ర శిక్ష నిధుల నుండి వారికి జీతాలు చెల్లించబడుతుందని ఆయన అన్నారు. 2025 - 26 టెన్త్ క్లాస్ విద్యార్థులకు అకాడమిక్ ఇయర్ జరుగుతున్న ఇప్పటికీ పాఠాలు చెప్పడంలో కొన్ని సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులు లేరని, నియమించిన పోస్టులలో ఒక్కొక్క మండలానికి ఒక పోస్టు సరిపోదని, కొణిదెల పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం ప్రాధాన్యత వహిస్తున్న ప్రాంతం పిఠాపురం మండలంలో ఒక హిందీ పోస్ట్ కు వ రా ( ్ర త ఎ ం నియమించారని, ఇంకా చాలామంది నిరుద్యోగులు ఉన్నారని, వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మండలాల్లో ఇంకా పోస్టులు పెంచాలని, జనవరిలో డీఎస్సీ ద్వారా నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇన్ స్ట్రక్చర్ల నిమ్మకాన్ని తాత్కాలికంగా కాకుండా వారిని పర్మినెంట్గా తీసుకోవాలని తోకల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

- భారతదేశానికి రాజ్యాంగాన్ని రాయడం ద్వారా ఎనలేని కృషి చేసిన మహనీయుడు...
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 69 వ వర్ధంతి సభ
- న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం దుర్గాప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడలో ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. దుర్గాప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జే. వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు జె సత్తిబాబు, జి ఆదినారాయణమూర్తి, ఆర్ రఘువులు, ఐఎఫ్టియు నాయకులు శ్రీపాదం సత్తిబాబు, కృష్ణ, సతీష్, రాజు, రాము, రామకృష్ణ, పులగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఏం. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞశీలని, ఈ దేశానికి రాజ్యాంగాన్ని రాయడం ద్వారా ఎనలేని కృషి సాగించారని కొనియాడారు. పాలకవర్గ పార్టీలు రాజ్యాంగం ద్వారా అధికారానికి వచ్చి, దానిని అమలు చేయకుండా, బ్రిటిష్ వాడి మాదిరిగా ఈ దేశ ప్రజలను పీడిస్తున్నారని విమర్శించారు. ఈ దేశాన్ని 50 సంవత్సరాల పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, బిజెపి నాయకత్వంలోని నేటి ఎన్డీఏ ప్రభుత్వం గానీ ఈ దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని, నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, అసమాన తలను, దోపిడీ పీడనలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. పెద్దపెట్టకూడదారులకు, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్మికులకు, రైతులకు, దేశ ప్రజలకు వ్యతిరేకమైన విధానాలతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం అమలు కోసం, లౌకిక విలువల కోసం, ప్రజాస్వానికి విలువల కోసం ఈ దేశ ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి జే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ దేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం పనిచేస్తున్న విప్లవకారులను అంత మన్నించాలని ఆపరేషన్ కగారు పేరుతో బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడుతున్నారని, ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడానికి, అటవీ సంపదలను పెట్టుబడుదారులకు కట్టబెట్టడానికి కుట్రలు సాగిస్తున్నారని విమర్శించారు. ఈ దేశంలో దోపిడీ పీడనలో ఉన్నంతకాలం విప్లవ పోరాటాలు ఏదో రూపంలో సాగుతూనే ఉంటాయని హెచ్చరించారు.

# డిసెంబర్ 21 నుండి కాకినాడ లో జెవివి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు


## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు వెల్లడి..

## పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర జెవివి నేతలు



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ 21 నుండి 23 వరకు కాకినాడ జె.ఎన్.టి.యు.కె. యూనివర్సిటీ లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ యుటిఎఫ్ హోం లో జరిగిన మీడియా సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ అంటూ శాస్త్రవిజ్ఞాన ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ఉందన్నారు. ఈ నేపథ్యంలో భావి భారత పౌరులైన విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి కృషి చేస్తోందన్నారు. పాఠశాల, మండల, జిల్లా స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించామన్నారు. డిసెంబర్ 21 నుండి 23 వరకు రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కాకినాడ లో జరుగుతాయని ఆయన తెలిపారు . 200 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, 200 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని లక్ష్మణ్ రావు తెలిపారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సురేష్ మాట్లాడుతూ సైన్స్ ఫలాలు ప్రజలందరికీ అందాలన్నారు. కాకినాడ లో జరిగే సంబరాల్లో ఇస్రో సైంటిస్టులతో పాటు, సిసిఎంబి రిటైర్డ్ సైంటిస్ట్ రాధ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న చెకుముకి సైన్స్ సంబరాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు,కాకినాడ సీపోర్ట్ సిఈఓ ఎం. మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు చేయలేని కృషి కూడా జన విజ్ఞాన వేదిక చేస్తుందన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు జయప్రదం కొరకు మా సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులు, జి. మురళీధర్, జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు డా. ఎన్. సూర్యనారాయణ, ఎం. రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు వి. సత్యనారాయణ రెడ్డి, నగర అధ్యక్షుడు డా. ఆలపాటి శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ప్రముఖ అంబేద్కరిస్ట్ అయితాబత్తుల రామేశ్వరరావు, జె.ఎన్.టి.యు. రిటైర్డ్ ప్రొసెసర్ అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు





పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 7బీ యావత్ భారతి దేశంలోని ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. మార్గశిర శనివారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తొలి తిరుపతి క్షేత్రంలోని శ్రీ శృంగార వల్లభ స్వామి దర్శనాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం ఒక్కరోజే భక్తుల ద్వారా స్వామివారికి 2 లక్షల 22వేల 016 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు పెద్దింటి నారాయణచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పులిహోర ప్రసాదాన్ని, మధ్యాహ్నం సుమారు 3500 మందికి అన్నప్రసాదాన్ని అందించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్మన్ మొయిళ్ళ సంధ్యా కృష్ణమూర్తి, స్థానికులు భక్తులు శ్రీ శృంగార వల్లభ స్వామి సేవలో పాల్గొన్నారు. శ్రీ శృంగార వల్లభ స్వామి దర్శనం సర్వ శుభకరమని అర్చకులు నారాయణచార్యులు తెలిపారు.



## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

**- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకే కృషి చేద్దాం**
**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** స్థానిక ఆనంద్ నగర్ యువజన సంఘం, అంబేడ్కర్ యువజన సంఘం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో కేవలం 10 శాతం ఉన్న అగ్రవర్ణ స్వార్థ ప్రయోజనాల కోసం దేశ సామాజిక రాజకీయ ఆర్థిక సంస్కృతిక పరిస్థితులన్నీ తమ గుప్పెట్లో పెట్టుకుంటున్నారని, అందుకే జనగణలో కుల గణన ప్రభుత్వం త్వరగా చేపట్టాలని డిమాండు చేశారు. పంచాయతీ, కార్పొరేషన్ ఎన్నికల్లో లోపు మా వాటా తేల్చాలని, రిజర్వేషన్ స్థానాలు అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. కుల, మతాల పోరాటాలు కాకుండా సమాజంలో సమానత్వం, ఆత్మ గౌరవం కోసం పోరాడదాం అని, వివక్షత లేని సమ సమాజ స్థాపనకై కృషి చేద్దామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ లక్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ప్రత్యేక నిధులు కేటాయించాలని, కార్పొరేషన్ నిధులతో పట్నాలు, గ్రామాలు అభివృద్ధి చేయాలన్నారు. దళితవాడలో కనీసం స్మశాన వాటికకు స్థలం లేని గ్రామాల్లో స్థలాలు కేటాయించాలన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేస్తామన్న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేసి ఐదు లక్షల రూపాయల లోన్లు తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమలో రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పదోతరగతి, ఇంటర్ పరీక్షలు షెడ్యూల్




**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 6:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా నిర్వహించే పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఆ విద్యాపీఠం డైరెక్టర్ ఆర్.నరసింహారావు విడుదల చేశారు. పరీక్ష ఫీజుల షెడ్యూల్‌ను గత నెలలోనే విడుదల చేయగా, పరీక్ష ఫీజును అపరాధ రుసుం లేకుండా ఈ నెల 10వ తేదీలోగా చెల్లించాలి. ఈ నెల 11, 12 తేదీల్లో సబ్జెక్టుకు రూ.25 అపరాధ రుసుంతో చెల్లించవచ్చు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సబ్జెక్టుకు రూ.50 అపరాధ రుసుంతో చెల్లించడానికి అవకాశముంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి ప్రవేశానికి 4,314 మంది, ఇంటర్‌లో చేరేందుకు 12,220 మంది అడ్మిషన్ ఫీజు చెల్లించారు.
వీరంతా పరీక్ష ఫీజును చెల్లించాలి. రెగ్యులర్ పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో పాటు ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా అదే సమయంలో పరీక్షలు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు మార్చి 16 నుంచి 28 వరకూ, ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ పరీక్షలు మార్చి 2 నుంచి 13వ తేదీ వరకు జరుపుతారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉంటాయి.

### ముమ్మిడివరంలో ఎక్కడ పడితే అక్కడే

# అనధికార లేఅవుట్‌లు

**రియల్ ఎస్టేట్ దందా.. పట్టించుకోని అధికారులు**





**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 6:** అమాయకులను బురిడీ కొట్టిస్తూ రియల్ ఎస్టేట్ దందా సాగిస్తున్న వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వెంచర్లను ఏర్పాటు చేసిన వ్యాపారులు ప్లాట్లను విక్రయిస్తూ లాభాలను అర్జిస్తున్న వ్యాపారులు. అక్రమ లే అవుట్ లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు సంపాదిస్తుంటే నిబంధనలు తెలియకుండా వాటిని కొనుగోలు చేసే వాళ్ళకి మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. డా. బీ. ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జిల్లాలో 216 జాతీయ రహదారిని ఆనుకుని పెద్ద ఎత్తున అక్రమ లే అవుట్ లు వెలుస్తున్నా అధికారులు నోరు మెదపడం లేదు. పంట బోదెలు, మురుగు కాలువలు, సైతం లే అవుట్ లలో కలిపేసి ప్లాట్లు గా విక్రయించడానికి సిద్ధం చేస్తున్నారు. ఇవేమి తెలియని వినియోగదారులు ఈ ప్లాట్లు ను కొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు.
ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు, అక్రమ లే అవుట్ లు ఉన్నాయి. వీటిని క్రమబద్ధికరణ చేసుకోవాలని అధికారులు ప్రచారం చేస్తున్నారు. కానీ కొత్తగా లే అవుట్ లు వేసే వాళ్ళని పర్మిషన్ తీసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలి.నగర పంచాయతీ పరిధిలో పల్లిపాలెం లో అనుమతులు లేకుండా లే అవుట్ లో ఏ విధమైన అనుమతులు తీసుకోకుండా గ్రావెల్ తో కప్పేస్తున్నారు. అలానే ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి గ్రామం లో సత్తెమ్మ ఆలయం సమీపంలో పల్లంకుర్రు ప్రధాన రహదారి చెంతనే లే అవుట్ వేస్తున్నా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదు.

**ఎల్.ఆర్.ఎస్ కు 30 శాతం మాత్రమే దరఖాస్తులు :**
అమలాపురం అర్బన్ డెవోలప్మెంట్ (అముడా ) పరిధిలో గుర్తించిన అక్రమ లే అవుట్ లలో 30 శాతం ప్లాట్లు కు మాత్రమే క్రమబద్ధికరణకు దరఖాస్తులు వచ్చాయి. సుమారు 3 వేలకి పైగా ప్లాట్లు ఉంటే ఉంటే ఇప్పటివరకూ 615 దరఖాస్తులు వొచ్చాయని సమాచారం. వీటిలో 10 ప్లాట్లు కు నిబంధనలం అనుగుణంగా క్రమబద్దీకరించారు.

**చోద్యం చూస్తున్న అధికారులు :**
అక్రమంగా వెలిచిన లే అవుట్ లలో స్థలాలు కొనుగోలు చేస్తే తీవ్ర ఇబ్బందులు పడతారనే విషయం పై ఎటువంటి అవగాహన కల్పించటం లేదు అధికారులు. నిబంధనలు ఏమి తెలియని వారు ప్లాట్లు కొనుగోలు చేసి భవిష్యత్తు లో ఇదే అధికారులచే ఇబ్బందులు పడతారు. కాబట్టి అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## అంబేద్కర్ ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవాలి




**రామచంద్రపురం (మనసులో మాట) డిశంబరు06 ..** శ్రమజీవులు అందరూ అంబేద్కర్ పోరాట చరిత్ర, ఆయన ప్రతిపాదించిన ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని ఎఐటియుసి నాయకులు కెవిఆర్ కే రాజు, ఉండవల్లి గోపాలరావు, సిపిఐ నాయకులు పెద్దిరెడ్డి రాము తదితరులు అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత భారత కమ్యూనిస్టు పార్టీ, ఎఐటియుసి, ప్రజానాట్యమండలి కార్యకర్తలు కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనంగా వెళ్లి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాలం కంటే ప్రమాదకరమైన పెట్టుబడిదారీ శక్తులు చేతుల్లో శ్రమజీవులు బానిసలుగా మారే పరిస్థితిలున్నాయన్నారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 40 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకి, ఉద్యోగులకి గల హక్కులను నేడు ఉన్న ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు కలిసి నాశనం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ కోరుకున్నట్లుగా భారతీయ సమాజంలో ఆత్మగౌరవంతో సమాన హక్కులతో ప్రతి మనిషి జీవించేలా పరిస్థితులు ఉండాలని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ఉపయోగపడాలన్నారు. పెట్టుబడిదారులకు లాభాలు సమకూర్చే విధంగా నేటి ప్రభుత్వాలు ఈజీ డూయింగ్ బిజినెస్ పేరుతో కారు చౌకగా భూములు, ఖనిజ సంపద, నీరు, విద్యుత్తు రవాణా సౌకర్యాలు వంటి దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న దోపిడి,దుర్మార్గ పరిస్థితులను పై పోరాటాలు చేస్తూ మన దేశ ప్రజాస్వామ్య విధానాల్ని, రాజ్యాంగాకులను కాపాడటమే అంబేద్కర్ మహాశయుడికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఎస్ శారదా దేవి, జి కృష్ణ, జి శ్రీను, గోవిందు, బి తారకేశ్వరరావు, వై నాగమణి, ఆర్ సత్తిబాబు కే చంద్ర రావు మహమ్మద్ గౌస్ పట్టణ ట్రేడ్ యూనియన్ యూనియన్ నాయకులు బండి సత్యనారాయణ, పిఎస్ నారాయణ,ఏ మాచర్లరావ్, సి అనిల్, అప్పారావు, ముత్యాల సుజాత, వి సత్యనారాయణ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**- ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు**



**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 6..** సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఇచ్చిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పలివల రవి అనంత కుమార్, అంబటి చిన్న పేర్కొన్నారు.
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నందు ఘాటీ సెంటర్, బ్యాంక్ పేట, రాగంపేట, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఇంద్ర పాలెం సెంటర్ లనందు అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సమానత్వం కోసం పోరాడిన యుగ పురుషుడని రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, కుల వివక్షతను తొలగించి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఆశయాలు కార్యాచరణ సాధనకు కృషి చేశారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువత స్ఫూర్తి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు సత్యనారాయణ, పెదపూడి కుమార్, తుమ్మల రమేష్, బుంగా నాగరాజు, కటౌట్ శ్రీను, పాలిక నాని, బత్తిన ఉమా, పొంగా బుజ్జి, సంఘాని నాగూర్, కర్నేడి వరప్రసాద్, కోలా ఎల్లారావు, కంది కృప, పెదపూడి ప్రసాద్, శ్రీనివాస్ చౌదరి, డోకుబుర్ర రాజు, రెడ్డనం సత్తిబాబు పాల్గొన్నారు.

## జిజిహెచ్ కు కార్డియాలజిస్ట్ నియామకానికి కృషి

**- పలువురు రోగులను పరామర్శించిన మంత్రి సుభాష్**



**కాకినాడ (మనసులో మాట), డిసెంబర్ 6:** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి హృదయ రోగ వైద్యుల నియమకానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఆయన పర్యటించి పలు వార్డులు సందర్శించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ, జనరల్ సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న పలువురిని మంత్రి పరామర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లావణ్య కుమారిను వైద్యులు, ఆసుపత్రి నిర్వహణ విషయమై అడిగి తెలుసుకున్నారు. జిజిహెచ్ లో వైద్య సిబ్బంది కొరత ఉందని, ముఖ్యంగా గుండె వైద్య నిపుణులు నియామకం లేక రోగులు ఇబ్బంది పడుతున్నట్లు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన వైద్యురాలు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసి వెళ్లడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గుండె అత్యవసర వైద్యం దృష్ట్యా వైద్యుల నియామకానికి చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి సుభాష్ స్పందిస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా కార్డియాలజిస్ట్ నియామకానికి కృషి చేస్తానన్నారు. ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, ఆసుపత్రి పరిపాలనాధికారి ఎం శ్రీధర్, సి ఎస్ ఆర్ ఎం ఓ కోమలి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, వి. మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి కార్డియాలజీ ఐసీయూలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కుటుంబ సభ్యులను, సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్న పి గన్నవరంకు చెందిన జర్నలిస్ట్ విత్తనాల నాగ కిషోర్ లను మంత్రి సుభాష్ పరామర్శించారు.



### అంబేడ్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా

## ప్రజా సంఘాల ఘన నివాళి

**మతసామరస్యం వర్ధిల్లాలంటూ ర్యాలీ**

**కాకినాడ మనసులో మాట డిసెంబర్ 6..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు లు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, స్వాతంత్ర్యాన్ని అమలుపరచుకుంటేనే మనం సాధించుకున్న రాజకీయ స్వాతంత్ర్యం కూడా నిలబడుతుందని తెలిపారని గమనించాలన్నారు. లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే ప్రస్తుత దేశ పరిస్థితుల్లో అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని పేర్కొన్నారు. మతసామరస్యాన్ని కాపాడుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత కోసం భారతీయులంతా నిలబడాలని అంబేద్కర్ సాక్షిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 1992 లో ఇదే రోజున బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిందన్నారు. అటువంటి చీకటి రోజులు రాకుండా దేశ ప్రజలంతా సోదరభావంతో నడుచుకోవాలని కోరుతున్నామన్నారు. ఏమతమైన, ఏ కులమైన మనమంతా భారతీయులమే అనే గొప్ప స్ఫూర్తిని స్వాతంత్ర్య పోరాట కొనసాగింపుగా భారత రాజ్యాంగం కలిగిస్తుందన్నారు. ఆ విధమైన స్ఫూర్తితో నేటితరం సాగాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయ న్నారు. ర్యాలీ లో అంబేద్కర్ కి జోహార్లు అర్పిస్తూ, మతసామరస్యం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సత్తిరాజు తో పాటు జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ గా ఉన్న మహిళలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ లతో పాటు నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం. హరనాథ్, సిహెచ్. విజయ్ కుమార్, ఎస్. వాసు, వివిఎస్ కుమార్, డి. శారద, భాగ్యలక్ష్మి, ధర్మ, భాస్కరరావు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభినవ శబరిమల

**- అనపర్తి అయ్యప్ప స్వామి**

**ఏకాదశి వార్షిక ఉత్సవాలు ప్రారంభం**



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 5:** అనపర్తి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఏకాదశి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 4వ తేదీ ఉదయం గణపతి ఆరాధనతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తదుపరి సాయంత్రం శ్రీ ధ్వజారోహణం తో శ్రీ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 8వ తారీకు దాకా జరిగే ఈ కార్యక్రమాన్ని కేరళ శబరిమలై ఆలయ పూర్వపు కీలు శాంతి అనపర్తి ఆలయ ప్రధాన తంత్రి కృష్ణనంబూద్రి నేతృత్వంలో ఉత్సవాల జరుగును. ప్రతిరోజూ ఉదయాస్తమాన పూజలు, నిర్మాణ్య దర్శనం, అష్ట ద్రవ్య హెూమం, ఉష పూజ, ఆతాళ పూజ శ్రీ భూతభలి, నవకలశ పూజలు విశిష్టంగా నిర్వహించబడతాయి. నాలుగో తారీఖు తంత్రి కృష్ణనంబుదిరి ఆధ్వర్యంలో సాయంత్రం ఏడు గంటలకు మేలు శాంతి, ధనుంజయ శర్మ నేతృత్వంలో ధ్వజరోహణ తో కార్యక్రమాలు ప్రారంభించారు. ఐదో తారీకు మధ్యాహ్నం 11 గంటలకు నవ కలశ పూజ మరియు కలబాభిషేకం జరుగుతున్నవి, 7 డిసెంబర్ సాయంత్రం సహస్ర కలశం లో భాగంగా ప్రసవ్య శుద్ధి కలశార్చన 1008 కలశాలతో తాంత్రిక విధానంలో, మంత్రజల నిపాతం విశేషంగా జరుగును. అదే రోజు పురపాడు-పల్లివేట ఉత్సవం సాయంత్రం జరుగును. 8 డిసెంబర్ ఉదయం 8 గంటల నుండి కలభ సహిత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం స్వామి వారికి ఆరాట్టు ధ్వజావరోహణం పడిపూజ మరియు హరిహరాసనం తో ఈ సంవత్సరపు తిరు ఉత్సవాలు సమాప్తమగును. అని ఆలయ ట్రస్టీ తేతలి తిరునాద్ రెడ్డి , సబ్బిళ్ళ సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

### అంబేద్కర్ ఆశయాల సాధనకు

## కృషి చేయాలి - ముక్తేశ్వరరావు



పెదపూడి (మనసులో మాట) డిసెంబర్ 7బీ బడుగు బలహీన వర్గాలు దళిత సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కిందని, ఆయన ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత అద్దంకి ముక్తేశ్వరరావు కోరారు. పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో శనివారం భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సభలో పాల్గొని ప్రసంగించారు. అనపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మండలంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. కుల వ్యవస్థ నిర్మూలనకు అంబేద్కర్ ఎనలేని కృషి చేసినట్లు సాంబత్తులచంటి వివరించారు. ముందుగా నాయకులంతా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెదపూడి వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్న బాబు, పెదపూడి ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్, బీసీ సెల్ కార్యదర్శి వాసంశెట్టి మాధవ్, ఎస్సీ సెల్ కార్యదర్శి సుందరపల్లి, తెమ్మన బోయిన గోవిందరాజులు జుత్తుక వరప్రసాద్ చిట్టూరి సత్తిబాబు ముప్పిడి సత్యనారాయణ విప్పర్తి సుధాకర్ కనికేళ్ళ సురేష్, వందే వెంకటేష్,నర్ల శ్రీనివాస్, నీలం సత్తిబాబు, ఇల్లే సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కోటి సంతకాల సేకరణ
# త్వరగా పూర్తి చేయండి
### వైసీపీ ప్రతినిధులతో జూమ్ మీటింగ్ నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు వేణు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** రచ్చబండ, కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాల నిర్వహణపై శనివారం రాజమండ్రి రూరల్ బొమ్మూరు పార్టీ కార్యాలయం నుంచి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణు గోపాల కృష్ణ, జిల్లా పరిశీలకుడు తిప్పల గురుమూర్తి అధ్యక్షతన గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడు నియోజకవర్గల కో-ఆర్డినేటర్లు, ముఖ్య నేతలు, జిల్లా పార్టీ కార్యవర్గం మొత్తం అందరూ హాజరయ్యారు. తొలుత వేణు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రజలకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం త్వరగతిన పూర్తిచేసి ఈ నెల 10న జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ నెల 13న జిల్లాలోని ముఖ్య నాయకులతో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపడం జరుగుతుందని ఈ సమావేశంలో చెల్లుబోయిన తెలియజేశారు.

## పలువురికి పాటంశెట్టి పరామర్శ



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 6..** కిర్లంపూడి మండలంలోని బూరుగుపూడి గ్రామంలో పలు కుటుంబాలను పాటంశెట్టి సూర్యచంద్ర పరామర్శించారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో తుంపాల చంటమ్మ స్వర్గస్తులు అవ్వడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆపద సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన ప్రగరడ్ల వీరబాబు స్వర్గస్తులు అవ్వడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలియజేసిన పాటంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర మరియు వారి మిత్రబృందం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగింపు
### అంబేద్కర్ వర్ధంతి ఘన నివాళి



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 5:** డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ చిరస్మరణీయులని, ఆయన ఆశయాలు కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు నల్ల చిన్నారావు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో కెనాల్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా దళిత నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రం ఆలమహానాడు అధ్యక్షులు చిన్న రావు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత, మహాన్యాయవాది, సామాజిక సంస్కర్త అని కొనియాడారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా స్మరించుకుంటామని అన్నారు. సమాజంలోని అణిగిపోయిన వర్గాల హక్కుల కోసం పోరాడి, సమానత్వం- న్యాయం - స్వేచ్ఛ వంటి విలువలను రాజ్యాంగంలో ప్రతిష్టించిన ప్రముఖ ప్రజ్ఞాశీలి, మహనీయుడిని అన్నారు. టిడిపి నాయకులు దళిత నేత నూతిక బాబురావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా నడుచు కుంటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు గారా తాతారావు, నందికోళ్ల సందీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### పిజిఆర్ యస్ అర్జీలు పరిష్కారంలో
# నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు





**ఏలూరు, డిసెంబరు 06(మనసులో మాట)** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం పిజిఆర్ యస్ అర్జీలు, 22ఏ కేసులు, అడంగల్లు, ఇంటి స్థలాలు, రీ సర్వే, ఐవిఆర్ యస్ (రెవెన్యూ యస్ యస్ యల్ ఆర్ ఫ్లైన్ సర్వే, సిసిఆర్ సి పాసుబుక్కు సర్వే), ఆక్రమణలు క్రమబద్ధీకరణ జి.ఓ.నెం. 30 ఆక్రమణలు (వాచ్ డాగ్), యంయస్ యంఇ పార్కులు, లోకాయుక్త, కోర్టు కేసులు (ధిక్కార కేసులు మాత్రమే), సిసిఆర్ సి కార్డులు మొత్తం 12 అంశాలుపై మండలాలు వారీగా సమీక్షించి, ప్రగతిలో వెనుకబడ్డ మండలాలు తహశీల్దార్లుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో లక్ష్యాలు పూర్తి చెయ్యకపోతే సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరించారు.

ఈ సందర్భంగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ యస్ అర్జీలు పరిష్కారంలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని, ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను అధికార్లు మనస్సు పెట్టి పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రజలు నుండి అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు అధ్యయనం చేసి ఫిర్యాదు ధారులు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్ యస్ అర్జీలు పరిష్కారంపై ఐ.వి.ఆర్. ఎస్ కాల్స్ ద్వారా ఫిర్యాదుదారులు నుండి సేకరించిన స్పందనపై ఫిర్యాదుదారులు సంతృప్తి స్థాయి చాలా తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. కొంతమంది ప్రజా ఫిర్యాదులు పరిష్కారంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులు పరిష్కారంపై పురోగతి లేకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, జాయింటు ఎల్పిఎం, మ్యుటేషన్ సంబంధించిన పెండింగు కేసులను విచారణ చేసి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీ సర్వేలో భాగంగా ఇళ్ల స్థలాలు, పంట పొలాలు సరిహద్దు కొలతల నిర్ధారణలో హెచ్చుతగ్గులపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి ఇటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అంశాల ప్రగతిపై కూడా ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, ఆర్డీవోలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, సర్వే ఏడి అన్సారీ, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి.నాంచారయ్య, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

### సముద్ర తీర ప్రాంతాల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా
# అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
### - జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** సముద్ర తీరలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీరభద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధికారులకు సూచించారు.

కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారి , ఏపీ మెరైన్ సెక్యూరిటీ పోలీస్ అడిషనల్ ఎస్పీ మధుసూదనరావు, మత్స్య, ఇండియన్ కోస్ట్ గార్డ్, కాకినాడ పోర్టు, నేవీ తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సముద్ర తీర భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సముద్ర తీర ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. పండుగల సందర్భాల్లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు సముద్ర తీరానికి వస్తున్నారని, అదేవిధంగా మత్స్యకారులు వేట సందర్భాల్లో ఎటువంటి మరణాలు సంభవించకుండా తీర భద్రత సిబ్బంది ఇతర శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం పెట్రోలింగ్ చేయాలన్నారు. సముద్ర స్నానాల సమయంలో ప్రజలు సముద్రం లోపలికి ఎక్కువగా వెళ్లకుండా భద్రతా సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. మత్స్యకారులు వేట సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ మార్పులపై మత్స్యకార ప్రాంతాల్లో అధికారుల బృందం నిరంతరంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. అదేవిధంగా గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్ లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కాకినాడ ఎన్టీఆర్ బీచ్, సూర్యారావుపేట, ఉప్పాడ బీచ్ ల వద్ద మరింత సమర్ధవంతంగా భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ అడిషనల్ ఎస్పీ మధుసూదన్ రావు, ఇంటెలిజెన్స్ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్, వాకలపూడి మెరైన్ సీఐ టి. రామ్మోహన్ రెడ్డి, వాడలరేవు సిఐ ఎం వి ఎస్ ఎన్ మూర్తి, ఫోర్త్ సిఐ పి .సునీల్ కుమార్, ఫోర్త్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, కోస్ట్ గార్డ్ నుండి దేవకరన్, నావి నుండి రాకేష్, కస్టమ్స్ నుండి ధనుంజయ్ , మత్స్య శాఖ అధికారులు, ఇతర మెరైన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం
# సామాన్యుడు చేతిలో బ్రహ్మాస్త్రం




**ఏలూరు, డిసెంబరు 06(మనసులో మాట)** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం సమాచార హక్కుచట్టం- 20 సంవత్సరాలు వేడుకలు జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం- 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అయ్యిందని, ఈ రోజు ఘనంగా వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని ప్రోత్సహించ డానికి, పౌరులకు సమాచార సాధికారతను అందించడానికి ఉద్దేశించిన కార్యక్రమం అని తెలిపారు. ఈ చట్టం అవినీతిని అరికట్టడానికి ఒక ముఖ్యమైన ఆయుధమని, అధికారులు సకాలంలో సమాచారం అందించడం ద్వారా ఈ వేడుకలు చట్టం యొక్క ప్రాముఖ్యతకు సార్థకత ఉంటుందని నొక్కి చెప్పారు. పనితీరులో పారదర్శకత, జవాబు దారీతనాన్ని పెంచడం, మరియు సమాచారాన్ని పొందే హక్కును పౌరులకు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ద్వారా ఎంతోమంది ప్రయోజనం పొందుతున్నారని, ఇది సుపరిపాలనకు కీలకమని తెలిపారు. మారుమూల గ్రామాల్లో మరింత ఆర్టిఐ చట్టంపై ప్రజలకు అవగాహన, చైతన్యం పరిచే భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అధికార్లు నిర్ణీత సమయంలో సమాచారం యివ్వాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే పరిస్థితి సీరియస్ అవుతుందని, సమాచార హక్కుచట్టం (ఆర్ టిఐ)పై ప్రతి అధికారి అప్రమత్తంగా దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌరసమాచార అధికారి ఉంటారన్నారని, ధరఖాస్తు దారుడు ధరఖాస్తు రుసుముగా 10 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. దారిద్యరేఖకు దిగువ కలిగిన వ్యక్తులు తమ రేషన్ కార్డును నకలును ధరఖాస్తుకు జతచేస్తే దరఖాస్తు రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ధరఖాస్తుదారుడు కోరిన సమాచారం అందించేందుకు ధరఖాస్తుదారుడు సమాచార రుసుము మాత్రం తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటున్నదన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 6..** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కపిలేశ్వరపురం మండలం లో అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిఆధ్వర్యంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద అంబేద్కర్ వర్ధంతి సభలు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ%శీ% గర్వించదగ్గ మహా మేధావి అంబేద్కర్ అని అయన భారత దేశానికి అందించిన అంబేద్కర్ సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సిద్ధాంతాలుట్కన సమాన హక్కులు, విద్య, సామాజిక న్యాయం సాధన దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు,దళిత సంఘు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ సహస్ర విద్యానికేతన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 తేదీన నవోదయ మోడల్ పరీక్ష

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 6..** శ్రీ సహస్ర విద్యానికేతన్ ఆధ్వర్యంలో నవోదయ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు డిసెంబర్ 10న తమ పాఠశాలలో ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కె మణికంఠ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సహస్ర విద్యానికేతన్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కె మణికంఠ కుమార్ మాట్లాడుతూ జగ్గంపేట పరిసర ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట పరిసర ప్రాంతాలలో నవోదయ కోచింగ్ ఇస్తూ ప్రతి సంవత్సరం ర్యాంక్ సాధించడమే కాకుండా పరిసర ప్రాంతాలలో నమోదయ ఎగ్జామ్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోడల్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈ మోడల్ నవోదయ పరీక్ష డిసెంబర్ 10న నిర్వహించడం జరుగుతుందని కావున ఆసక్తిగా ఉన్నవారు మాకు మీ పేర్లుఈనెంబర్లకు 8018040190, 9347703254 తెలియజేయవలసిందిగా కోరుచున్నామని, ఈ ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థినీ విద్యార్థులకు తమ పాఠశాల నుండి ఫ్రీ ట్రాన్స్పోర్ట్ ఎలాంటి పరీక్ష రుసుము లేకుండా ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీ గౌరీ శంకర్ మహొత్సవాల్లో పాల్గొని దర్శించుకున్న
## ఎంఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 6..** ఏలేశ్వరం పట్టణం లో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ గౌరీ శంకర్ మహొత్సవాల్లో ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ వై సి పి నాయకుడు ముదునూరి కృష్ణం రాజు శనివారం పాల్గొని దైవ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముదునూరి ఆలయ కమిటీ కి 15 వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు,వై సి పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాతకు
# ఘన నివాళులు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 6:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వాడవాడ లో అత్యంత ఘనంగా నిర్వహించారు. అమలాపురం నల్లవంతెన వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు .అలాగే పి గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పి గన్నవరం మామిడికుదురు, అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి దశ దిశను నిర్దేశించిన మహానుభావుడు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల వారు ఇబ్బందులు పడకూడదనే మహాత్భావంతో ఆయన తన విద్యను ఆయుధంగా మార్చుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో గల ఏడు నియోజకవర్గాల్లో వాడవాడిలా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని పార్టీల నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు.

## దత్తత ఫైనల్ ఆర్డర్ కాపీని అందజేసిన కలెక్టర్



**ఏలూరు, డిసెంబర్, 6(మనసులో మాట)..** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలోని మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా నిర్వహిస్తున్న దత్తత కార్యక్రమంలో రెండు నెలల క్రితం ఫ్రీ అడాప్షన్ పోస్టర్ కేర్ ఇచ్చిన రామ్ చరణ్ అనే 8నెలల బాబుని తెలంగాణా రాష్ట్రం మహబూబ్ నగర్ కు చెందిన దంపతులకు తుది దత్తత ఆర్డర్ ను స్థానిక కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం అందించారు. బాబుని వారు చూసుకునే విధానము, పోషణ అవసరాలను తీర్చే విధానము ఫాలోఅప్ మొదలగు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట బాబుతో వారికున్న అనుబంధాన్ని గుర్తించి దత్తత తల్లిదండ్రులకు సొంత తల్లిదండ్రులుగా గుర్తిస్తూ రామ్ చరణ్ అనే బాబుకి అద్విత్ అని నామకరణం చేసి ఫైనల్ అడాప్షన్ ఆర్డర్ ను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వీ సదరు దంపతులకు అందజేశారు.



# అందరికీ ఆరాధ్యుడు అంబేద్కర్

**- డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆధ్యుడని, నిత్య స్మరణీయుడని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శనివారం భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వివిధ దేశాల రాజ్యాంగాలను చదివి ఆకళింపు చేసుకుని మన భారత దేశానికి వివిధ మతాల, కులాల, వర్గాల ప్రజలకు తగ్గట్టుగా రాజ్యాంగాన్ని రచించారన్నారు. భారత దేశ రాజ్యాంగం లిఖితపూర్వక రాజ్యాంగమని అన్నారు. అన్ని మతాల కులాల వర్గాల వారు అంబేద్కర్ ని గుర్తు పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఎందుకంటే రాజ్యాంగం రాసుకుని పాటిస్తూ ఇన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్య బద్ధంగా పాలించుకుంటూ ఉన్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనేనని అన్నారు. నాగార్జున సాగర్ వెళ్లిన సందర్భంగా అక్కడ నాగార్జున సాగర్ డ్యామిని పరిశీలించి పోలవరం డ్యామ్ కి నాగార్జున సాగర్ డ్యాంకి ఉన్న తేడాలను పరిశీలించినట్టు టీకే విశ్వేశ్వరరెడ్డి తెలిపారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు: జేసీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోళ్ళు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 35,391 మంది రైతుల నుంచి 2,63,423.160 మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం విలువ రూ.601.79 కోట్లు కాగా ఇందులో రూ.540.08 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.61.71 కోట్లు జమ చేయనున్నట్లు వివరించారు. మొత్తం 212 ఆర్ఎస్కేలు ఉండగా, అందులో 208 కేంద్రాలు ప్రారంభించామన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కొరకు 49,138 ఎఫ్టీవోలు సృష్టించగా, 43,681 ఎఫ్టీఓల ద్వారా రైతులకు చెల్లింపులు పూర్తయ్యాయని, ఇంకా 5,457 ఎఫ్టీఓలు చెల్లింపులకు సంబంధించి చర్యలు పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు.

**జిల్లాలో జోరందుకున్న వరి కొనుగోలు..**

జిల్లాలో మండలాల వారీగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు వివరాలు ఇలా ఉన్నాయి. నిడదవోలు మండలంలో 5,347 మంది రైతుల నుంచి 37,208.840 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 7,522 ఎఫ్టీవోలలో 7,070 చెల్లింపులు జరుగగా రూ.84.97 కోట్లలో రూ.80.45 కోట్లు చెల్లించారు. కొవ్వూరు లో 2,524 మంది రైతుల నుంచి 23,985.080 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 3,646 ఎఫ్టీవోలలో 3,316 చెల్లింపులు పూర్తవగా మొత్తం విలువ రూ.56.39 కోట్లు, చెల్లింపులు రూ.52.26 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 2,931 మంది రైతుల నుంచి 23,136.440 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 4,553 ఎఫ్టీవోలలో 3,846 చెల్లింపులు జరిపారు. మొత్తం విలువ రూ.53.02 కోట్లు, చెల్లింపులు రూ.45.74 కోట్లు. బిక్కవోలు మండలంలో 4,484 మంది రైతులు 20,163.560 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 5,615 ఎఫ్టీవోలలో 4,988 చెల్లింపులు జరిగాయి. వరి విలువ రూ.44.63 కోట్లు, చెల్లింపు రూ.40.17 కోట్లు. తాళ్లపూడిలో 1,496 మంది రైతుల నుంచి 17,521.880 మెట్రిక్ టన్నులు తీసుకుని, 2,610 ఎఫ్టీవోలలో 2,318కి చెల్లింపులు పూర్తి చేశారు. మొత్తం విలువ రూ.40.37 కోట్లు, చెల్లింపులు రూ.36.10 కోట్లు. చాగల్లు మండలంలో 2,445 మంది రైతులు 17,153.800 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 3,576 ఎఫ్టీవోలలో 3,354 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.39.23 కోట్లు, అందులో రూ.37.07 కోట్లు చెల్లించారు. అనపర్తిలో 4,115 మంది రైతుల నుంచి 15,041.080 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 5,110 ఎఫ్టీవోలలో 4,433 చెల్లింపులు జరిగాయి. విలువ రూ.32.09 కోట్లు, చెల్లింపులు రూ.28.53 కోట్లు. దేవరపల్లిలో 1,097 మంది రైతుల నుంచి 14,752.760 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 1,621 ఎఫ్టీవోలలో 1,366 చెల్లింపులు చేశారు. వరి విలువ రూ.35.05 కోట్లు, చెల్లింపులు రూ.30.42 కోట్లు. సీతానగరం మండలంలో 1,651 మంది నుంచి 13,669.640 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 2,321 ఎఫ్టీవోలలో 1,979 చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తం విలువ రూ.31.21 కోట్లు, చెల్లింపులు రూ.26.55 కోట్లు. రాజానగరం మండలంలో 1,589 మంది రైతులు 12,859.280 మెట్రిక్ టన్నులు విక్రయించగా 2,093 ఎఫ్టీవోలలో 1,953 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.29.49 కోట్లు, చెల్లింపులు రూ.27.20 కోట్లు. పెరవలిలో 1,728 మంది రైతులు 12,728.160 మెట్రిక్ టన్నులు అమ్మగా 2,587 ఎఫ్టీవోలలో 2,243 చెల్లింపులు పూర్తయ్యాయి. రూ.28.92 కోట్లలో రూ.25.82 కోట్లు చెల్లించారు. నల్లజర్ల మండలంలో 1,217 మంది రైతుల నుంచి 12,440.240 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 1,600 ఎఫ్టీవోలలో 1,526కి చెల్లింపులు జరిగాయి. మొత్తం విలువ రూ.28.81 కోట్లు, చెల్లింపులు రూ.27.42 కోట్లు. కడియం మండలంలో 1,470 మంది రైతులు 10,832.680 మెట్రిక్ టన్నులు విక్రయించగా, 2,091 ఎఫ్టీవోలలో 1,986 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.25.09 కోట్లు, చెల్లింపులు రూ.24.07 కోట్లు. గోపాలపురం మండలంలో 986 మంది నుంచి 10,052.400 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,141 ఎఫ్టీవోల ద్వారా రూ.19.91 కోట్లు చెల్లించారు. వరి విలువ రూ.23.13 కోట్లు. గోకవరం మండలంలో 929 మంది నుంచి 9,115.000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,104 ఎఫ్టీవోలలో 837 చెల్లింపులు పూర్తయ్యాయి. మొత్తం విలువ రూ.20.80 కోట్లు, చెల్లింపులు రూ.16.09 కోట్లు. కోరుకొండలో 731 మంది రైతుల నుంచి 7,064.120 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 884 ఎఫ్టీవోలలో 603 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.15.51 కోట్లు కాగా రూ.10.86 కోట్లు చెల్లించారు. రంగంపేట మండలంలో 469 మంది నుంచి 4,401.520 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 590 ఎఫ్టీవోలలో 487 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.10.14 కోట్లు, చెల్లింపులు రూ.8.55 కోట్లు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 182 మంది రైతుల నుంచి 1,296.680 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 243 ఎఫ్టీవోలలో 235 చెల్లింపులు పూర్తయ్యాయి. వరి విలువ రూ.2.94 కోట్లు కాగా, రూ.2.87 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.



# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎమ్ఎస్ఎన్ క్యాంపస్
# అంబేద్కర్ వర్ధంతి


**కాకినాడ (మనసులో మాట) డిసెంబరు 6..** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎమ్ ఎస్ ఎన్ క్యాంపస్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ యూనిట్%-%2 పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమం ప్రారంభంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్%-%2 ఆఫీసర్ డా. కె. హరి బాబు క్యాంపస్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదనంతరం విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎం. పోచయ్య ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ రూపకర్త అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం, సేవలు మరియు ఆయన చూపిన మార్గదర్శక సూత్రాల ప్రాధాన్యతను వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం అనే విలువలు ఆయన అందించిన రాజ్యాంగం ద్వారా ప్రతి భారత పౌరుడికి లభించాయని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి, సమాజాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎమ్ఎస్ఎన్ క్యాంపస్‌లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ స్వాతంత్ర్యానికి ముందు ఉన్న అసమానతలు, వివక్ష, విద్యా లోపాలను వివరించారు. స్వాతంత్ర్యం తరువాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను ప్రతి పౌరుడికి అందించిందని చెప్పారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అనుసరిస్తేనే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన ప్రేరణాత్మకంగా సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి. శ్రీనివాసరావు, డా. గోపీ, డా. ఎల్. మధు కుమార్, డా. కె. హరిక, డా. డి. అజయ్ రతన్ , రాధ మాధవి, ఫిజికల్ డైరెక్టర్ బి. రాం గోపాల్ తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. అలాగే క్యాంపస్‌లోని బోధనా, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని ఆయన సేవలను స్మరించారు. సమాజ సమగ్ర అభివృద్ధికి అంబేద్కర్ సూచించిన ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భావించారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఘన నివాళి**

**- జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలనే ఆకాంక్షను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యక్తం చేశారు. శనివారం రాజమహేంద్రవరం నగరంలోని గోకవరం బస్టాండు వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. భారతదేశంలో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. తనకు ఎదురైన కుల వివక్షత, అసమానతలు ప్రజలకు రాకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా రచించారని అన్నారు. భారత రాజ్యాంగ రచన భారాన్ని ఆయన భుజస్కంధాలపై వేసుకుని ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రాజ్యాంగ రచన సాగించారన్నారు. స్వతంత్ర భారత ప్రజలకు దిశా నిర్దేశాన్ని చేసి అశువులు బాసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను 140 కోట్ల మంది ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందు తరాలకు తీసుకుని వెళ్లి భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలపవలసిన అవసరం ఉందన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటికీ చెక్కు చెదరకుండా రాజ్యాంగం అమలు జరుగుతోందని అన్నారు. ఆయన ముందు చూపుతో భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. సీపీఎం నాయకుడు టీ అరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అహర్నిశలు శ్రమించి అంబేద్కర్ రచించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరించి కార్పొరేట్ సంస్థకు దోచిపెడుతుందన్నారు. బీజేపీ నిరంకుశ విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, కాశీ నవీన్ కుమార్, మొఖమాటి సత్యనారాయణ, అర్థాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు , కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, చాపల చినరాజు, మోతా నాగలక్ష్మి , కప్పల వెలుగు కుమారి, కోసూరు చండీప్రియ, ముప్పిడి రాజు, ఇసుకపట్ల రాజేష్, మహమ్మద్ అప్సరి, దాసి వెంకట్రావు, అంబటి సత్యనారాయణ, ఎల్వి ప్రసాద్, రావు కేకే సంజీవరావు, సానబోయిన రామారావు, బద్దే జార్జ్ ఆంటోనీ, కోరుకొండ మురళి, పాడి రామారావు, సమ్మతం గన్నయ్య, పులిదిండి ఆనంద్ కుమార్, మద్రి బాబ్జి, పిక్కి నాగేంద్ర, తగరం సురేష్, మరుకుర్తి నరేష్ కుమార్, యనమల రంగబాబు, మీనాక్షి రెడ్డి, నర్సిపల్లి హారిక, కొలూరి వెంకట్రావు, కప్పల సతీష్ ప్రసాద్, ఏలేటి రాజారావు, ప్రసన్నకుమార్, దొరబాబు, దీయన ఠాగూర్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ ఘన నివాళి



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కృషి చేశారని నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కమిషనర్ కె టి సుధాకర్ తో కలిసి ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి జీవితాలలో వెలిగి నింపిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఈ పుడమి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో చిరస్మరణీయునిగా ఉంటారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత దేశ రాజ్యాంగాన్ని రచనలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో నగరపాలక సంస్థ మేనేజర్ సీతారాం, రెవిన్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది హెల్త్ సిబ్బంది కార్ల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఖాళీ స్థల పన్నులు చెల్లించకపోతే జప్తు చేస్తాం

**కాకినాడ నగరపాలక సంస్థ హెచ్చరిక**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6:** ఖాళీ స్థలపు పన్ను (వి ఎల్ టీ- వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ ) విధింపులో నిర్లక్ష్యం వహిస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కాకినాడ నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఖాళీగా ఉన్న స్థలాలకు పన్ను చెల్లించకపోవడం, లేదా ఇప్పటికే ఖాళీ స్థలం ఉన్నప్పటికీ పన్ను విధింపుకు సంబంధిత వివరాలు సమర్పించకపోవడం వల్ల నగరపాలక సంస్థ చట్టం1955 ప్రకారం ఆస్తుల జప్తు చర్యలు అమలులోకి వస్తాయని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ శనివారం స్పష్టం చేశారు.నగరపాలక సంస్థ ద్వారా ఇప్పటికే నోటీసులు పంపినప్పటికీ పన్నులు చెల్లించని ఖాళీ స్థల యజమానుల వివరాలను రెవెన్యూ శాఖ ప్రత్యేకంగా గుర్తించిందని ఆయన చెప్పారు. వీరిపై ఆస్తి జప్తు ప్రక్రియను అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. పన్నులు చెల్లించకుండా ఉండటం వల్ల నగరాభివృద్ధి, పారిశుద్ధ్య సేవలు, పౌర అవసరాల కోసం వినియోగించే నిధులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఖాళీ స్థల యజమానులు తక్షణమే స్పందించి, ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్నులను డిసెంబర్ 20 తేది లోగా తప్పనిసరిగా చెల్లించవలసిందిగా ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ కోరారు.. గడువు దాటిన పక్షంలో ఆస్తి జప్తు చర్యలు నిలుపుదల చేయకుండా అమలు చేయబడతాయని ఆయన హెచ్చరించారు.పన్ను చెల్లింపు, వివరాల కోసం సంప్రదించవలసిన కేంద్రాలు కేంద్రం స్థలం సిటీ సివిక్ సెంటర్ కమిషనర్ కార్యాలయం పరిధికాకినాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంశారదాదేవి గుడి సమీపంసమీప వార్డు సచివాలయంసంబంధిత వార్డు పరిధి చెల్లించవచ్చున్నారు. పౌరుల నిధులతోనే నగర అభివృద్ధి సాధ్యమని, అందుకు ప్రతి ఆస్తి యజమాని బాధ్యతగా పన్నులు చెల్లించాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ బి వి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు క్రమబద్ధీకరించుకోండి

**- అముడా చైర్మన్ స్వామి నాయుడు**




**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 6:** రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామపంచాయతీలలో అనుమతి లేకుండా నిర్మాణము చేసిన భవనాలు, ప్లానుకు భిన్నముగా నిర్మించిన భవనాలకు పీనల్ అమౌంట్ చెల్లించి క్రమబద్ధీకరించుకొనుటకు %దీ్వా.వా%-2025 స్కీమును ప్రభుత్వం ప్రకటించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమ్ముడా చైర్మన్ అల్లాడి స్వామి నాయుడు తెలిపారు. శనివారం అముడా కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన లైసెన్స్ సర్వేయర్లకు ఈబీపీఎస్ 2017 పథకం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని, 'అముడా' పరిధిలో గ్రామపంచాయతీలలోని అనధికార భవన యజమానులు ఈ బి.పి.యస్-2025 స్కీమ్ ను వినియోగించుకొని వారి భవనములను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ అధికారి ఏ సత్యమూర్తి, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి పి.ఉమా మహేశ్వరరావు , ఏ.ఓ. వి. ఎస్ . చిట్టిబాబు లు పాల్గొన్నారు.

# అనపర్తి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీవో సంఘం కృషి చేస్తుంది

**- సంఘ జిల్లా కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు**



అనపర్తి (మనసులో మాట ) డిసెంబర్ 5 : ఏపీ ఎన్జీవో సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీసాల మాధవరావు మాట్లాడుతూ పెండింగ్ డి ఎలు, పిఆర్సి ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జే ఏసీ చైర్మన్ విద్యాసాగర్ నేతృత్వంలో, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు ఎన్జీవో యూనిట్లకు ధవలేశ్వరం అనపర్తిలో ఎన్నికలు పూర్తయినట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్, కో చైర్మన్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వేణుమాధవరావు, జిల్లా ట్రెజరీ సంఘ ఉపాధ్యక్షులు విజయ్ కృష్ణ, ధవలేశ్వరం అధ్యక్షులు జయకుమార్,ధర్మేంద్ర, చటర్జీ, తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం. అనపర్తి ఏపీ ఎన్జీవో సంఘ నూతన అధ్యక్షులుగా పి శ్రీనివాసులు, సహ అధ్యక్షులుగా కే వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా చంద్రదీప్, కోశాధికారిగా సందీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా మంగరాజు, రమాకాంత్ రెడ్డి, గంగాధరరావు, సంయుక్త కార్యదర్శులుగా నవీన్ కుమార్, చైతన్య, తరుణ్, మహిళా కార్యదర్శిగా కే దుర్గ భవాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా నిడదవోలు యూనిట్ అధ్యక్షులు కె. నందీశ్వరుడు వ్యవహరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### 6 వ తారీఖు వచ్చినా ఉద్యోగస్తులకు

# అందని జీతాలు

### ప్రభుత్వాన్ని నీలదీసిన పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్...

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 6:** 6వ తేదీ వచ్చినా ఇంకా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పడకపోవడంతో బ్యాంక్ EMI లూ చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పరిస్థితి ఏమిటని పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం అయినా ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో ప్రతీనేలా ఉద్యోగుల జీతాలుకు డబ్బులు ఇచ్చే సమయానికి ఖజానా ఖాళీ అని ఊదరగొట్టారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తుల జీతాలు చెల్లించడంలో ఆలసత్వం ఎందుకు వహిస్తుందని ఆయన నిలదీశారు. అసలు కూటమి ప్రభుత్వంలో సమస్యలే లేనట్టుగా మౌనంగా ఉందన్నారు. ప్రతీ నెల 1 వ తారీఖున న్యాయ , రెవెన్యూ , పోలీసు శాఖ వారికి మాత్రమే జీతాలు చెల్లిస్తూ మిగలిన శాఖలకు విడతల వారిగా చెల్లింపు చేస్తున్నారన్నారని మండిపడ్డారు. కొన్ని నెలలు పాటూ ఉపాధ్యాయులకు 6 వ తారీఖునకు కూడా జీతాలు పడలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులకు 1 వ తారీఖునే జీతాలు రావాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు. మరి కోటను ప్రభావం వచ్చిన తర్వాత ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ఏరు దాటాక తెప్ప తగలేసిన రీతిగా కూటమి ప్రభుత్వం వ్యవహారిస్తున్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్

### వర్ధంతి సభలో సర్పంచుల ఉద్ఘాటన



**కాజులూరు(మనసులో మాట) డిసెంబరు 6:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భం ప్రతి సంవత్సరం భారత ప్రజలకు ఒక విలువైన స్మరణా దినం. ఆయన జీవితం, కృషి, ఆలోచనలు, సేవలు ఏ ఒక్క రంగానికే పరిమితం కాలేదు. అందుకే ఆయనను 'బహుముఖ ప్రజ్ఞాశాలి 'సామాజిక విప్లవ నేత'గా దేశం స్మరిస్తుందనీ పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఒంటితాడి , మంజేరు , శలపాక , దుగ్గుదూరు సర్పంచులు నెల్లి బ్రహ్మాజీ , గుంటూరు అప్పారావు , పోతు గనిరాజు , పోతు వెంకటలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక నాయకుడిగానే కాక ఉన్నత విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రచించారన్నారు. నేటి యువత ఆయన ఆలోచనలతో ముందుకు వెళ్లినట్లైతే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని తెలిపారు. దళిత సమాజంలో జన్మించిన అంబేద్కర్ చిన్ననాటి నుంచే అనేక అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొన్నారు. కానీ వాటినే ఎదుగుదలకు అడుగులుగా మార్చుకున్నాన్నారు.. విద్యనే విముక్తి మార్గమని నమ్మిన ఆయన, ప్రపంచంలోని అగ్ర విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, భారతదేశానికి అపూర్వమైన జ్ఞాన సంపదను అందించారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత – ప్రజాస్వామ్యానికి శిల్పి భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర అనన్యసామాన్యం అని సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, బంధుత్వం అనే బలమైన స్తంభాల మీద భారత ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన దృష్టికోణం ఆయనదే తెలియజేశారు. మానవ హక్కులు, మహిళా హక్కులు, సామాజిక న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో ప్రతిష్టించి దేశ భవిష్యత్తుకు పునాది వేశారన్నారు.

**సామాజిక సంస్కర్త – అణగారిన వర్గాల పరిరక్షకుడు**

అంబేద్కర్ జీవితం మొత్తం సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాటమే. అణగారిన వర్గాల విద్య, ఉపాధి, హక్కుల విషయంలో ఆయన చేపట్టిన ఉద్యమాలు సమాన సమాజ నిర్మాణానికి దారితీశాయని నేటి గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచులు అమలు చేస్తున్న పథకాలలో చాలా ఆయన చూపిన మార్గదర్శకత్వం ఫలితమే అని తెలిపారు. గ్రామీణాభివృద్ధి – స్థానిక సంస్థల బలోపేతానికి ప్రేరణ సర్పంచుల పట్ల అంబేద్కర్ కలిగిన గౌరవం ప్రత్యేకం. శక్తివంతమైన స్థానిక సంస్థల ద్వారానే ప్రజాస్వామ్యం వాస్తవ రూపం దాల్చుతుందని ఆయన విశ్వసించారు. ఇవాళ గ్రామ సభలను చురుకుగా నిర్వహించడం, పారదర్శక పాలన, అభివృద్ధి ప్రాజెక్టుల అమలు ఈ అన్నింటికీ అంబేద్కర్ ఆలోచనలే పునాదులనీ తెలిపారు. పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పాలాభిషేకాలు ఎందుకు ?



- ఎమ్మెల్యే తప్పుదారి పట్టించారు
- ఎమ్మెల్సీ తోట ప్రజలకు స్పష్టత ఇచ్చారు
- వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం

**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 6..** మండపేట నియోజకవర్గం రెవెన్యూ, పాలనా వ్యవస్థలను రాజమహేంద్రవరం డివిజన్‌లోకి విలీనం చేసిన వ్యవహారంలో ఎమ్మెల్సీ తోట ప్రజలకు స్పష్టత ఇచ్చారని, దానిపై ఎమ్మెల్యే వేగుళ్ళకు ఉలుకెందుకని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎద్దేవా చేశారు. అంగరలోని పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం డివిజన్‌లో విలీనం చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఇతర అధికార పార్టీ నేతలు వ్యవహార శైలి విడ్డూరంగా ఉందన్నారు. విలీనం ఎమ్మెల్యే వల్ల మాత్రమే అయ్యిందంటూ పాలాభిషేకాలు చేస్తున్న అధికార పార్టీ నేతలకు వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు తీర్మాణాలు చేసి ఇచ్చిన సంగతి గుర్తుకు రావడంలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును పదే పదే స్థానికేతరుడన్న భావనలో ఎమ్మెల్యే అనుచరులు ప్రచారం చేయడం సరికాదన్నారు. సీఎం చంద్రబాబు చంద్రగిరి నుంచి కుప్పంలోనూ పవన్ కల్యాణ్ హైదరాబాద్ నుంచి పిఠాపురంలోనూ, లోకేష్ హైదరాబాద్ నుంచి మంగళగిరిలోనూ, మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం నుంచి రామచంద్రపురంలోనూ పోటీ చేసిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ తోటను విమర్శించే వారు ముందస్తుగా వారి వారి రాజకీయ ప్రస్తావనలను గుర్తు చేసుకోవాలన్నారు. ఎంపీపీ సాకా శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ మార్పు ఎమ్మెల్యే వేగుళ్ళ ఘనత అంటూ సంబరాలు చేయడం, పాలాభిషేకలు చేయడం హాస్యాస్పదం అన్నారు. అమలాపురం డివిజన్‌కు దగ్గర్లో ఉన్న అద్దంకివారిలంక, కొత్తపేట డివిజన్‌కు దగ్గర్లో ఉన్న కేదారిలంక గ్రామాల్లో ఏమని సంబరాలు చేసుకోమంటారో ఎమ్మెల్యే వేగుళ్ళ చెప్పాలన్నారు. రాజమండ్రికి మండపేట నియోజకవర్గం దగ్గర అని అంటున్న అధికార పార్టీ నేతలు లంక గ్రామాలను పరిగణనలోకి తీసుకోరా? అని ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గూటం సత్యనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ మార్పు విషయమై వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు చర్చించారన్నారు. ఎమ్మెల్సీ తోట ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచారని, ఆయన పనితీరును మండపేట నియోజకవర్గం అభివృద్ధిని చూసి తెలుసుకోవచ్చన్నారు. మాజీ ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి మాట్లాడుతూ కపిలేశ్వరపురం మండల పరిషత్ వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధుల పాలనలో ఉందని, పరిషత్‌లో వారి సహకారం లేకుండా విలీనానికి అనుకూలంగా తీర్మాణం దక్కేదా?అని ప్రశ్నిస్తూ వైఎస్సార్‌సీపీ సభ్యులు పెట్టిన సంతకాలతో కూడిన తీర్మాణం పత్రాన్ని చూపించారు. ఎమ్మెల్సీ తోట ప్రజల పక్షాన మాట్లాడతారని, వ్యక్తిగత విమర్శలు చేసిన దాఖలాలు లేవని ఎమ్మెల్యే వేగుళ్ళ గుర్తించాలన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు నక్కా సింహాచలం మాట్లాడుతూ మండపేట నియోజకవర్గాన్ని అనేక మంది ఎమ్మెల్యేలు వారి వారి పాలనాకాలంలో అభివృద్ధి చేశారని, ఐదేళ్ళలో ఎమ్మెల్సీ తోట చేసిన అభివృద్ధిని టీడీపీ నాయకులు గుర్తించాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకుడు పిప్పర సంపతరావు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్‌ను మార్చిన దానికి ఎమ్మెల్యే వేగుళ్ళ ఘనత అంటూ కృత్రిమ సంబరాలు చేస్తున్నారన్నారు. జేఏసీ నాయకుడు పేరుతో ధూళి జయరాజు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును విమర్శించడం సరికాదన్నారు.

పార్టీ సీనియర్ నాయకుడు సలాది వీరబాబు మాట్లాడుతూ రామచంద్రపురం డివిజన్ నుంచి రాజమహేంద్రవరం డివిజన్‌లోకి విలీనం చేయడం గొప్పని తాను అనుకోవడంలేదనీ, ఎమ్మెల్యే వేగుళ్ళ మండపేటకు రెవెన్యూ డివిజన్‌ను సాధించగలిగితే హర్షిస్తానన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ విప్ పలివెల మధు, ఎంపీటీసీ మేడిశెట్టి దుర్గారావు, ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, నాయకులు ఉమ్మిడిశెట్టి సూరిబాబు, ప్రగడ అర్జునరావు, కందుకూరి సత్యం, మేడిశెట్టి దుర్గారావు, చీకట్ల సుబ్బారావు, సుంకర వీరబాబు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో నిందుతుడు

- అత్యాచారం, కిడ్నాప్, పాక్సో వంటి పలు కేసులు నమోదు
- నిందుతుడు తెలుగు దేశం కార్యకర్త అంటూ పెద్ద ఎత్తున సోషల్ మీడియా లో ప్రచారం
- నిందుతుడు గిరిబాబు ను టీడీపీ నుండి సస్పెండ్





**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 6:** ముమ్మిడివరం మండలం తాణే లంక గురుకుల పాఠశాల లో పదోతరగతి బాలికను మాయ మాటలు చెప్పి మోకాగిరిబాబు, మరో మహిళ అర్చన ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. మోకా గిరిబాబు పై అత్యాచారం, కిడ్నాప్, పాక్సో వంటి కేసులు నమోదు చేసినట్టు ముమ్మిడివరం ఎస్. ఐ జ్వాలా సాగర్ తెలిపారు. ఈ కేసు ను అమలాపురం డీస్పీ టీ. ఎస్. కే. ప్రసాద్ పర్యవేక్షణ లో ముమ్మిడివరం సీ. ఐ. ఎం. మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం ఎస్. ఐ జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు.

**నిందుతుడు తెలుగుదేశం కార్యకర్త అంటూ సోషల్ మీడియా లో ప్రచారం:**

గురుకుల పాఠశాల విద్యార్థి ని అత్యాచారం చేసిన మోకా గిరిబాబు తెలుగుదేశం కార్యకర్తే అంటూ సోషల్ మీడియా లో నిన్నటి నుండి పెద్ద ఎత్తున ప్రచారం సాగుతుంది. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ తో నిందుతుడు మోకా గిరిబాబు దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, వైరల్ చేస్తున్నారు. జిల్లాలో మైనర్ బాలికల పై ఎటువంటి సంఘటన జరుగుతున్నా కూటమి కార్యకర్తలు ఆ కేసుల్లో ఉంటున్నారంటూ ప్రచారం జరుగుతుంది

**టీడీపీ నుండి మోకా గిరిబాబు సస్పెండ్ :**

తాణేలంక గురుకుల పాఠశాల విద్యార్థిని పై అత్యాచారానికి పాల్పడిన మోకా గిరిబాబు ను ముమ్మిడివరం శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు ఆదేశాలు మేరకు సస్పెండ్ చేశారు. గిరిబాబు పార్టీ కార్యక్రమాలు, సమావేశాల్లో ఎప్పుడూ పాల్గొనలేదని కేవలం ఇన్సూరెన్స్ కోసమే అతడు సభ్యత్వం తీసుకున్నారని తెలుగుదేశం నాయకులు తెలిపారు. అతడు ప్రజా ప్రతినిధులతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియా లో వైసీపీ కి చెందిన కొందరు రాద్ధాంతం చేయడం సరికాదాన్నారు. గత ప్రభుత్వం లో మాదిరి తప్పులు చేసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఇది వైసీపీ ప్రభుత్వం కాదని, ఎంత పెద్ద వ్యక్తి తప్పు చేసినా టీడీపీ వారిని తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేస్తుందని అన్నారు

# పోలీస్ వ్యవస్థకు హెూంగార్డులు వెన్నెముక

### - ఎస్పీ రాహుల్ మీనా





**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 6:** పోలీస్ వ్యవస్థ బలోపేతానికి హెూంగార్డులు సేవలు వెన్నెముక లాంటి దాని డాక్టర్ పేరు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డుల 63వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో హెూంగార్డుల పాత్ర అత్యంత కీలకమని హెూంగార్డుల ఎలాంటి స్వార్థం లేకుండా నిబద్ధత అంకితభావంతో విధులు నిర్వహిస్తారని అన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ నుండి మొదలుకొని, శాంతిభద్రతల పరిరక్షణ, కమ్యూనిటీ పోలీసింగ్, బందోబస్తు విధులు, అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు వంటి అన్ని విభాగాలలోనూ హెూంగార్డుల సేవలు వెలకట్టలేనివని ఎస్పీ తెలిపారు.

1946లో బొంబాయి రాష్ట్రంలో సివిల్ గార్డ్స్ పేరుతో ప్రారంభమైన ఈ వ్యవస్థ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించి, పోలీసు బలగాలకు ముఖ్యమైన సహాయకారిగా మారిందని ఆయన గుర్తు చేశారు.? జిల్లాలోని హెూంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ?ఈ సందర్భంగా ఎస్పీ హెూంగార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పెరేడ్‌ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందజేశారు. అలాగే, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ ,అమలాపురం డీఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ డిసి ఆర్బి సీఐ మురళి కృష్ణ, ఆర్ఐలు కోటేశ్వరరావు, బ్రహ్మానందం అమలాపురం పట్టణ సీఐ వీరబాబు ఇతర పోలీస్ప అధికారులు, హెూంగార్డులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### కాకినాడ జాయింట్ కలెక్టర్ గా

# అపూర్వ భరత్ బాధ్యతలు స్వీకరణ

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్గా జేసీగా అపూర్వ భరత్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో బాధ్యతలు చేపట్టారు. అపూర్వ భరత్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు జిల్లాకు చెందిన పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఇంతకుముందు ఆయన చింతూరు ఐటిడిఏ పిఓగా బాధ్యతలు నిర్వహించారు. కాకినాడ జిల్లా జేసీగా పనిచేసిన రాహుల్ మీనా బదిలీపై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు కమిషనర్గా వెళ్లారు. సుమారు 50 రోజుల తరువాత కాకినాడ జిల్లా జేసీగా అపూర్వ భరత్ బాధ్యతలు చేపట్టారు. అనంతరంపలువురు జిల్లా అధికారులు జేసీని పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ జె వెంకట్రావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, జిల్లా మేనేజర్ డి దేవుల నాయక్, కాకినాడ జిల్లా దేవాదాయ శాఖ అధికారి కే నాగేశ్వరరావు, దేవదాయ శాఖ తనిఖీదారుడు వి ఫణీంద్ర కుమార్, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వీ జితేంద్ర, కలెక్టర్ కార్యాలయ ముఖ్య విభాగ అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జార్జి ఆంథోని, ఏ ప్రసాద్ కుమార్, ఉపాధ్యక్షుడు కే సాయి బాబా అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక గోకవరం బస్టాండు వద్దనున్న కాంస్య విగ్రహానికి శనివారం అసోసియేషన్ తరపున పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర కీలకమన్నారు. అంటరానితనం నిర్మూలనకు, మహిళల సమానత్వానికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆలోచన విధానం వల్ల సమాజంలో అందరూ సంతోషంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నక్కా సోమేశ్వరరావు, సలహాదారులు కే రమేష్, జీ శేషగిరిరావు, సంయుక్త కార్యదర్శి కే శ్యామ్ కుమార్, సభ్యులు టీఎస్ ప్రభాకర్, సీహెచ్ సరస్వతిరావు, కే సతీష్, వై సాల్మన్ రాజు, డీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొంగుతున్న డ్రైన్లు...

# పట్టించుకోని అధికారులు..



**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 6:** ముమ్మిడివరం నగర పంచాయతీలోని పలు వార్డుల్లో డ్రైన్‌లు పూడుకుపోయి మురుగు నీరు రహదారులపై చేరి ఇటు స్థానికులు అటు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నగర పంచాయతీ పరిధిలోని బల్ల గేటు సెంటర్ నుండి విష్ణాలయం సెంటర్ వరకూ డ్రైన్ పూడుకు పోయింది. దాంతో మురుగు నీరు రహదారిపై ప్రవహిస్తోంది. ఈ రహదారిపై ద్విచక్ర, భారీ వాహనాల వేగానికి ఆ మురుగు నీరు చెదిరి ప్రయాణికులపై పడుతోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబందులు పడుతున్నారు.ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీలో పేరుకు పోయిన పూడిక తొలగించి మురుగునీరు దిగేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రేపటి నుంచి నన్నయలో పీజీ స్పాట్ అడ్మిషన్స్

**రాజమహేద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లలో పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్ ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాజమహేంద్రవరం క్యాంపస్ లో నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. శనివారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఏ, ఎంకామ్, ఎంపీఈడీ, ఎంఎస్సీ ప్రోగ్రామ్స్ కు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం మూడు క్యాంపస్ లలోని పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని, ఏపీ పీజీ సెట్ లో అర్హత సాధించలేనివారికి, సెట్ కు హాజరు కాని అభ్యర్థులు కూడా పీజీ స్పాట్ అడ్మిషన్స్ లో ప్రవేశం పొందవచ్చునని చెప్పారు. సైన్స్ కోర్సులకు ఈ నెల 8, 9 తేదీల్లో, ఆర్ట్స్ అండ్ కామర్స్ కోర్సులకు 10, 11 తేదీల్లో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏమైనా సందేహాలు, పెండింగ్ లో ఉన్న సర్టిఫికెట్లు కోసం 12వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని చెప్పారు. రాజమహేంద్రవరం క్యాంపస్ లోని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ లో ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. పీజీ కోర్సులలో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్టులతో స్పాట్ అడ్మిషన్స్ కు హాజరు కావాలని తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎన్ సజనారాజ్ స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియను పర్యావేక్షిస్తారని చెప్పారు. ఏపీ పీజీ సెట్ 2025 లో అర్హత సాధించిన అభ్యర్థులు రూ. 500, పీజీ సెట్ అర్హత లేనివారు పీజీ సెట్ కు హాజరు కాని వారు రూ. 800 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలియజేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - రెవ డాక్టర్ మార్టిన్ గుళ్ళ ఆధ్వర్యంలో... 2 వేల మందికి చీరలు పంపిణీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** స్థానిక చర్చిపేట వద్ద ఉన్న సెయింట్ లూథరన్ చర్చి మైదానంలో వైఎంసీ కాతేరు శాఖ, గ్రేటర్ రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాతేరు వైఎంసీ శాఖ అధ్యక్షుడు రెవ డాక్టర్ మార్టిన్ గుళ్ళ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హాజరయ్యారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా 2 వేల మంది పేదలకు చీరలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఇతర అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెవ డాక్టర్ మార్టిన్ గుళ్ళ మాట్లాడుతూ సమాజంలోని అన్ని మతాల వారికి సేవా కార్యక్రమాలు చేపట్టడమే తమ లక్ష్యమని చెప్పారు. వైఎంసీ కాతేరు శాఖ, గ్రేటర్ రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ కలిసి ఈ క్రిస్మస్ వేడుకలు నిర్వహించినట్లు వివరించారు. ఇటీవల కాలంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను పరిష్కరించడానికి గ్రేటరు రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ ఏర్పడి సమర్థవంతంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పొరుగు వారి పట్ల దయతో ఉండాలని చెప్పిన యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించాలని, శాంతి సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పే క్రిస్మస్ వేడుకల్లో పేదలకు కానుకలు ఇచ్చేందుకు క్రైస్తవ సోదరులు సంతోషంతో ముందుకు వస్తారని కొనియాడారు. వేడుకల్లో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశి నవీన్ కుమార్, డాక్టర్ రోలండ్ విలియమ్స్, సుధా జేమ్స్, రెవ టీఎస్వీ ప్రసాద్ రెడ్డి, కే శామ్యూల్ బాబు, ఎంఎన్ సుధాకర్, రెవ ఆర్థర్ ప్రసాద్, రెవ డేవిడ్, రెవ షాలోంరాజు, డాక్టర్ సుధా సమత, రోషన్, బిషప్ సజని విజయకుమార్,
రెవ సునీల్ నయనల్, ఏ సునీల్ కుమార్, జిల్లా నుంచి వైఎంసీఏ నాయకులు
తదితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో మూడు వేల మంది పాల్గొన్నారు. విమానాల రద్దుతో క్రిస్మస్ వేడుకలకు హాజరు కాలేక పోయిన కేఎస్ జేమ్స్ అమెరికా నుంచి తన సందేశాన్ని పంపించారు.

# నన్నయలో అంతర్జాతీయ సదస్సు విజయవంతం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, అయోంకి పబ్లిష్కో హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో "భౌతిక, రసాయన- జీవ శాస్త్రాలలో నూతన ఆవిష్కరణలు: వ్యవసాయ- ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ, పర్యావరణ స్థిరత్వంలో వాటి ఉపయోగాలు" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. శనివారం యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో శాస్త్ర, సాంకేతిక అంశాలు వెలుగులోకి వచ్చాయని, ఇటువంటి సదస్సుకు హాజరు కావడం ద్వారా నూతన విషయాలు తెలుస్తాయన్నారు. అంతర్జాతీయ సదస్సుకు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం వేదిక కావడం హర్షనీయమని, చక్కని సదస్సును నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. కాన్ఫరెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, కన్వీనర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సుకు 320 మంది అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి హాజరై విజయవంతం చేశారని అన్నారు. దేశ విదేశాల నుండి ఆన్ లైన్ ఆఫ్ లైన్ విధానంలో పరిశోధన వివరాలు తెలియజేశారని అన్నారు. రెండు రోజులు సదస్సుకు సహకరించిన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం నుండి జరిగిన అకడమిక్ సెషన్స్ లో డాక్టర్ విష్ణు మారిశెట్టి, డాక్టర్ పావని, డాక్టర్ సురేష్, ఆచార్య రంగనాథ్, డాక్టర్ అంజిబాబు, డాక్టర్ సుబ్బారావు లు శాస్త్ర, సాంకేతిక అంశాలపై ప్రసంగించారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ ప్రతిభ కనపరచిన పరిశోధక విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. వారిలో బెస్ట్ పోస్టర్ ప్రెజెంటేషన్స్ అవార్డ్స్ ను నన్నయ యూనివర్సిటీ విద్యార్థి పీ తనూజ, గీతం యూనివర్సిటీ ఆర్సీ తన్వీర్, సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడు ఎం మోహన్ కైవసం చేసుకున్నారు. ఓరల్ ప్రెజెంటేషన్స్ అవార్స్ ను నన్నయ యూనివర్సిటీ విద్యార్థి డీ నిర్మలాజ్యోతి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లక్ష్మీ చిత్ర మాధవి, డీఎన్ఆర్ కాలేజ్ డీ విజయ్ సాధించారు. బెస్ట్ రీసెర్చర్ అవార్డు నన్నయ యూనివర్సిటీ విద్యార్థి కేవీవీ రంజిత, యంగ్ సైంటిస్ట్ అవార్డు ఆదిత్య యూనివర్సిటీ పీ సత్యసాయికిరణ్ లకు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయనిర్మల, కాన్ఫరెన్స్ చైర్మన్ అయోంకి పబ్లిష్కో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, కన్వీనర్ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి, ఐఏసీటీ సైంటిస్ట్ డాక్టర్ కే సురేష్ బాబు, ఆరజన్ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వీ కృష్ణారెడ్డి, వెస్ట్ ఫార్మాలో పర్యావరణ విభాగాధిపతి బీ విజయసారధి, మైక్రో ల్యాబ్స్ సైంటిస్ట్ డీవీ సుబ్బారావు, పుర ల్యాబ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ అంజిబాబు పాల్గొన్నారు.

## ఆట్టహాసంగా బంగారు, వెండి వర్తక సంఘం

# నూతన కార్యవర్గం

## నూతన అధ్యక్షుడు గా అనిశెట్టి రామకృష్ణ - కార్యదర్శి గా శ్రీనివాస్



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 6..** కాకినాడ పట్టణ బంగారం వెండి డైమండ్స్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం ప్రశాంత వాతవరణంలో జరిగిందని ఎన్నికల అధికారి వాకచర్ల సూర్యం, గమిని సత్యం తెలిపారు. కాకినాడ దేవాలయం వీధిలో బంగారం వెండీ డైమండ్స్ వర్తక సంఘం సర్వసభ్య సమావేశంలో నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే నూతన కార్యవర్గం ఎన్నికలను ఈ సంవత్సరం నిర్వహించారు. 2009లో ఎన్నికలు జరిపించారు ఆ ఎన్నికల్లో 137 సభ్యులు ఉండగా వారిలో 129 మంది వారి ఓటు హక్కును వినిగించుకున్నారు దాంట్లో అనిశెట్టి రామకృష్ణకు110 ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థికి 19 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఆ తర్వాత నుండి నేటి వరకు కార్యవర్గం అంత ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వస్తుంది. ఈసారి ఉపాధ్యక్ష పదవికి బహుదూర్ మాణిక్యాలరావు పోటీ పడడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది.
ఎన్నికల అధికారిగా అధికారి గా సీనియర్ సభ్యులు వాకచర్ల సూర్యం, గమిని సత్యం లు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా అనిశెట్టి రామకృష్ణఎన్నికల కాగా , కార్యదర్శి గా శ్రీనివాస్,కోశాధికారి గా జానీ, జాయింట్ సెక్రటరీగా ఆవుపాటి సత్యనారాయణ ఎకగ్రీవంగా ఎన్నిక కాగా వైస్ ప్రెసిడెంట్ పదవికి బహూదూర్ , మాణిఖ్యాలరావులు పోటీ పడగా బహూదూరాకు 80 ఓట్లు రాగా, మాణిఖ్యాల రావుకి కేవలం 16 ఓట్లుమాత్రమే వచ్చాయి. ఎన్నికల అధికారి బహూదూరాను ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన అనంతనం నూతన కార్యవర్గా న్ని ఎన్నికల అధికారి వాకచర్ల సూర్యం ప్రకటించారు. ప్రెసిడెంట్ గా అనిశెట్టి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్గా బహూదూర్గా, సెక్రటరీగా శ్రీనివాస్, ట్రెజరర్ గా జానీ, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణలు ఎన్నికైనట్లు ప్రకటించారు. అదేవిదంగా వర్తక సంఘ భవన కమిటి ప్రెసిడెంట్ గా పులవర్తి సీతారామమూర్తి, ఉపాద్యక్షులు బ్రహ్మానందం, సెక్రటరీ మట్టపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ రాంబాబు, ట్రెజరర్ బవిరిశెట్టి విశ్వనాధం లు ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అనిశెట్టి రామకృష్ణను కార్యవర్గ సభ్యులను జనసేన నాయకుడు దుగ్గన బాజ్జీ భారీ గజమాల తో ఘనంగా సత్కరించారు. వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు పట్నాల రామును నూతన కార్యవర్గ సభ్యులను కూడా గణంగా సత్కరించారు. ఈసందర్భంగా అనిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో 9వ సారి కూడా అధ్యక్షుడు గా తనను ఏకగ్రీవంగా ఎన్నికున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమం లో పెద్ద సంఖ్యలో బంగారం వెండి డైమండ్స్ వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# స్కూల్ విద్యార్థులపై కుల వివక్షత దారుణం

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 6:** ఉప ముఖ్యమంత్రి పవన్ నియోజకవర్గం పిఠాపురంలో కుల వివక్షతకు గురైన బాధితులను బ్లూ ఆర్మీ అధినేత నేతల నాని పరామర్శించారు. యు కొత్తపల్లి మండలం, ఎండపల్లి గ్రామంలో వివక్షతకు గురైన బాధిత స్కూల్ విద్యార్థుల కుటుంబాలతో మాట్లాడి జరిగిన విషయం అడిగి తెలుసుకున్నారు. విద్య బుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే విద్యార్థులపై కుల వివక్షత చూపిస్తూ దూషణలకు పాల్పడడం పై ఆయన మండిపడ్డారు. చిన్న వయసు నుండే చదువుకునే పిల్లలలో కులం అనే బీజాన్ని నాటడమే కాకుండా దళిత విద్యార్థిని, విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా తల్లిదండ్రుల వృత్తులను హేళన చేస్తూ మాట్లాడిన హెడ్ మాస్టర్ సురేష్ భూషణం పై మరియు కులం పేరుతో దూషించిన ఇంగ్లీష్ మాస్టర్ల శ్రీనుబాబు లపై అధికారులు కంట తుడుపు చర్యలు తీసుకోవడం హాస్యస్పదంగా ఉందన్నారు. అనంతరం మండల విద్యా అధికారితో మాట్లాడి ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి కులం పేరుతో దూషించిన ఉపాధ్యాయులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు ప్రతిభా స్కాలర్ షిప్

# ప్రవేశ పరీక్ష

### - అన్ని ఏర్పాట్లు పూర్తి

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 6:** ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఉపకార వేతనాలు అందిస్తోంది. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పేరుతో ఏటా ప్రతిభ చూపిన విద్యార్థులకు నాలుగేళ్ల పాటు (తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ పూర్తయ్యే వరకు) ఆర్థిక సాయం చేస్తోంది. దీని ద్వారా నెలకు రూ.1,000 వంతున ఏడాదికి రూ.12 వేల ఉపకార వేతనం ఇస్తోంది. ఈ ఏడాది కూడా ఉపకార వేతనాలకు అర్హత పొందేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్ష సమీపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

**ఉమ్మడి జిల్లాలో 10,557 మంది**

ఏటా నిర్వహించే ఈ పరీక్షకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లా పరిధిలో 10,557 మంది విద్యార్థులకు ప్రవేశ పరీక్షకు రెడీ అవుతున్నారు. దీనిలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు.

**ప్రశ్నపత్రం ఇలా:**

ఎన్‌ఎంఎంఎస్ ప్రవేశ పరీక్షలో 180 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ఇందులో 90 మార్కులకు రీజనింగ్, జనరల్ నాలెడ్జ్, మెంటల్ ఎబిలిటీ, జనరల్ ఇంగ్లీష్ ఉండగా, మరో 90 మార్కులకు 7వ తరగతి, ఎనిమిదో తరగతి గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలపై ప్రశ్నలుంటాయి. పరీక్ష రాసేందుకు మూడు గంటల సమయం ఇస్తారు.

**మొదటి పేపరు:**

మెంటల్ ఎబిలిటీ (వెర్బల్ నాన్ వెర్బల్) పేపరు 90 మార్కులకు ఉంటుంది. నంబర్ సిరీస్ 10, సింపుల్ అర్థమెటిక్ 10, మిస్సింగ్ క్యారెక్టర్లు 10, వర్డ్ ఎనాలజీ 10, లెటర్ సిరీస్ 10 మార్కులు ఉంటాయి. నాన్ వెర్బల్ నుంచి 40 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి.

**రెండో పేపరు:**

రెండో పేపరు కూడా 90 మార్కులకు ఉంటుంది. ఇందులో గణితం 20 మార్కులు, సైన్స్‌లో పీఎస్‌కు 10, కెమిస్ట్రీ 10, బయాలజీ 10, సోషల్ సబ్జెక్టులో భూగోళం 10, చరిత్ర 10, పౌరశాస్త్రం 10, అర్థశాస్త్రం నుంచి 10 మార్కులుంటాయి. ఏడవ తరగతి పూర్తిగా, 8వ తరగతిలో నవంబర్ వరకూ పూర్తయిన సిలబస్ వరకు చదవాలి. కొన్ని జనరల్ బిట్లు, సబ్జెక్టు మీద, అదనపు సమాచారం, కరెంట్ ఎఫైర్స్‌పై కూడా తగిన జ్ఞానం కలిగి ఉండాలి.

**బబ్లింగ్ విధానంలో:**

విద్యార్థులు 180 నిమిషాల్లో 180 బిట్లకు సమాధానం రాయాల్సి ఉంటుంది. పేపర్ 1లో సమయాన్ని సద్వినియోగం చేసుకుని వేగంగా సమాధానాలు రాసి, అక్కడ మిగిలిన సమయాన్ని పేపర్-2లో గణితానికి వినియోగించుకుంటే విజయం సాధించడం చాలా సులభమని నిపుణులు చెబుతున్నారు. ప్రశ్న పత్రంలో 60 మార్కులకు సులభంగా, 60 మార్కులకు మధ్యస్థంగా, 60 మార్కులకు కఠినంగా ఇచ్చే అవకాశముంది. కనీసం 130 మార్కులు దాటిన వారికి విజయావకాశాలు మెండుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఓఎంఆర్ షీటుపై బబ్లింగ్ విధానంలో సమాధానాలు రాయాలి.

**ఏర్పాట్లు పూర్తి:**

ఎన్‌ఎంఎంఎస్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం. ఈ మేరకు సీఎస్, డీవోల నియామకం పూర్తి చేశాం. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా చూస్తున్నాం.



## పిఠాపురంలో ఘనంగా

# అంబేద్కర్ వర్ధంతి



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 6 :** స్థానిక అంబేద్కర్ సెంటర్లో గల డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు భారత రాజ్యాంగం రచించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఈరోజు దేశం సాధిస్తున్న ప్రగతికి అంబేద్కర్ కారణమని పేర్కొన్నారు అటువంటి మహనీయులు వర్ధంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకోవడం ప్రతి పౌరులు బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కౌన్సిలర్ కావాడి పోసయ్య ,బాలిపల్లి రాంబాబు, ఆగంటి ప్రభాకరరావు, రెడ్డం జనార్ధన రావు, కొత్తపల్లి వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి), గోపు చంటిబాబు, పాలిక ప్రవీణ్ కుమార్, బి ఎన్ రాజు టైల్స్ శేఖర్,వట్టూరి సతీష్, పల్లా శీను తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ కి నివాళులర్పించిన ఎస్వీఎస్ఎన్ వర్మ..

పిఠాపురం పట్టణంలో గల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పిఠాపురం మాజీ శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తెలుగుదేశం శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశానికి అందించిన గొప్ప సంపద భారత రాజ్యాంగం అని ఈ రాజ్యాంగం ద్వారానే మన ప్రజాస్వామ్యం ఎంత బలంగా నిలబడిందన్నారు మనందరికీ సమాన హక్కుల అవకాశాలు కల్పించింది ఆ మహనీయుడైనని కొనియాడారు ఆయన జీవితమంతా సామాజిక సమాధాలపై పోరాడినట్లు గుర్తు చేశారు అనగాని వర్గాల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు విద్యా ఐక్యత పోరాటం అనే ఆయన సందేశం నేటికీ మనకు మార్గదర్శకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అల్లవరపు నగేష్ , రాయుడు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చిన్న,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగా పోటీకి

# ఎంపికైన సంజయ్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 6:** స్థానిక శ్రీనివాస రామానుజన్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్, ఆల్కాట్ గార్డెన్స్... స్కూలుకు చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయిని పీకేఎన్ సత్యవతి తెలిపారు. ఎం సంజయ్ కుమార్ (10 వ తరగతి) యోగా (అండర్ -17) బాలుర విభాగంలో బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచి జనవరిలో త్రిపురలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికయ్యాడని, అండర్ -19, బాలుర క్రికెట్ విభాగంలో పీ హర్ష (పదవ తరగతి) శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాడని తెలిపారు. అలాగే కరాటే అండర్ -17 బాలుర విభాగంలో బీ సంతోష్ కుమార్ (9 వ తరగతి) రాజమహేంద్రవరంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలోనూ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాడు. ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు డీ విజయ్ విక్టర్, విజేతలను ఉపాధ్యా యులంతా అభినందించారు.

## యానాం బైపాస్ లో పోలీసులు విస్తృత తనిఖీలు



**యానాం (మనసులో మాట), డిసెంబరు 6:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం బైపాస్ రహదారిలో ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. రహదారిలో రహదారిలో వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం పలు లాడ్జిలలో తనిఖీలు నిర్వహించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. లాడ్జిలలో రిజిస్టర్ బుక్ లు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇతనికీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ వరదరాజన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పునీత్ రాజ్, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యులు లేక వెలవెలబోయిన

# మండల పరిషత్ సమావేశం

### - నిధుల కేటాయింపును నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించిన వైఎస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యులు









**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 6:** తాళ్ళరేవు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులు గైరహాజరు కావడంతో వెలవెలబోయింది. ఎంపీటీసీ సభ్యులకు నిధులను సక్రమంగా కేటాయించకుండా కేవలం ఒకటి, రెండు పంచాయతీలలోనే నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. దీంతో కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణరావు ప్రకటించారు. ఇలా ఉండగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ స్వగృహంలో పార్టీ ఎంపీటీసీ సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాయుడు సునీత ఏకపక్ష నిర్ణయాలను తప్పుబట్టారు. వైఎస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా మండలంలోని ఎంపీటీసీలందరికీ కేటాయించాల్సిన నిధులను. రెండు పంచాయతీలకే మొత్తం కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు. సుమారు 70 లక్షల నిధులను పటవల, కోరంగి పంచాయతీలలో కేటాయించడంపై ఆవేదన వ్యక్తం చేసారు. దీనిని నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. నిధులను 24 ఎంపీటీసీలకు సమానంగా పంచాలని డిమాండ్ చేసారు.జిల్లా కలెక్టర్తోపాటు ఎంపీడీఓకు తెలియజేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఇలా ఉండగా ఎంపీటీసీ సభ్యులకు ప్రభుత్వం అందించే గౌరవ వేతనాలు గత మూడేళ్లుగా రావడం లేదని ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తారు. గౌరవ వేతనాలు అందిన తరువాతే సమావేశాలకు హాజరవుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కొపనాతి లలిత నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు రేకాడి నరసింహమూర్తి, పోతుల రత్నకుమారి, కోరుకొండ కిరణ్ కుమారి, మోర్త బీమాబాయి, రచ్చ ముత్యాలు, గుత్తుల శ్రీను, దున్న రాంబాబు, బల్ల సంధ్యారాణి, నందికొల్ల శ్రీదేవి, కాదా సత్యవేణి, పాలెపు పోసియ్య, తణుకు వరలక్ష్మి, ఎర్రంనీడి అప్పారావు, కడియాల లక్ష్మి, కురాటి శ్రీకృష్ణ, చిట్టూరి చలపతి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు కృషి

### మంత్రి వాసంశెట్టి సుభాష్ - ముమ్మిడివరం లో పలు చోట్ల అంబేద్కర్ వర్ధంతి





**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 6:** యువత అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు . ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద ,గుత్తుల సాయి, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, దాట్ల బాబు దొమ్మేటి రమణ కుమార్, కట్ట సత్తిబాబు, తాడి జానకి రావ్ ు , చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, మిమ్మితి చిరంజీవి, యాళ్ల ఉదయ్, పిల్లి నాగరాజు,విళ్ల వీరాస్వామి నాయుడు, రెడ్డి సుబ్బారావు, గుబ్బల శంకర్ దాస్, కాకి మాణిక్యం, నిమ్మకాయల విషు, కాశి లాజర్, నీతి పూడి వంశీ, మెండి కమల, బొక్క రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, కుడిపూడి మల్లేశ్వరి, కొండేటి వెంకటలక్ష్మి, రెడ్డి శ్రీను, పాయసం చిన్ని, ఎస్ఎంఎస్ ప్రసాద్, బూరుగు కళ్యాణ్, కర్రా దుర్గాప్రసాద్ లతోపాటు పలువురు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు .

**ముమ్మిడివరం లో పలు చోట్ల ఘనంగా వర్ధంతి :** ముమ్మిడివరం లో మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అలానే ముమ్మిడివరం లో యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, చెల్లి అశోక్ ఆధ్వర్యంలో కాశి వాని తూము సెంటర్ లో, శ్రీ కృష్ణ దేవరాయ మరియు డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో, కొమానపల్లి ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు

## పాఠశాల మురుగునీటిని మా కాలనీ పైకి వదలొద్దంటూ

# ప్రజల నిరసన



**పిఠాపురం మనసులో మాట డిసెంబరు 5:** గొల్లపోలు 10 11 వార్డుల్లో గల ఒక ప్రైవేటు పాఠశాల మురుగునీరుని తమ కాలనీలోకి వదలొద్దు అంటూ పలువురు ప్రజలు ఆందోళన చేపట్టారు. గొల్లప్రోలు లోని ఒక ప్రైవేటు పాఠశాల మురుగునీరు బయటకు పోయేందుకు డ్రైనేజీ నిర్మించేందుకు జనసేన నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు ప్రయత్నిస్తున్నారని అక్కడి ప్రజలు జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. లేని మార్గంలో రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేయించేందుకు మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ప్రజలు తెలియజేశారు. గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదంటూ ప్రజలు వాపోయారు. కడారి తమ్మయ్య నాయుడు సంబంధిత స్కూల్ నుండి మురుగునీరు తమ ఇళ్ల పై పై డ్రైనేజీ నిర్మాణం చేయించి వదిలే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ ఇంటి ఖాళీ ప్రదేశంలోకి తమ్మయ్య నాయుడు సంబంధిత స్కూల్ నుంచి వచ్చే మురుగనీరు వల్ల ఆ ప్రాంత ప్రజలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ప్రజలు తెలిపారు. ఆ ప్రాంతంలో మొత్తం 30 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారని ఒక వ్యక్తి కోసం ఎన్ని కుటుంబాలను ఇబ్బంది పెట్టే చర్యలు చేపడుతున్నారని ప్రజలు తుమ్మల బాబుకు ఫిర్యాదును అందించారు. జనసేన నాయకులతో అధికారులతో ఫోన్ల ద్వారా తమకు బెదిరింపులు వస్తున్నాయని పలువురు ప్రజలు బాహాటంగానే తుమ్మల బాబుకి తెలియజేశారు. పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని తాము కూడా జనసేన పార్టీ అధికారంలో రావడానికి కష్టపడిన కార్యకర్తలమని ఆవేదన వ్యక్తం చేశారు.





## తాళ్లరేవులో అంబేడ్కర్ కి ఘన నివాళులు

**తాళ్లరేవు (మనసులో మాట) డిసెంబర్ 6:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక అంబేడ్కర్ భవన్ వద్ద మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీటీసీ సబ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, మాజీ జడ్పీ చైర్మన్ దున్నా జనార్ధనరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ రాయుడు సునీత, గంగాధర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కార్యాలయ ప్రాంగణంలో ఎస్16 ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు వాకపల్లి అప్పారావు పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అలాగే గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వాలను పునాదులుగా చేసుకుని సమసమాజ స్థాపనకు అంబేడ్కర్ ఎంతగానో కృషి చేసారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమాలలో ఎండీయూడబ్ల్యుఏ అధ్యక్ష, కార్యదర్శులు కన్నీడి వెంకటరమణ, కుసుమ శ్రీనివాస్, ఎస్ 16 ఉద్యోగ సంఘం ప్రతినిధులు కాశి శ్రీనివాస్, నాగాబత్తుల శ్రీను, గుత్తాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 6..** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కపిలేశ్వరపురం మండలం లో అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిఆధ్వర్యంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద అంబేద్కర్ వర్ధంతి సభలు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహా మేధావి అంబేద్కర్ అని అయన భారత దేశానికి అందించిన అంబేద్కర్ సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సిద్ధాంతాలుట్కన సమాన హక్కులు, విద్య, సామాజిక న్యాయం సాధన దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు.పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు,దళిత సంఘ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన

## ఘనత అంబేద్కర్ కు దక్కుతుంది

### - ఎస్సై, ఎంపీడీవో,గిరిజన సంఘాల నాయకులు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి..





**పల్నాడు, డిసెంబర్ 6, (మనసులో మాట):** ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని పలువురు కొనియాడారు. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం ఎండిఓ కార్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోట నాయక్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ఐ సమీర్ బాషా మాట్లాడుతూ పేదలకు ఓటు హక్కు కల్పించిన మహా నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఎంపీడీవో పి మాధవి మాట్లాడుతూ ఉద్యోగ వ్యవస్థలో ప్రాతినిత్యం కల్పించి. అందరికీ సమానమైన హోదా కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు.ఏపీగిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్,పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కూల్చారని, కుల నిర్మూలన కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటము చేయడమేకాకుండా పేద, ప్రజలకు, ఆర్థిక, రాజకీయ రిజర్వేషన్లు సాధించి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ ను స్మరించుకోవడం అంటే ఆయన చూపిన మార్గంలో కుల నిర్మూలన కోసం కృషి చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారి రామకోటయ్య, బి.రాంబాబు నాయక్, బి సునీల్ ,జి. సునీల్ ఎం అంజి నాయక్,రవి నాయక్, రామకృష్ణ నాయక్, వి. బర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



# ముష్టూరు సచివాలయంలో సిబ్బంది గైర్హాజరుతో ప్రజల్లో అసంతృప్తి




**బత్తలపల్లి డిసెంబర్ 6 (మనసులో మాట) మండలం:** ముష్టూరు గ్రామ సచివాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. సచివాలయం ఉదయం 11 గంటలు దాటినా తలుపులు తెరచకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగే పరిస్థితి కనిపిస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సెక్రటరీ ఉదయం 7 గంటలకు గ్రామంలో పర్యటించి తన విధులను నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇతర సిబ్బంది సమయానికి హాజరు కావడం లేదని ప్రజలు ఆరోపించారు. సేవలు అందించాల్సిన సచివాలయం మూసివేసి ఉండటం ప్రజా సేవా భావానికి విరుద్ధమని వారు మండిపడ్డారు. ఈ పరిస్థితిపై మండల ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, జిల్లా డిపిఓ అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈరోజు హాజరుకాని లేదా ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై సోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా కూడా ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పలువురు స్థానికులు పేర్కొన్నారు. "సేవలు అందించాల్సిన సచివాలయం మూసివేస్తే మా సమస్యలు ఎవరు వింటారు?" అంటూ ప్రజలు ప్రశ్నించారు.

# బాలల సంపూర్ణ వికాసమే బాలోత్సవ లక్ష్యం



పలమనేరు డిసెంబర్ 6 ( మనసులో మాట) :బాలల పరిపూర్ణ వికాసానికి కృషి చేయటమే లక్ష్యంగా పెట్టుకుని బాలోత్సవాన్ని నిర్వహించారని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం పలమనేరులోని ఓఎల్ ఎల్ పాఠశాలలో పలమనేరు బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.... 3000 మందికి పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలోత్సవ విజయవంతానికి కృషి చేసిన బాలోత్సవకమిటీ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. యుగంధర్ బాబును, కమిటీ సభ్యులను అభినందించారు. పిల్లల్లో దేశభక్తి, విలువలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు తులసినాథం నాయుడు మాట్లాడుతూ.... పిల్లల్లో అంతర్గతంగా ఉన్న శక్తులను బయటకు తీయడానికి ఈ బాలోత్సవం అన్నారు. పిల్లలు ఆసక్తులకు అనుగుణంగా వారిని ముందుకు తీసుకువెళ్లడమే బాలోత్సవ ఉద్దేశ్యం అన్నారు. బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ యుగంధర్ బాబు మాట్లాడుతూ... 3000 మందికి 50 విభాగాలుగా పోటీలు నిర్వహించి 250 మందికి బహుమతులు అందించడంతోపాటు పాల్గొన్న వారందరికీ ప్రశంశాపత్రాలు పుస్తక బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు జీ.వి రమణ, మాధవరెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, సిద్ధార్థ, పుష్ప, హిమజ, నరేంద్రబాబు, సీతారామయ్య, గిరిధర్ మూర్తి, సుదర్శనాచారి, ఆనంద్ బెన్, కుమార స్వామి,పురుషోత్తం, ఆనంద తీర్థరావు, జె. టి. డి ధనంజయ,నరసింహులు, బ్రహ్మానందం, మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, పలమనేరు బాలాజీ, ఎంఈఓ లు వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం,దేవేంద్ర,రజిని, రాజశేఖర్,భాస్కర రామారావు, ఆనంద్ బాబు, తదితరులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



బుక్కరాయ సముద్రంలో అంబేద్కర్ వర్ధంతి దళిత సంఘాల

# ఘన నివాళులు

అనంతపురం జిల్లా, డిసెంబర్ 6 (మనసులో మాట) సింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మహానాయకుడు, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని దళిత సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం దళిత సంఘాల నాయకులు తప్పేట్లతో ర్యాలీగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.కార్యక్రమంలో ప్రసంగించిన ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగాని పల్లి కుల్లాయప్ప మాట్లాడుతూ, "అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని అందించకపోయిఉంటే నేటి దళితుల పరిస్థితి ఎంత దుర్భరంగా ఉండేదో చెప్పలేం. రాజ్యాంగ హక్కుల ద్వారా మన స్వాభిమానాన్ని, మన హక్కులను కాపాడుకుంటున్నాం" అని పేర్కొన్నారు. అలాగే "చట్టం అందరికీ సమానం అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుల్లాయప్ప, ఆదినారాయణ, గట్టురామాంజి నేయులు, బీ.కేస్. ఆనంద్, చిన్న పెద్దన్న, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 69వ వర్ధంతి

పలమనేరు డిసెంబర్ 6 ( మనసులో మాట):శనివారం ఉదయం 10 గంటలకు పలమనేరు పట్టణం అంబేద్కర్ సర్కుల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ ఫ్రంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాణంలో దళిత బడుగు బలహీన వర్గాల ప్రాధాన్యతనిచ్చిన మహినీయుడని స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి రమణమూర్తి,జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు వెంకట రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దేరంగుల సుబ్రహ్మణ్యం, గోవిందస్వామి, మోహన్ గౌడ్, రవి రాజు,నాగరాజు, కృష్ణయ్య,వాసు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 11న వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ



**ధర్మవరం. డిసెంబర్ 6 ( మనసులో మాట)..** నియోజకవర్గంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం డిసెంబర్ 11వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద నిర్వహించబడనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ వాజ్‌పేయి గారి సేవలు, సమగ్ర భారత నిర్మాణానికి చేసిన కృషి, దేశ రాజకీయాలకు అందించిన విలువలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ మహోన్నత నేతకు ధర్మవరం పట్టణంలో కాంస్య విగ్రహ ప్రతిష్ఠ జరగడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని వివరించారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2087 మంది పదో తరగతి విద్యార్థి - విద్యార్థినులకు ఉచిత సైకిల్ పంపిణీ కూడా అదే వేదికపై జరగనున్నట్లు వెల్లడించారు. ఈ మహా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, ఎన్డీఏ కార్యకర్తలు, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా, పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు

# దేశ భక్తిని,సంస్కృతి, సంప్రదాయాలను అలవరచుకోవాలి

### - బాలోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు డిసెంబర్ 6 ( మనసులో మాట):** తమ చిన్నతనం నుంచే విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఓఎల్‌ఎల్ హై స్కూల్ నందు పలమనేరు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బాలోత్సవ పండుగ వేడుకలకు ముఖ్యఅతిథిగా శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు...విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించడమే గాక దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. మంచి క్రమశిక్షణ, నడవడికతో ఉత్తమ పౌరులుగా అందరూ రాణించాలని కోరారు. ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఇలా ఉండగా ఈ బాలోత్సవంలో నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల మందికి పైగా చిన్నారులు హాజరై వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభను కనబరచారు. దీంతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న బాలోత్సవ కమిటీని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోటీలలో విజేతలైన చిన్నారులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, ఎంఈఓ లు బాలసుందరం, వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, కుట్టి,గిరిబాబు, ఖాజా పీర్, నాగరాజు, కృష్ణమూర్తి గౌడు, బి ఆర్ సి కుమార్, నదిమ్, శ్రీనివాసులు,మంజునాథ్, మురళీ, సుధాకర్, వీరప్ప, భాస్కర్ లతో పాటు బాలోత్సవ కమిటీ సభ్యులు తులసీనాధం నాయుడు, యుగంధర్, గిరిధర్ మూర్తి, బాలాజీ,మల్లి చేట్ల దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 69వ వర్ధంతి

### - ధర్మవరం లో ఘన నివాళులు

**ధర్మవరం డిసెంబర్ 6 (మనసులో మాట)..** పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పెద్ద ఎత్తున పూలమాలలు చేర్చి స్థానిక ప్రజలు, నాయకులు నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ధర్మవరం బి.ఎస్.పి ఇన్‌చార్జ్ శ్రీ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "మానవాళికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మూల హక్కులు అందించిన అసలైన సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్ గారు. ఆయన రాజ్యాంగ దాత మాత్రమే కాదు, సామాజిక విప్లవాలకు మూలస్తంభం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ జన సంఘం నాయకులు రాంప్రసాద్, కార్యదర్శి నిడిగల్లి ధను, కర్ణాటక ఇన్‌చార్జ్ సాకే కులాయప్ప మాట్లాడుతూ, "అంబేద్కర్ లేనిదే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాల్లో వెలుగులు ఉండేవి కాదు. ఆయన త్యాగాల ఫలితంగానే మనం నేడు సమాన హక్కులను అనుభవిస్తున్నాము. ప్రతి తరానికి అంబేద్కర్ సిద్ధాంతాలు మార్గదర్శకాలు కావాలి" అని తెలిపారు. అదేవిధంగా రాంప్రసాద్ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇదే ఆయనకు చూపే నిజమైన గౌరవం" అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంఘ ప్రతినిధులు, అనేక మంది బహుజన ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి లక్షణా పూజా

### - గురుస్వామి విజయ్ కుమార్



ధర్మవరం డిసెంబర్ 6 (మనసులో మాట) పట్టణంలోని కేశవ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి విజయ్ కుమార్ ,ఆలయ అధ్యక్షులు బండపల్లి జయప్రకాష్, అయ్యప్ప మాల ధారణ భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా లక్షణార్చన పూజను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భజనలు నడమ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి విజయకుమార్ ఆలయ అధ్యక్షుడు బండ్లపల్లి జయప్రకాష్ మాట్లాడుతూ ఆలయంలో 600 మందికి పైగా కన్య స్వాములచే ఈ లక్షార్చన పూజ అంగరంగ వైభవంగా అందరి సహకారంతో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని , భక్తి మార్గంలో ఉందని తెలిపారు. తొలుత అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక పూజలతో పాటు వివిధ పూలమాలతో అలంకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం గణపతి, నవగ్రహ, శాంతి హోమాలు నిర్వహించామన్నారు. అయ్యప్ప విగ్రహానికి నిర్వహించిన అలంకరణ, లక్షణార్చన పూజ విశేషంగా భక్తాదులను ఆకట్టుకుందని తెలిపారు. ఈనెల ఏడవ తేదీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కార్యక్రమం సాయంత్రం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐదువేల మందికి పైగా భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5,000 మంది అయ్యప్ప మాల ధారణ శిష్య బృందం పాల్గొన్నారు.

# ధర్మవరం డివిజన్ హెచ్‌ఆర్సీసీ నూతన హెచ్ఆర్ సిసిఐ కమిటీ ఏర్పాటు

### - చెరుకూరు గంగయ్య




**ధర్మవరం, డిసెంబర్ 06 (మనసులో మాట)..** పట్టణంలోని ఎన్జీవో హోమ్‌లో శనివారం మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (హ్యూమన్ రైట్స్ కన్సర్వేషన్ కౌన్సిల్ - హెచ్ ఆర్ సి సి ఐ) ధర్మవరం డివిజన్ నూతన కమిటీ ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చెరుకూరు గంగులయ్య మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం సభ్యులు క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేయాలని, ఎక్కడైనా మానవ హక్కులకు భంగం కలిగిన సందర్భంలో ముందుండి స్పందించాలని సూచించారు. ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో హెచ్‌ఆర్సీసీ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు.

**ధర్మవరం డివిజన్ నూతన కమిటీ:**

గౌరవ అధ్యక్షులు: - శ్రీ జి. కొండయ్య (ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, రిటైర్డ్)

కమిటీ సభ్యులు:

1. కోట్ల వంశీ - డివిజన్ చైర్మన్
2. పేరూరు రామాంజులు - వర్కింగ్ చైర్మన్
3. ఇల్లూరు ఒబులేసు - జనరల్ సెక్రటరీ
4. మద్దెల ఈశ్వర్ - జాయింట్ సెక్రటరీ-1
5. గడ్డం శ్రీనివాసులు - జాయింట్ సెక్రటరీ
6. చందమూరు పోతలయ్య జాయింట్ సెక్రటరీ-3
7. శ్రీనివాసులు, గౌరవ సభ్యులు,
8. సాకే శ్రీదేవి - మహిళా చైర్‌పర్సన్,
9. చౌడప్ప - కనగానపల్లి మండల చైర్మన్
10. బి. ఆదిశేషు - ధర్మవరం మండల చైర్మన్

జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య ఆధ్వర్యంలో పై కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. డివిజన్ చైర్మన్ వంశీ మాట్లాడుతూ నాకు ఈ పదవిని ఇచ్చినందుకు శీర్ష వహించి జిల్లా చైర్మన్ చెరుకూరు గంగయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా కానీ ప్రజలలో మమేకమై సమస్త కు ఎటువంటి ఆరోపణలు రాకుండా ప్రజలకు న్యాయం చేసే విధంగా పోరాడుతానని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ చైర్మన్ కోట్ల మల్లికార్జున జనరల్ సెక్రెటరీ కోటకొండ కిష్టప్ప జిల్లా జాయింట్ సెక్రెటరీ నాగేంద్ర కురుకుంట గోవిందు మహిళా అధ్యక్షురాలు అంజలి ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం

**పలమనేరు డిసెంబర్ 6( మనసులో మాట) :** మదర్ తెరిసా డిగ్రీ కళాశాల పలమనేరు ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు ఏడవ రోజు లో భాగంగా శనివారం ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా మేలుమాయి గ్రామంలో ఉన్న హైస్కూలు, ప్రైమరీ హెల్త్ సెంటర్, సచివాలయం పరిసర ప్రాంతాలలో దాదాపు 200 మొక్కలు నాటారు. ఈ ప్రోగ్రాం నందు కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైపస్ వ్యాధి పై ప్రజలకు అవగాహన - మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్



**ధర్మవరం డిసెంబర్ 6 (మనసులో మాట)..** మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చిన పేషంట్లకి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూఈ వ్యాధి రికెట్ సియా అనే బ్యాక్టీరియా ద్వారా వచ్చునని ఈ బ్యాక్టీరియా మైట్స్ అనగా పిడుదులు, చిడుములు వంటి వాటిలోఉండునని తెలియజేశారు. రికెట్సియా బ్యాక్టీరియా ఉన్న మైట్స్ మనిషిని కుట్టినప్పుడు కుట్టిన పది రోజుల్లో ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి మనిషి నుంచి మనిషికి వ్యాపించదని తెలియజేశారు. ఈ వ్యాధి వచ్చినప్పుడు తీవ్రమైన తలనొప్పి ,జ్వరము, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శరీరంపై దద్దుర్లు, మైట్స్ కుట్టిన చోట నొక్కబడినట్లు ఎర్రటి పుండు ఏర్పడి నల్లటి పెచ్చుల తో కూడి ఉండును అని తెలిపారు. ఈ వ్యాధిని రక్తపరీక్ష చేయడం ద్వారా గుర్తించ వచ్చునని తెలియజేశారు. ఈ వ్యాధికి సంబంధించి అన్ని గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స ఉచితంగా లభించు నని తెలియజేశారు. అలాగే ఎలుకలు, చుంచు ఎలుకలు సంచరించే ప్రాంతములను మూసివేయాలని, అలాగే పొలాల్లో గడ్డి కోయు వారు చేతులకు, కాళ్ళకి రబ్బర్ చెప్పులు, గ్లౌజెస్ ధరించడం ద్వారా మైట్స్ కాటు నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , రోగులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ - కమిషనర్



**పలమనేరు డిసెంబర్ 6( మనసులో మాట):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పలమనేరు పట్టణంలోని పద్మశ్రీ సర్కుల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ అంబేద్కర్ హక్కులను అమలు చేయాలన్నారు. ఆయన బాటలో నేటితరం యువత పయనించాలన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి సందర్శించడం జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, జనతా బజార్ అధ్యక్షులు ఆర్.వి బాలాజీ,కౌన్సిలర్ బిఆర్సి కుమార్, పట్టణ అధ్యక్షులు కుట్టి, ఏరియా ఆసుపత్రి చైర్మన్ నాగరాజ్, గిరి, సుబ్రహ్మణ్యం గౌడు,ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 7 డిసెంబర్ 2025


# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

- హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట



**హైదరాబాద్, డిసెంబర్ 6:** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోశీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# తెలంగాణ భవితకు బాట

# గ్లోబల్ సమ్మిట్



- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్షిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబరు 6 (మనసులో మాట):**

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్‌కు సంబం ధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలిరోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్‌పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబరు 6:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

## ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

ఆఫ్రికాలోని మాలిలో ఘటన

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. .ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు.



# దోచుకున్నది చాలదా!

## మళ్లీ దోచుకుందామనా?

- గతంలో ఎవరినైనా దగ్గరకు రానిచ్చావా కేసీఆర్?
- ఇప్పుడేమో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లపై ప్రేమ
- బీఆర్ఎస్‌కు అతి పెద్ద శత్రువు కేటీఆర్
- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండకు నీరందిస్తాం
- దేవరకొండ సభలో సీఎం రేవంత్

"జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్‌కు మీ కొడుకు కేటీఆరే గుదిబండ అని.. కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్ఎస్‌ను బొందపెడుతూనే ఉంటారని కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం అన్నారు. దేవరకొండ బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్.. ఇద్దరు సర్పంచులను, వార్డు మెంబర్లను కేసీఆర్ పిలిపించుకుని మాట్లా డారని.. గతంలో కేసీఆర్ ఎవరితోనైనా మాట్లాడేవారా అని ప్రశ్నిం చారు. మళ్లీ మనదే రాజ్యం అంటున్నారని, ఇప్పటిదాకా దోచుకు న్నది చాలలేదా కెసిఆర్ అని విమర్శించారు. పదేళ్లలో గడీలు కట్టుకుని ప్రజలకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు."

**దేవరకొండ, డిసెంబరు 6 (మనసులో మాట):**

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ సీజన్ 2 ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ఈ ఈవెంట్‌కి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ హాజరయ్యారు. ఈ ఈవెంట్‌కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయి సల్మాన్‌ఖాన్‌తో కూర్చొని వీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి - సల్మాన్‌ఖాన్‌తో ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, డిసెంబర్ 6:** చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు.



# ఉప ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల భేటీ

## తెలంగాణ రైజింగ్‌పై చిరు,నాగ్‌లతో చర్చ

**హైదరాబాద్, డిసెంబరు 6:** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సినీ నటులు చిరంజీవి, నాగార్జునలతో పాటు పలువురు ప్రముఖులు శనివారం ప్రజాభవన్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై భట్టితో చర్చించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని వారిని భట్టి విక్రమార్క ఆహ్వానించారు. తప్పకుండా వస్తామని చిరంజీవి, నాగార్జున చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ – మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మాణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయల కల్పనపై చర్చించనున్నారు.అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్ అనేది ఒక ఎకానిమిక్ సమ్మిట్ అని వివరించారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైసింగ్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ అంత కలిసి కూర్చొని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తెలంగాణ రైసింగ్ సమ్మిట్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో వివిధ దేశాల నుంచి వచ్చే ప్రముఖ ఎకానమిస్ట్‌లు ప్రసంగిస్తారని తెలిపారు.అలాగే తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని వివరించారు. ఆయా డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన కార్యక్రమాలను మంత్రులు చూసుకుంటారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో అనేక మంది ఎక్స్‌పర్ట్స్ పాల్గొంటారని వివరించారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు క్లోసింగ్ సెర్మనీ ఉంటుందని తెలిపారు. ఈ సెర్మనీలో ఎవరెవరు పాల్గొంటారనే విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మళ్లీ తెలియచేస్తామని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 డెలిగేట్స్ వస్తున్నారని వివరించారు. అమెరికా నుంచే 46మంది ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌కు తెలుగు రాష్టాల్లోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్వయంగా అధికారులు వెళ్లి ఆఫీషియల్‌గా పిలుస్తారని

# మహానటి సావిత్రికి మరణం లేదు

## మంచి సినిమాలు తీస్తే అంతా ఆదరిస్తారు

## సావిత్రి మహోత్సవంలో వెంకయ్యనాయుడు

**హైదరాబాద్, డిసెంబరు 6 :** మహానటి సావిత్రికి మరణం లేదని, ఆమె చరిత్ర అజరామరమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. చిత్రపరిశ్రమ ఉన్నంత వరకు ఆమె జీవిస్తూనే ఉంటుందని అన్నారు. 'మహానటి' సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన అనేక విషయాలపై మాట్లాడారు. మహానటిగా ప్రేక్షకాభిమానం సొంతం చేసుకున్న



సావిత్రి 90వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పిస్తున్నా. 'సావిత్రి మహోత్సవం' అని ఈ కార్యక్రమానికి మంచి పేరు పెట్టారు. సావిత్రి జీవితం నుంచి ఎన్నో విషయాలు నేటితరం నేర్చుకోవచ్చు. నటిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆమె పాటుపడ్డారు. నేటి సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం తగ్గిపోతోంది. కుటుంబ విలువలు ఉన్న సినిమాలు రావడం లేదు. అభినయం ప్రదర్శించే కథానాయికలను వేళ్ల మీద లెక్క పెట్టి చెప్పవచ్చు. ప్రస్తుతం ఒకరిద్దరు అలాంటి నటీమణులు ఉన్నా, వారికి తగిన అవకాశాలు రావడం లేదు. సినీ ప్రముఖులు ఈ దిశగా ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. తెలుగు సాహిత్యంలో ఉన్న ఎన్నో కథలను దర్శక–నిర్మాతలు ధారావాహికల రూపంలో నేటి తరానికి అందించాలని కోరారు. ఈటీవీ విన్ 'కథాసుధ' పేరుతో చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సినిమా వ్యాపారమే అయినా, అది కళాత్మకమని నిర్మాతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.. 'మహానటి' మూవీని అద్భుతంగా తీశారు. అశ్వనీదత్ కుమార్తెలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్‌కు నా అభినందనలు. మంచి సినిమా ఉంటే నాతో సహా అందరూ చూస్తారు. దగ్గుబాటి రానా నిర్మించిన '35: చిన్న కథ కాదు', దిల్‌రాజు కుమార్తె హన్షిత నిర్మించిన 'బలగం', కొణిదెల నిహారిక 'కమిటీ కుర్రాళ్ళు', సుకుమార్ కుమార్తె సుప్రీతి 'గాంధీతాత చెట్టు' ఇలా ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవడంతో పాటు, అవార్డులు సొంతం చేసుకున్నాయన్నారు.మన జీవనంలో అత్యంత చౌకగా లభించే వినోదం సినిమా. అప్పటి సినిమాల్లో హీరో–హీరోయిన్ ఒకరినొకరు తాకకుండా శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకిన, గోకినా ఏం జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది. సావిత్రిలాంటి నటికి మరణం లేదు. ఆమె మంచితనం కూడా చిర యశస్సు అందించింది. సినిమా వినోదం పాటు, సందేశానికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. సందేశాత్మక సినిమాలు ఎవరు చూస్తారని అందరూ అనుకుంటున్నారు. రామోజీరావుగారు తీసిన సందేశాత్మక సినిమాలు ఆడలేదా? నేటి దర్శక–నిర్మాతలు ఆ అభిప్రాయాన్ని మార్చుకుని, కళాత్మక సినిమా తీయాలని కోరుకుంటున్నాఅని వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి తదితర నటులు, సావిత్రి కూతురు విజయచాముండేశ్వరి పాల్గొన్నారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- ఇక్కడి పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబరు 6:** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా

## కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!


## సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి



**హైదరాబాద్, డిసెంబర్ 6:** వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఇక విపక్షాలు అయితే ప్రభుత్వ అసమర్థత వల్లే కేంద్రం రాష్ట్రానికి సరిపడా యూరియాను సరఫరా చేయలేదని దుమ్మెత్తిపోశాయి. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈ సారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈ–పాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల.. అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం.. ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల మెట్రిక్ టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.

# రెండేళ్లుగా మా మీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

- అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్
- సీఎం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబరు 6:** రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్దం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్దమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్దమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలో మీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదేపదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్–ఎల్‌బీసీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవ డం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమిషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

# పెరుగుతున్న చలి

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగత్రలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

# గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్

- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- డిసెంబర్ 8, 9న 'భారత్ ఫ్యూచర్ సిటీ' వేదికగా సమ్మిట్
- మంత్రి పొంగులేటి



తెలంగాణ ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా

**హైదరాబాద్, డిసెంబర్ 6 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### అభివృద్ధి చెందిన దేశాలతోనే పోటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్ – 2047 విజన్'తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

### 2047 విజన్ లక్ష్యాలు

ఈ సమ్మిట్‌లో గడిచిన రెండు సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ లక్ష్యాలు ఆలోచనలను వివరించబోతున్నట్లు మంత్రి తెలిపారు. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలి. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు నేడు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇండిగో విమానాల రద్దు ప్రభావం అతిథుల రాకపోకలపై ఏమాత్రం చూపదని, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని ఆయన వెల్లడించారు.

# భారతీయ సంస్కృతికి యోగా ప్రతీక

- రాష్ట్ర పతక విజేతలకు మంత్రుల అభినందన
- జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని మంత్రులు బండి సంజయ్ పొన్నం ప్రభాకర్ ఆకాంక్ష
- యోగా సాధనతో ఆధ్యాత్మిక జ్ఞానం: మంత్రి పొన్నం ప్రభాకర్
- యోగను స్పోర్ట్స్ కోటాలో చేర్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**కరీంనగర్, డిసెంబర్ 06 (మనసులో మాట):**

భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి యోగా ప్రతీక అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారులను ఆయన అభినందించారు. ప్రపంచానికి భగవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయడంలో చేస్తున్న కృషి ఎనలేనిదని బండి సంజయ్ పేర్కొన్నారు. జాతీయస్థాయిలో కూడా పతకాలు సాధించాలని క్రీడాకారులను కోరారు. రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందని వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహదపడుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాంచిలో ఈ నెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వి. అంజనీ కుమార్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి. స్వరూప చారి, బండ రమణారెడ్డి, యోగా కోచ్‌లు కిష్టయ్య, ఆనంద కిషోర్, ప్రవీణ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజానికి కృషి చేద్దాం

- ప్రజలు లంచం ఇవ్వొద్దు.. ధైర్యంగా నిలదీయాలి
- అవినీతి ఫిర్యాదుల కోసం 1064 సహాయక కేంద్రం
- పోస్టర్ ఆవిష్కరించిన సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి, డిసెంబర్ 06 (మనసులో మాట):**

అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేటులోని తన చాంబర్‌లో అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అవినీతి తీవ్రమైన నేరమని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ లంచం ఇవ్వకూడదని అన్నారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో, ఇవ్వడం కూడా అంతే నేరమని స్పష్టం చేశారు. ప్రజలు ధైర్యంగా అవినీతిపై నిలదీయాలని సూచించారు. నిజాయితీగా పనిచేసేవారే వీరులని, అవినీతి అనేది తప్పుడు మార్గమని, సమాజంలో పారదర్శకతకు ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా తోడ్పడాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా అవినీతి ఘటనలను గమనించిన వెంటనే 1064 సహాయక కేంద్రానికి సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో అవినీతి నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవినీతి రహిత పాలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఏసీబీ) ఉప పర్యవేక్షణాధికారి కె. సుదర్శన్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

- మత పెద్దలు కీలక పాత్ర పోషించాలి
- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**నిజామాబాద్, డిసెంబర్ 06 (మనసులో మాట):**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో – బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా, జిల్లా మహిళా–శిశు –వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె. రసూల్ బీ నేతృత్వంలో బాల్య వివాహాల నిర్మూలనపై అన్ని మత పెద్దలతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, బాల్య వివాహాలను అరికట్టడంలో మత పెద్దలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. పిల్లల వయస్సు నిర్ధారణలో తప్పుడు ఆధార్ పాన్ కార్డులు సమర్పించే ఘటనలు పెరుగుతున్నాయని, బాల్యవివాహ నిషేధ చట్టం %–% 2006 ప్రకారం కఠినమైన శిక్షలు ఉన్నాయని ఆయన తెలిపారు. తప్పుడు సమాచారాన్ని మత పెద్దలు గుర్తించి సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె. రసూల్ బీ మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనలో మహిళా–శిశు సంక్షేమ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడంలో మత పెద్దల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఏ ఆర్ కే ఎడ్యుకేషన్ సొసైటీ సునీత బాల్య వివాహాల నిర్మూలనపై మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమెన్ కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, అలాగే డి ఎం డబ్ల్యూ ఓ కృష్ణవేణి, ఎండోమెంట్స్ శాఖ నుండి ఈ ఓ, ఏఆర్‌కే ఎడ్యుకేషన్ సొసైటీ నుండి సునీత, ప్రాజెక్ట్ సి డి పి ఓ లు, సూపర్వైజర్లు, ఐ సి పి ఎస్, చైల్డ్ లైన్ యూనిట్, సఖి టీం, పోషణ అభియాన్ టీం తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు మధ్యప్రదేశ్
# సీఎంకు ఆహ్వానం

**మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తో మంత్రి తుమ్మల భేటీ**

**డిసెంబర్ 8 నుంచి భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్**



**హైదరాబాద్, డిసెంబర్ 6 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తుమ్మల ఈరోజు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 8వ తేదీ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ సమ్మిట్ జరగనుంది. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలు, 2047 విజన్ పై చర్చించేందుకు ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కీలక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ మంత్రి తుమ్మల, మోహన్ యాదవ్ కు ఆహ్వాన పత్రాన్ని అందించారు.

## ఎన్నికల నిబంధనలు
# పక్కాగా పాటించాలి

**ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన కలెక్టర్**




**హన్మకొండ, డిసెంబర్ 06 (మనసులో మాట):**

పున్నేలు క్రాస్ వద్ద ఉన్న స్టాటిక్ సర్వైలెన్స్ టీం (ఎస్.ఎస్.టి) చెక్ పోస్ట్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు, ఎం.సి.సి. (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలు, వాహనాల పర్యవేక్షణ, అనుమానాస్పద రవాణా నివారణపై అధికారులు సక్రమంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారో లేదో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్‌కు సంబంధించిన రికార్డును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రతిరోజు వాహన తనిఖీలు చేపడుతున్నారా అని అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, నియమావళి ప్రకారం ప్రతి వాహనాన్ని నిఖార్సుగా తనిఖీ చేసి, ఎలాంటి అనుమానాస్పద రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పోలింగ్ కేంద్రాలు, రేషన్ దుకాణాల ఆకస్మిక తనిఖీ



**నిజామాబాద్, డిసెంబర్ 06 (మనసులో మాట):**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి నవీపేట్ మండలం అభంగపట్నం, ఎడపల్లి మండలం జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం సందర్శించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్ వార్డు స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నిక జరపాలని, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మౌలిక వసతుల కల్పన: ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ: పోలింగ్ ముగిసిన తరువాత జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించాలని, కోరంను సరిచూసుకుని ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ: జానకంపేటలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కూడా సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్క్‌లు) ఏర్పాటు చేసి, ఓటర్లకు వారి పోలింగ్ కేంద్రం పరిధి గురించి వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

అనంతరం కలెక్టర్ ఎడపల్లి మండలం నెహ్రూ నగర్‌లోని రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం సజావుగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. నిల్వల కేటాయింపు: రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్‌కు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అంబేద్కర్ 69వ వర్ధంతి

ఘనంగా నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 06 (మనసులో మాట):**

విశ్వవిజ్ఞాని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ తార్నాక డివిజన్, లాలాపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశంలో ఉన్న బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులను రాజ్యాంగంలో కల్పించి, మన జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన ఆశయాలను ఎవరూ మరచిపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జై భీమ్ సంఘం సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**కొత్తూరు, డిసెంబర్ 06 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ బొంరాస్‌పేట్ మండలం కొత్తూరు గ్రామములో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్‌కు వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి, టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంటర్ ఇన్‌చార్జిలకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులు పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని పేర్కొన్నారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరిని తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా యంత్రాంగం అందరూ అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌తో పాటు డీ ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు ప్రజల ఆశీర్వాదం

నాలుగు సర్పంచు స్థానాలు ఏకగ్రీవం

ప్రతిపక్ష పార్టీగా విజయం శుభ పరిణామం

గత అభివృద్ధిని ఆదరించిన ప్రజల విశ్వాసాన్ని నిలబెడతాం

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా, డిసెంబర్ 06 (మనసులో మాట):**

వనపర్తి నియోజకవర్గంలోని మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున తాము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీగా నాలుగు సర్పంచు స్థానాలను ఏకగ్రీవంగా సాధించడం ప్రజల ఆశీర్వాదం అని, ఇది శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం వారి సమస్యల పట్ల స్పందించినందుకు ప్రజలు బీఆర్ఎస్ పార్టీయే తమకు అండ అని నమ్మి ఈ నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారని నిరంజన్ రెడ్డి అన్నారు. తమ పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామీణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని తమ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తామని మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, గత ప్రభుత్వ పథకాలను గుర్తు చేసి, ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత

**దౌల్తాబాద్ మండలం, డిసెంబర్ 06 (మనసులో మాట):**

త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ప్రజలకు భద్రతపై భరోసా కల్పించేందుకు వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో పోలీసుల ప్రత్యేక బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కొడంగల్ సీఐ ఎన్. శ్రీధర్ రెడ్డి, కొడంగల్ ఎస్సై సత్యనారాయణ, స్థానిక దౌల్తాబాద్ ఎస్సై బి. రాజ్ కుమార్ ప్రత్యేక బలగాల ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల కేంద్రం బిచ్చల గ్రామములో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఉండడానికి, భయాందోళనకు గురి కాకుండా ఉండడానికి, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలలో పాల్గొనడానికి "మేము ఉన్నాము" అని ప్రజలకు భరోసా ఇవ్వడానికి పోలీసుల తరఫున ఈ కార్యక్రమం చేపట్టారు.

# అంబేద్కర్ అడుగుజాడలే మనకు శిరోధార్యం

- పలువురు వక్తల ఉద్ఘాటన



**ఖమ్మం, డిసెంబర్ 06 (మనసులో మాట):**

రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడలే మనకు శిరోధార్యం అని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎల్.హెచ్.పి.ఎస్ (లంబాడీ హక్కుల పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన ఖమ్మంలో ఒక సభ జరిగింది.

### సామాజిక న్యాయం, సంస్కరణల దార్శనికుడు

సభలో పాల్గొన్న వక్తలు అంబేద్కర్ సేవలను కొనియాడారు. ప్రజల అభివృద్ధికి పలు సంస్కరణ చర్యలు చేపట్టిన దూరదృష్టి ఆయనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం ఆయన అనేక చట్టాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. దళిత బడుగు బలహీన మహిళ వికాసం: భాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విజయ కుమారి మాట్లాడుతూ, దళిత బడుగు బలహీన మహిళల వికాసానికి పాటుపడ్డ అంబేద్కర్ ఆలోచనలే మన జీవితాలకు మార్గదర్శకత్వ అడుగుజాడలని కొనియాడారు. రాజ్యాంగ పరిరక్షణ: సామాజికవేత్త డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ మాట్లాడుతూ, నేటి పరిణామాలను ముందే ఊహించిన మేధావి అంబేద్కర్ అని, రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే మనం ప్రస్తుతం చూస్తున్న సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని అన్నారు. దార్శనికత: సామాజిక ఉద్యమ నాయకుడు గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ, కేవలం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మాత్రమే కాక, పలువురి సామాజిక అభివృద్ధికి కృషి చేసి, అందుకు అనుగుణంగా చట్టాలను రూపొందించిన దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు.

### మహిళా అభ్యున్నతి హక్కులు

వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ, మహిళ అభ్యున్నతి గురించి కూడా స్త్రీ పురుష వివక్షత రానీయకుండా, ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. అడ్వకేట్ షేక్. నజీమా మాట్లాడుతూ, ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ ప్రజాస్వామ్య పరిపుష్టికి బలమైన చట్టాలను రూపొందించారని అన్నారు.

### అభివృద్ధి బాటలో అడుగులు

డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు ముందుచూపు వల్లనే తమలాంటివారు ఉన్నత స్థాయికి ఎదిగారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ, రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ కారణంగానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి బాటలో ప్రయాణిస్తున్నాయని కొనియాడారు.

### నివాళులు గేయాలాపన

తొలుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఇతర మహానాయకులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య, భూక్య జ్యోతి, కలకోట స్పందన, సరోజన, త్రివేణి, కృష్ణవేణి, నాగేంద్ర, సువర్ణ, అలివేణి, లక్ష్మి, రంగమ్మ, రేణుక, ప్రమీల, ఝాన్సీ, షరీఫా బేగం, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, పగిడిపల్లి నాగేశ్వరరావు, జి. అర్జున, లక్ష్మీపతి రాజు, చింతమల్ల వెంకన్న, దా మల్ల వెంకటేశ్వర్లు, లింగాల రవికుమార్ పాల్గొన్నారు. కళాకారుల జేఏసీ కన్వీనర్ పమ్మి రవి సాంస్కృతిక బృందం సభ్యులు బద్రి, గురవయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై రచించిన గేయాలను ఆలపించారు.

# హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయం

- ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం, డిసెంబర్ 06 (మనసులో మాట):**

పోలీసు శాఖలో హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హెూంగార్డు అధికారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పరేడ్‌లో పాల్గొన్న ఆరు (06) హెూంగార్డు ప్లాటూన్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు అధికారులు అందిస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. వరదలు సంభవించినప్పుడు, ఎన్నికల సమయంలో రోజువారీ విధులలో హెూంగార్డు అధికారులు అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజలకు రక్షణ కల్పించడంలో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు, పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు.

### సంక్షేమానికి భరోసా

హెూంగార్డు అధికారుల సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు (02) హెూంగార్డు అధికారులకు, రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా ఎస్పీ బహుమతులను అందజేశారు. విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందించారు. హెూంగార్డ్స్ రైజింగ్ డే కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ నరసింహారావు ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఆర్ఐలు హెూం గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా హెూం గార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల్లో ఆత్మ విశ్వాసం పెరగాలి

ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి

కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, డిసెంబర్ 06 (మనసులో మాట):**

మహిళలపై హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న అంతర్జాతీయ ప్రచారోద్యమం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కీలక సూచనలు చేశారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం మహిళల్లో పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సఖి కేంద్రం, జిల్లా మహిళా శిశు వికలాంగుల వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుటుంబం నుంచి కార్యాలయం వరకు సురక్షిత వాతావరణం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలపై హింస నిర్మూలన కోసం సమాజమంతా ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కుటుంబం నుంచి కార్యాలయం వరకు ప్రతి స్థాయిలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఆలోచనల్లో మార్పు అవసరం: అవగాహన కార్యక్రమాలు కేవలం రూపచిత్రాలుగా కాకుండా, ప్రతి ఒక్కరి ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చే దిశగా సాగాలని కలెక్టర్ సూచించారు. హక్కులపై అవగాహన: మహిళలు చైతన్యవంతులై తమ హక్కులపై అవగాహన పెంచుకున్నప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు వెంటనే సహాయం పొందేందుకు సఖి కేంద్రం, మహిళా హెల్ప్‌లైన్ 181 వంటి సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలికలు వివిధ హెూదాల్లో మహిళలు నిర్వర్తించే బాధ్యతలను ప్రతిబింబించే ప్రదర్శనలు అందించారు. కోలాం ఆశ్రమోన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు మహిళలు ఎదుర్కొనే సవాళ్లు వాటిని అధిగమించే ధైర్యాన్ని నాటిక రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సలోని, డీడబ్ల్యుఓ మిల్కా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎనాల నాగేశ్, సీడబ్ల్యూసీ ఛైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర్ మృతికి సీఎందే బాధ్యత

- కాంగ్రెస్ బీజేపీ మధ్య చీకటి ఒప్పందం
- జీవో 9 నుండి 46కు మార్పు
- స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు 17%కు కుదింపు
- ఆత్మహత్యలు వద్దు, కొట్లాడి సాధించుకోవాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య

**ఖమ్మం, డిసెంబర్ 06 (మనసులో మాట):**

బీసీ రిజర్వేషన్ల కుదింపు కారణంగా సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు సీఎం రేవంత్ రెడ్డియే ప్రధాన ముద్దాయి అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆరోపించారు. రెండో ముద్దాయి బీజేపీ అధిష్టానమని ఆయన పేర్కొన్నారు. శనివారం ఈశ్వర చారి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని బత్తుల సోమయ్య గుర్తు చేశారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో 9ని జారీ చేసి, మరోవైపు బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకొని, ఆ జీవోను రద్దు చేశారన్నారు. 50 శాతం రిజర్వేషన్ పరిధిలో ఎన్నికలు జరిపించేందుకు మరోసారి జీవో 46ను తీసుకురావడం ద్వారా కేవలం 17 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు అయ్యాయని ఆయన విమర్శించారు. క్షేత్ర స్థాయిలో కూడా కేవలం అగ్రవర్ణాలు మాత్రమే పరిపాలన చేయాలని కుట్రతో ఈ రిజర్వేషన్ నాటకాన్ని ఆడారని ఆరోపించారు.

### ఆత్మహత్యలు పరిష్కారం కాదు

తెలంగాణ ఉద్యమంలో కూడా బీసీ బిడ్డ శ్రీకాంత చారి ఇదేవిధంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడని బత్తుల సోమయ్య గుర్తు చేశారు. ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం శ్రీకాంత్ చారి కుటుంబాన్ని ఇతర అమరవీరుల కుటుంబాలను విస్మరించడమే కాకుండా, తెలంగాణ ఉద్యమకారులకు బదులు తెలంగాణ ద్రోహులను అందలం ఎక్కించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి అగ్రకులం బడుగు బలహీన వర్గాలను తమ రాజకీయాలకు పావులుగా వాడుకుంటుందని, కాబట్టి ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడొద్దని హితవు పలికారు. ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలు చేసి ఏ విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో, రిజర్వేషన్లను కూడా అలాగే కొట్లాడి సాధించుకోవాలని తెలిపారు.

### బీసీల రాజ్యాధికార సాధనతోనే...

బీసీల రాజ్యాధికార సాధనతోనే బీసీలతో పాటు బడుగు బలహీన వర్గాల సాధికారత సాధ్యమవుతుందని బత్తుల సోమయ్య అన్నారు. ఈ అంశంపై రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లాలో ఒక మంత్రి అనుచరగణం బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తితో బలవంతంగా మూత్రం తాగించడం నిజాం కాలం నాటి దేశ్‌ముఖ్‌ల పాలనను తలపిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, బీసీ సంఘాల నాయకులు సంఘటిత పోరాటాలకు కదలి రావాలని పిలుపునిచ్చారు.

### కుటుంబానికి నష్టపరిహారం డిమాండ్

సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబానికి వంద గజాల స్థలాన్ని కేటాయించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బత్తుల సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పాలకుర్తి కృష్ణ, అంబాల రామారావు, కుక్క సత్యం, అంగిడి బిక్షం, షేక్ అఫ్జల్, తునికి పాటి చారి, కర్రీ ముత్తయ్య, జంపాల అంజయ్య, కే. గురవయ్య, బొల్లికొండ పాపయ్య, వడితియా రాజేష్ నాయక్, వడ్డే పోయిన వెంకటేశ్వర్లు, తీగుళ్ల గోవింద్, మీగడ రామారావు, పద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, డిసెంబర్ 06 (మనసులో మాట)::** దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా బీఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని, మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న తో గౌరవించడం జరిగిందని తెలిపారు. దేశ ప్రజల గుండెల్లో బాబాసాహెబ్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన విత్తన చట్టంతో వ్యవసాయ రంగంలో పారదర్శకత



**ఆసిఫాబాద్ టౌన్:** నూతన విత్తన చట్టంతో వ్యవసాయ రంగంలో పారదర్శకతతో పాటు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటాయని జిల్లా వ్యవసాయ అధికారి బోర్ కుట్టు వెంకట్ అన్నారు. నూతన విత్తన చట్టం 2025పై వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లకు శనివారం జనకాపూర్ రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త విత్తన చట్టంలో చోటుచేసుకుంటున్న మార్పులను డీలర్లకు వివరించారు. విత్తన చట్టం 1966తో పోల్చి కొత్త చట్టంలోని నిబంధనలు, మార్పులు, బాధ్యతలను స్పష్టం చేశారు. కొత్త చట్టంపై డీలర్లకు ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈమెయిల్, జిల్లా వ్యవసాయ అధికారికి రాతపూర్వకంగా ఈనెల 11లోగా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు మనోహర్, మిలన్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.



# ఏఐసీసీ ఇంచార్జి నుంచి బోరంచుకు పిలుపు

## త్వరలోనే పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామనే హామీ

**ఆదిలాబాద్:** ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలు, అభివృద్ధి, పలు అంశాలపై చర్చించిన అనంతరం మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. గత 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకొని ప్రజా సమస్యలపై పోరడుతూ పార్టీ కోసం పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డికి పార్టీలో సమూచిత స్థానం కల్పిస్తామని హామీచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేయాలని సూచించారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నట్లు బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



# ఎస్ఆర్ డిజి స్కూల్‌లో ఫ్యాషన్ పరేడ్

**కరీంనగర్:** స్థానిక అశోక్‌నగర్‌లోని ఎస్‌ఆర్ డిజి స్కూల్‌లో శనివారం ఫ్యాషన్‌పరేడ్‌నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, ప్రదర్శనలిచ్చారు. పిల్లలతో పాటు తల్లిద్రండులు ఇందులో పాలుపంచుకున్నారు. తమ పిల్లలతో వారు కూడా ర్యాంపుపై వాక్‌చేసి, అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్‌స్కూల్స్‌జోనల్‌ఇన్‌చార్జి శశిధర్ మాట్లాడుతూ ప్రతి శనివారం పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇది విద్యార్థుల నైపుణ్యాలను పెంచడానికి సహాయపడు తుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అన్ని విధాలుగా వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రజల సేవే ఎంఐఎం లక్ష్యం



**కరీంనగర్, డిసెంబర్ 6:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం వారి ఇంటి వద్దకు ఇబ్బంది కలగకుండా చేరవేయడం కోసం నగరంలోని 59 డివిజన్ ముకరంపుర ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం తాజా మాజీ కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటుచేసిన ఆటోలను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జెండా ఊపి ప్రారంభించారు. ఇదే డివిజన్లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సైడ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం పనులను సైతం గులాం అహ్మద్ హుస్సేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కుల మతాలకు తేడా లేకుండా సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముకరంపుర ప్రాంతంలో ఉచితంగా రేషన్ బియ్యం తమ గమ్యస్థానానికి చేరుకునే విధంగా తన సొంత ఖర్చులతో డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఆటోలను ఏర్పాటు చేయడంపై అఖీల్ ఫిరోజ్ ను అభినందించారు. ముకరంపురా ప్రాంత వాసుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సైట్ డ్రైనేజీ నిర్మాణం కోసం సిసి రోడ్డు నిర్మాణం కోసం సుమారు కోటి రూపాయల ను మంజూరు చేయించి, నిర్మాణ పనులు చేపట్టడం వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి పూనుకోవడం హర్షనీయమన్నారు. ఇదే ఎంఐఎం పార్టీ నీతి నిజాయితీ నిబద్ధత ప్రజాసేవకు దార్శనికతకు మారుపేరుగా నిలుస్తుందన్నారు. ఎంఐఎం పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ఈకార్యక్రమంలో..ఎం.ఏ మాజిద్ ఉస్మాని, హాజీ ఉస్మాని, బలరాం, అమాన్ అబ్బాస్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పోతపల్లిలో చోరీ

**పెంచికల్ పేట్:** మండలంలోని పోతపల్లి గ్రామంలో జరిగిన చోరీ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించారు. ఎస్సై అనిల్ కుమార్ నేతృత్వంలో క్లూస్ టీం ఘటనాస్థలాన్ని పరిశీలించి, కీలక ఆధారాలను సేకరించారు. ఎస్సై వివరాల ప్రకారం, పోతపల్లి గ్రామానికి చెందిన దుర్గం భారతి (భర్త బిక్కయ్య) అనే మహిళ గత అక్టోబర్ నెలలో ఖమ్మంకు వెళ్లారు. శనివారం ఆమె తిరిగి గ్రామానికి వచ్చిన తర్వాత ఇంట్లో చోరీ జరిగినట్లు గమనించారు. వెంటనే బీరువాను పరిశీలించగా, అందులో ఉన్న పావు తక్కువ 2 తులాల బంగారం కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో బాధితురాలు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు చేయగానే, ఎస్సై అనిల్ కుమార్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ సహాయంతో సంఘటన స్థలంలో వివరాలు సేకరించి, అనుమానితుల వేలిముద్రలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ, కేసు దర్యాప్తును వేగవంతం చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు.






# పాఠశాలకు బెంచీలు విరాళం

**తాండూర్:** మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సిరిపురం సుజాత, సోదరుడు సత్యనారాయణలు వారి తండ్రి చిన్నయ్య జ్ఞాపకార్థం రూ.22వేల విలువ గల బెంచీలు, కుర్చీలు, పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు దుర్గం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత ఎంతో అవసరమని అన్నారు. ఇలాగే పాఠశాల అభివృద్ధికి మంచి మనసుతో అందరూ తోడ్పడాలని, దాతలుగా ముందుకు వచ్చిన సత్యనారాయణ కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి మండల కోలవార్ అధ్యక్షులు



**తాండూర్:** మండలంలోని అచ్చలాపూర్ గ్రామపంచాయతీలోని మండల కులవార్ అధ్యక్షుడు బోగారం సంతోష్ శనివారం అతని అనుచరులతో కలిసి గట్టు మురలీధర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా 9వ వార్డు అభ్యర్థిగా భోగారం లక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి మారిశెట్టి స్రవంతి, మాజీ జెడ్పీటీసీ బండి పోషం, 5వ వార్డు అభ్యర్థి కొండు సాయి, 12వ వార్డు అభ్యర్థి తాళ్లపల్లి విశాల్, గంపలపల్లి కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంజీవ్, గణపతి, దుబ్బ శ్రీనివాస్, తాళ్లపల్లి రాజకుమార్, రవి, జయరాజ్, దామోదర్, దాగం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత, పేస్కేల్ అమలు చేయాలి




**జైనూర్:** పాఠశాల విద్యా శాఖలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రవేశపెట్ట నున్న ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రతతో పాటు ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ, బీఎడ్, టెట్ వంటి అర్హతలతో పనిచేస్తున్నప్పటికీ నెలకు రూ.3,250 నుంచి రూ.19వేలు మాత్రమే వేతనం అందుతుం దని వాపోయారు. ఈ వేతనాలతో రవాణా, పెట్రోల్, మొబైల్, ఇంటర్నెట్ ఖర్చులు భరించడం కష్టతరంగా మారుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. పేస్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత అమలు చేస్తూ ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు



**తాండూర్:** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పెగడపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు అరికెల శంకర్ శనివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, ప్రస్తుతం పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి చీర్ల రాజేశం, నాయకులు ఏల్పుల రాజులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అరికెల శంకర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలెం తిరుపతి, అమీరిశెట్టి మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**నేరడిగొండ:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, మహాదిగ కుల సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీకాంత్, మాల సంఘం అధ్యక్షులు నక్క మహేందర్, అడెల్లు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గాజుల గంగయ్య, గాజుల సతీష్, సాబ్లే సంతోష్, శంకర్, సంజీవ్, పండరి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు



**తాండూర్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని నాయకులు అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఐబీలో అంబేద్కర్ సంఘం నాయకు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అం బేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జాడి పోషం, నేతకాని సంఘం కార్యదర్శి గొర్లపల్లి వెంక టేష్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ ఎస్ శంకర్, ఎండి జుబేర్, పట్టెం విష్ణు, కళ్యాణ్, ముడిమడుగుల సురేష్, షేక్ అయ్యుబ్, సింగరావు రఘు తదితరులు పాల్గొన్నారు.

## చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు నియమావళి అమలు

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్:** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగు తుండడంతో చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలులో ఉంటుంద ని కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. ఒక గ్రా మంలో పోలింగ్ పూర్తయిందని మాత్రమే ఎం సీసీ ఎత్తివేయబడదని, సర్పంచ్, ఉపసర్పంచ్ వంటి పరోక్ష ఎన్నికలు పూర్తిగా ముగిసేవరకు కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికైన సభ్యుల కు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. విజయోత్సవ ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, ప్రకటనలు, అభివృద్ధి హామీలు వంటి చర్యలను తక్షణమే నిరోధించాలని సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు ఆదేశించారు. ఎన్నికల సమయంలో పార్టీ ర్యాలీలు, కార్యక్రమాలు, అభివృద్ధి ప్రకటనలు చేయడం ఎన్నికల నియమావళి ఉల్లంఘనే అవుతుందన్నారు. జిల్లాలో శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి



**ఆదిలా బాద్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియ మావళిని తప్పనిసరిగా పాటిం చాలని వ్యయ పరిశీలకులు ఎల్ విజయ అభ్యర్థులకు సూచిం చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ఆమె మాట్లాడుతూ పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరించి తప్పనిసరిగా వారి వ్యాయాలను తెలియజేయాలని అన్నారు. సహాయ వ్యయ పరిశీలకులకు రోజువారిగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని చెప్పారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి అభ్యర్థులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు.

## ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం



**నేరడిగొండ:** ఇటీవల ఇండియన్ ఆర్మీలో చేరి శిక్షణ పూర్తి చేసుకుని తన స్వగ్రామానికి వచ్చిన ఆర్మీ జవాన్ సాబ్లే శ్రావణ్ ను శనివారం ధన్నూర్(డి) గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. దేశ సేవలో పాల్గొనే భాగ్యం తమ గ్రామానికి దక్కడం సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిత్రే అమర్ సింగ్, కృష్ణ, సాబ్లే అమర్ సింగ్, దరం సింగ్, రోహిదాస్, అనిల్, అర్జున్, వినీల్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి పునాదులు వేసిన అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్:** సామాజిక న్యాయం, సమానత్వానికి అంబేద్కర్ పునాదులు వేశారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఇండియన్ కానిస్టిట్యూషన్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా, వివిధ ఉన్నత పదవుల్లో ఉన్నప్పుడు దేశ నిర్మాణానికి క్రాంతిదాయక మార్గదర్శకాలు చూపించారని పేర్కొన్నారు. ఆర్టికల్ 14 ద్వారా సమానత్వ హక్కు, స్వేచ్ఛ, న్యాయం అందరికీ చేరేలా చేసిన అంబేద్కర్ సేవలు అపారమని కొనియాడారు. దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటుహక్కు ఇచ్చిన చారిత్రాత్మక నిర్ణయం ఆయనదేనని అన్నారు. భారత రాజ్యాంగం నేడు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలవడం కూడా అంబేద్కర్ దూరదృష్టి కారణంగానే సాధ్యమైందన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికి రాజ్యాంగ మార్గాన్ని నిజాయితీగా అనుసరించాల్సిన అవసరం ఉందని, జిల్లాను అభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఈడీ మనోహర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్‌డే సందర్భంగా ముస్లింల ర్యాలీ



**గంభీరావుపేట:** బ్లాక్ డే సందర్భంగా ముస్లిం సోదరులు మండల కేంద్రంలోని ఉస్మాన్ పుర నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఆమెర్, ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ అయోధ్యలో బాబ్రీ మస్జీద్ కూల్చివేత, సుప్రీం కోర్టులో ఇచ్చిన తీర్పుకు నిరసనగా ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి పరిశీలించి భారత దేశ ముస్లిం సమాజానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్, అజీమ్ సాబ్రీ, మహమ్మద్ అజ్మత్, సుఫియాన్, ముబీన్, మున్నా, ఆదిల్, సోను తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం



**జైనూర్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని మార్లవాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎనిమిది మంది వార్డు అభ్యర్థులు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. శనివారం జైనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారి కె స్వామి విజేతలకు నియామక పత్రాలు అందజేశారు. 1వ వార్డు సభ్యులు సోయం రాజు, 2వ వార్డు సభ్యులు తొడసం సర్జబాయి, 3వ వార్డు సభ్యులు కొడప పుల్ల బాయి, 4వ వార్డు సభ్యులు గేడం పర్వతి బాయి, 5వ వార్డు సభ్యులు ఆత్రం రాజేశ్వర్, 6వ వార్డు సభ్యులు కనక భరత్, 7వ వార్డు సభ్యులు తుంరం సీత బాయి, 8వ వార్డు సభ్యులు జూగ్నక దర్యవంతిలకు మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి కనక ప్రతిభ-వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మర్లవాయి గ్రామ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధా న్యం ఇస్తూ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయడానికి ఈ ఏకగ్రీవం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జైనూర్ గ్రామపంచాయతీ ఈఈ ఆనంద్ రావు, కార్యదర్శి భరత్, నాయకులు మండాడి లింగు, గేడాం గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల:** ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ జి మధు, ఇన్‌స్పెక్టర్లు ఎం.స్వామి, ఎన్ కిరణ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్నరాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దుప్పట్ల పంపిణీ

**మంచిర్యాల:** మంచిర్యాల పట్టణంలోని అక్షయ ఫౌండేషన్ స్థాపకులు ఉషా సురేష్ తో పాటు ట్రస్ట్ సభ్యులు పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం గౌతమ్ నగర్ లో చలిలో వణుకుతున్న నిరుపేద కుటుంబానికి బ్లాంకెట్లు, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఎక్కడ నిరుపేదలు ఉంటే అక్కడికి వెళ్లి వారికి సాయం అందిస్తూ పట్టణంలో పలువురి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తిరుమల, స్వప్నలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో గందరగోళం

### భార్య ఒక వార్డు.. భర్త మరో వార్డు

**నేరడిగొండ:** గ్రామపంచాయతీ ఎన్నకల్లో తయారు చేసిన ఓటరు జాబితాలో అంతా గందరగోళం నెలకొందని పలువురు ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఒకేచోట ఉన్న కుటుంబ సభ్యుల ముగ్గురి పేర్లు ఓటరు జాబితాలో వేర్వేరు వార్డుల్లో రావడంతో ఆందోళన చెందుతున్నారు. భర్త ఒక వార్డులో, భార్య ఒక వార్డులో, కుమారుడు మరో వార్డులో ఓటు వేయాల్సి వస్తుందని తికమక పడుతున్నారు. గతంలో ఓటరు జాబితాలో ఒకే వార్డులో ఉన్న పేర్లు ప్రస్తుతం మూడు చోట్ల రావడంతో తప్పిదం ఎక్కడ జరిగిందని అయోమయంలో పడ్డారు. ఎవరి నిర్లక్ష్యంతో ఇది జరిగిందని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, వచ్చే స్థానిక ఎన్నికలకు ఓటరు జాబితా సరి చేసి ఒకే కుటుంబలో ఉన్న సభ్యులను ఒకే వార్డు జాబితాలో చేర్చాలని కోరుతున్నారు.



# సిరీస్ పట్టేసిన టీమిండియా..!

## శతక్కొట్టిన జైస్వాల్.. సఫారీలను చిత్తుగా ఓడించి ప్రతీకారం

టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. వైజాగ్ గడ్డపై ఓపెనర్ యశస్వీ జైస్వాల్(116 నాటౌట్) అజేయ శతకంతో కదంతొక్కగా.. రోహిత్ శర్మ(75), విరాట్ కోహ్లీ(65 నాటౌట్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ప్రత్యర్థి నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో టాపార్డర్ దంచేయడంతో టీమిండియా 9 వికెట్లతో సఫారీలను మట్టికరిపించింది.

ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా స్వదేశంలో తొలి వన్డే సిరీస్ పట్టేసింది. టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ అయిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తడాఖా చూపించింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే వైజాగ్ వన్డేలో అత్యుత్తమ ఆటతో సఫారీలకు చెక్ పెట్టింది రాహుల్ సేన. ఈ ఫార్మాట్లో శతకంతో మెరిసిన యశస్వీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికవ్వగా.. రెండు సెంచరీలు, ఒక ఫిఫ్టీ బాదిన కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ తర్వాత తొలిసారి టాస్ గెలిచిన భారత్.. బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని 270కే కట్టడి చేసింది. అనంతరం ఛేదనలో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(116 నాటౌట్), రోహిత్ శర్మ(75) పవర్ ప్లేలో వికెట్ పడకుండా ఆడారు. యశస్వీ కాస్త ఆచితూచి ఆడగా.. రోహిత్ తనదైన ఫుల్‌షాట్లతో రెచ్చిపోయాడు. ఈ ద్వయం.. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు దిశగా నడిపింది. అయితే.. 61వ హాఫ్ సెంచరీ తర్వాత శతకానికి చేరువైన హిట్‌మ్యాన్‌ను మహరాజ్ వెనక్కి పంపాడు. దాంతో.. తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ 155 పరుగులకు తెరపడింది.

**కోహ్లీ విధ్వంసం..**

పవర్ ప్లే తర్వాత దంచేసిన రోహిత్ ఔటయ్యేసరికి భారత్ స్కోర్.. 155. అప్పటికి మ్యాచ్ టీమిండియా చేతుల్లోనే ఉంది. అనంతరం క్రీజులోకి వచ్చిన శతకాల వీరుడు విరాట్ కోహ్లీ(65 నాటౌట్) తనదైన స్టయిల్లో చెలరేగాడు. యాన్సెన్ ఓవర్లో బౌండరీతో తన విధ్వంసానికి తెరతీసిన విరాట్.. బాష్‌కు చుక్కలు చూపిస్తూ 34 ఓవర్లో 4, 6 బాదాడు. కాసేపటికే సింగిల్‌తో యశస్వీ వన్డేల్లో తొలి సెంచరీ సంబురాలు చేసుకున్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన కోహ్లీ ఫోర్లతో హోరెత్తించాడు. పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన బార్ట్‌మన్‌ను టార్గెట్ చేసిన రన్ మెషీన్ అతడి ఓవర్లో బౌండరీతో 76వ అర్ధ శతకం సాధించాడు. ఆ తర్వాత బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు.. ఎంగిడి వేసిన 40 వ ఓవర్లో మూడు ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు. విరాట్, యశస్వీ అజేయంగా నిలవగా 9 వికెట్లతో సఫారీలను ఓడించిన టీమిండియా.. 2-1తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.






**ప్రసిధ్, కుల్దీప్ షో**

రాయ్‌పూర్ వన్డేలో తేలిపోయిన భారత బౌలర్లు వైజాగ్‌లో చెలరేగారు. సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా హిట్టర్ల జోరుకు కళ్లెం వేశారు. ప్రసిధ్ కృష్ణ(4-66) టాపార్డర్‌ను దెబ్బకొట్టగా.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4-41) మిడిలార్డర్‌ను పడగొట్టి సఫారీలకు షాకిచ్చాడు. ఒకే ఓవర్లో డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(29), మార్కో యాన్సెన్(17)లను ఔట్ చేసి భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు కుల్దీప్. ఓపెనర్ క్వింటన్ డికాక్(106) సెంచరీతో కదంతొక్కగా.. కెప్టెన్ తెంబా బవుమా(48) రాణించగా ప్రొటీస్ టీమ్ 270కి ఆలౌటయ్యింది.



# ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!

ఐపీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని డయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ పక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ డయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్‌లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ పక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీయులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.

# స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం ఎక్కడ?



భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌లో విజయం సాధించింది. దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఆ విజయానికి సంబంధించి స్మృతి పోస్ట్ చేసిన వీడియోలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 30 వరకు భారత మహిళా క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళా క్రికెట్ జట్టు మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో స్మృతి మంధాన టీమ్ ఇండియా తరపున ఆడనుంది. ఆ తర్వాత జనవరిలో డబ్ల్యూపీఎల్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు నాయకత్వం వహిస్తుంది.

# ఇండిగో తప్పిదంతో బీసీసీఐకి చిక్కులు

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఇప్పటివరకు 1000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోని ప్రతి విమానాశ్రయంలో ప్రయాణికుల ఆగ్రహం కనిపిస్తోంది. ఈ సంక్షోభంలోకి ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా చిక్కుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండోర్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఇండిగో విమానయాన సంక్షోభం, ప్రయాణ సమస్యల కారణంగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి మొత్తం వేదికను మార్చడానికి కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. హోల్కర్ క్రికెట్ స్టేడియం, ఎమరాల్డ్ హైస్కూల్ మైదానంలో జరగాల్సిన ఈ మ్యాచ్‌లు ఇప్పుడు పూర్తిగా పూణెకు మార్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చివరి 12 మ్యాచ్‌లు, సూపర్ లీగ్ ÷నైల్ మ్యాచ్ డిసెంబర్ 12 నుంచి 18 వరకు ఇండోర్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడటంతో ప్రయాణ వ్యవస్థ దెబ్బతింది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్ పండిట్ ఈ పరిస్థితిని ముందే తెలియజేశారు. ఆ తర్వాత అన్ని స్మాట్ మ్యాచ్‌లను పూణెకు మార్చాలని నిర్ణయించింది. ఈ మార్పు కారణంగా జట్లు, సహాయక సిబ్బంది. అధికారులకు కొత్త ప్రయాణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, వేదిక లభ్యత, ప్రయాణంలో తక్కువ అడ్డంకులు ఉన్నందున పూణె అత్యంత అనుకూలమైన ఎంపికగా మారింది. వేదిక మారిన తర్వాత అనేక లాజిస్టిక్ సమస్యలను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్ వంటి నాలుగు గ్రూప్-స్టేజ్ నగరాల నుంచి ఆటగాళ్ళు, కోచ్‌లు, అంపైర్లు, అధికారులను పూణెకు తీసుకురావాలి. అదే సమయంలో, దేశంలో ఇతర దేశీయ పోటీలు కూడా జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో మహిళల అండర్-23 టీ20 ట్రోఫీ, పురుషుల అండర్-19 కూచ్ బిహార్ ట్రోఫీ. ఈ పోటీల కోసం జట్లు, అధికారుల నిరంతర ప్రయాణం అవసరం. ఇండిగో సంక్షోభం కొనసాగితే, ఎనిమిది జట్లతోపాటు అంపైర్లు, అధికారులను సకాలంలో పూణెకు చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారుతుంది. ఈ ప్రయాణ సంక్షోభాన్ని ఎలా నిర్వహిస్తుందో ఇప్పుడు అందరి దృష్టి. చాలా తక్కువ సమయంలో అన్ని జట్లను సురక్షితంగా, సులభంగా , ప్రణాళికాబద్ధంగా పూణెకు తరలించడం బోర్డుకు పెద్ద పరీక్షగా ఉంటుంది. రాబోయే కొన్ని రోజులు భారతీయ దేశీయ క్రికెట్‌కు అతిపెద్ద పరీక్షగా మారవచ్చు.




# పీఎస్‌కే, ఆర్‌సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!



ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్‌సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ విజేతగా నిలిచింది. ÷నైల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్‌సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి. 2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆంధ్ర కింగ్ తాలుకా కలెక్షన్స్ జోరు



బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా%ౌ% కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు. ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%ౌ% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## ధనుష్ 100 కోట్ల మార్క్



బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా...6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది. ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ౌ%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం. ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి. ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.



## గ్లామర్ తో కట్టిపడేస్తున్న మానుషి చిల్లర్!

మానుషి చిల్లర్..ఈ పేరు చెబితే తెలుగు ప్రేక్షకులకు ఎక్కువగా తెలియ ఎకపోయినప్పటికీ వరుణ్ తేజ్ నటించిన ఆపరేషన్ వాలెంటైన్ మూవీ పీ ారోయిన్ అంటే అందరికీ ఇట్టే గుర్తుకొస్తుంది. మానుషి చిల్లర్ తెలుగుల ో చేసింది ఒక్క సినిమానే అయినప్పటికీ తన అందాలతో ఎంతోమందిని ఆకట్టుకుంది. అయితే అలాంటి ఈ బ్యూటీ తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో మెరిసింది. తాజాగా బాలీవుడ్ హంగామా అవార్డ్స్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ అవార్డ్స్ ఈవెంట్ కి ఎంతోమంది తారలు పాల్గొని ఈవెంట్ ని సక్సెస్ చేశారు.

ఎంతోమంది సెలెబ్రిటీలకు బాలీవుడ్ హంగామా అవార్డ్స్ వరించాయి. అలా ఈ అవార్డ్స్ ఈవెంట్ లో మానుషి చిల్లర్ తన అందంతో అందరిని కట్టిపడేసింది.. మానుషి చిల్లర్ బాలీవుడ్ హంగామా అవార్డ్స్ ఈవెంట్ లో చాలా స్టైలిష్ గా కనిపించడంతోపాటు తాను వేసుకునే డ్రెస్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. మానుషి చిల్లర్ వేసుకున్న డ్రెస్ తో ఆమె అందం మరింత పెరిగింది. ముత్యాలు,చంకీలు, రత్నాలు పొదిగిన డ్రెస్ లా ఉండే ఈ డ్రెస్ లో మానుషి చిల్లర్ తళుక్కున మెరుస్తోంది. ముఖ్యంగా ఇప్పటి వరకు ఇలాంటి డ్రెస్ లో ఏ సెలబ్రిటీ కనిపించకపోయేసరికి అవార్డ్స్ ఈవెంట్ కి హాజరైన అందరి చూపు మానుషి చిల్లర్ డ్రెస్ మీదే పడింది. దీంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ అవార్డ్స్ ఫంక్షన్లో వైరల్ గా మారింది.

# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం



టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది. ఈ పరిణామాలతో బాలయ్య అభిమానుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సినిమా విడుదల వాయిదా పడటంతో వారికి తీవ్ర నిరాశను కలిగించింది. సోషల్ మీడియాలో నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి కొత్త రిలీజ్ డేట్‌పై ఉంది. అఖండ 2 ఇప్పటికే ఎన్నోసారి వాయిదా పడటంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. అఖండ 2 సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? చాలా మంది భావిస్తున్నట్లుగా ఈ సినిమా సంక్రాంతి రేసులోకి తీసుకువస్తారా? లేక మరింత ఆలస్యం చేస్తారా? అన్నది త్వరలోనే తెలుస్తుంది.



## సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత.. !!

ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ - గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861